TEXT PROBLEM WITHIN THE BOOK ONLY

UNIVERSAL LIBRARY
OU_204310
UNIVERSAL LIBRARY

OUP—24—4-4-69—5,000

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T82/B57 Accession No. T4018

Author [illegible]

Title [illegible]

This book should be returned on or before the date last marked below.

# ప్రథమాంకం

## ప్రథమరంగం : 1 వ. దృశ్యము

[స్థలం:- రాజారాం ఇల్లు ఒక డ్రాయిరు, దానిపైన గ్రామఫోను, కొన్ని రికార్డులు, ఒక సోఫా. మూడు కుర్చీలు. గోడలకు కొన్ని అందమైన ఫొటోలు. ఒక పూలస్టాండు.]

సమయం:- సాయంసమయం, సరళ పూలతో ప్రవేశం.

పాట

సరళ :- ఓహో, ఓహోహో
ఓహో ప్రేమసుమమా !
ఓహోహో ప్రేమసుమమా !
ఆనందము. నీజీవితము
ఆనందము - నాజీవితము
సమతుల్యము - ప్రేమజగతిలో
కమనీయము - జీవితమూ ||ఓహో||
ప్రణయవీచికల - నూగెదమూ !
ప్రేమామృతమును - గ్రోలెదమూ?
అన్యజగతితో - అవుసరమేమి
ధన్యజీవితము - గడపెదమూ ! ||ఓహో||

(రాజారాం ప్రవేశము)

రాజా:- అమ్మా ! సరళా !

సరళ:- (చివాల్న తిరిగిచూచి) ఏమిటి తాతయ్యా !

రాజా:- అబ్బే ! ఏంలేదమ్మా! కానీ!

సరళ:- [నవ్వుచు] కానీలుమాత్రం గంతులేస్తున్నై ! అంతేనా తాతయ్యా !

రాజా:- జీవితం మధురమని తెలుస్తూనేవుంది! ఏం కాదూ ! ఒక గొప్ప వసంతం. అగాధప్రేమ, వీటిముందు నా జీవితం. ఎలా తెలా బోతున్నట్లుంది. కాదమ్మా !

సరళ:- అదెలా !

రాజా:- ఎల్లాగంటే. దారిలో ఒక మరిగుజ్జు వెళ్తూవున్నాడనుకో. మామూలుగా జనసంచారం జరుగుతూ వుందనుకో.

సరళ:- [నవ్వుచు] అనుకోటంగాదిది తాతయ్యా ! వినుకోటంకనూ.

రాజా:- మరి, జనులంతా వాడినిచూచి మరి గుజ్జప్ పేలిగ్గా అనేస్తారా లేదా !

సరళ:- ఎవరు చెప్పారు మీకు !

రాజా:- నువ్వేగా !

సరళ:- నేనా......ఎప్పుడు చెప్పాను!

రాజా:- ఆఁ ! కొందరూ, కప్పలతోకూడా మాట్లాడుతారంట్లే ! అలాగే చెప్పావన్నా. సరేపోన్లె! యింతకూ మా శ్రీమ చరిత్ర వింటావంటావా!......మావ్యెప్పుడూ విసుగుందనుకుంటా !

సరళ:- ఊఁ హూ! తాతగారి ప్రేమపురాణం తప్పకుండావినా ల్సిందే! వింటాను! ఏదేదీ! వి.పించండి! విపులంగా!

రాజారాం:- ఆఁ అయితేవిను, యిదుగో, దాంతో నీకథను కూడా జోడించుకోవాలి సుమా! ..ఊఁ ఇకవిను మొదట్లో ఒక యిసుక రాతిమీద పుచ్చపువ్వులాంటి, వెన్నెట్లో కూర్చునేవాళ్ళం

సరళ:- ఎవరెవరూ!

రాజారాం:- ఆఁ ఇంకెవరూ! నేనూ, మీ నామ్మమ్మా!

సరళ:- ఓహూ' సరే, తరువాత!...

రాజారాం:- తర్వాతా నేను, ఆమె ముఖం వైపొకసారీ, చందురుని వైపొకసారీ చూచేవాడిని, ఎందుకో తెలుసా! -మ్మా!

సరళ:- ఊఁ హూఁ!

రాజారాం:- ఎవరెక్కువ అందమైనవాళ్ళోననీ! కానీ, యిది మిద్ధంలాప ఖాయపర్చుకోలేక పోయానంటే నమ్మ

సరళ:- మరి ఆవిడ చూచేదికాదా! తాతయ్యా!

రాజారాం:- ఎవరూ?

సరళ;- ఆఁ! ఆవిడే మా అమ్మొమ్మ!

రాజారాం:- అమ్మా! యితరుల ముఖాలు చూట్టానికసలు వీధి ముఖంచూస్తేగా!...కానీ, ఏం చూస్తూవుండేదో తెలుసా? ఎప్పుడూ, నాకండ్ల తేజస్సు, నాముక్కునిడివి, నాబవిత

గడ్డం, మూస్తూవుండేది, నేను ఆదరించి లాలిస్తే మళ్ళీ మన స్వగృహాలో కొచ్చేది. లేకపోతే. అల్లాగే, చూస్తూండేది. ఆ సమయంలో, మమ్మల్ని చూడ్డానికెవ్వరూ చుట్టుపక్క లెక్కడా వుండేవారేకారు. మాజంట బహు అన్యోన్యంగా వుండేవాళ్ళంతే అమ్మా!...

సరళ:- నేనంతా చూస్తూనే వుండేదాన్నిలే...

రాజా:- (తొందరపడి ఆప్యాయంగా) ఎల్లాంటివాళ్ళం చెప్పూ

సరళ:- చాలామంచివాళ్ళు చక్కటి దాంపత్యం. చిలకా గోరింకల్లా. చిలిపితాత. కులుకులమ్మాయిల్లా వుండేవాళ్ళు, కాదు తాతయ్యా!

రాజా:- అయితేనీకు మామీద, తప్పక ప్రేమ వున్నదన్న మాట...

సరళ:- ...గాని తాతయ్యా మీరెల్లా మాట్లాడుకునే వాళ్ళు చెప్పవ్

రాజా:- మేమా మరే...ఆ...తర్వాత చెప్తానే...యిక నే వెళ్ళాను...అతనొచ్చే వేళైందిక...

సరళ:- ఎవరూ?

రాజా:- ఆ ఇంకెవరూ నీ ప్రియుడు

సరళ:- ఆయనొస్తే మీరు వెళ్ళడం దేనికి?

రాజా:- ఛ్ఛే! అల్లాకాదులే అమ్మా! వెళ్ళకపోతే అతను ..

సరళ: ఫరవాలేదులే; కూర్చో తాతయ్యా! చూసింది నా కెందుకు పిట్టకథలూ!

రాజా:- [తెల్లబోయి] ఇప్పుడే ఒక్కసారి నేచెప్పినవన్నీ పిట్ట కథలే.

సరళ:- [నవ్వుచు] కాదుకాదు ఘట్టికథలేలే తాతయ్యా!

(కమల్‌కుమార్ ప్రవేశం)

కమల్:- (ప్రవేశించుచూ) మొదల్లేదు; కథల్లో నడిచినకాలం

రాజా:- రా! నాయనా! కమల్! ఊఁ! సాళా! ఓహోహో! ఎంత మధుర నామం! సరే వెళ్లొస్తా (తటాటాయించి) ఆఁ! సరళా! మరి......

సరళ:-(నవ్వుచు) ఏమిటి తాతయ్యా! వెళ్ళుతానని వెళ్ళకుండా ఏమిటి యీ తలా, తోక, లేనిమాటలు.

రాజా:- యివి తలా తోక లేని మాటలా! ఏం నాయనా కమల్!

కమల్:- ఛ్ఛే! కాదండీ! ఎవరంటారు.

రాజా:- సరే వెళ్తా! (సరళ తటనుఃమిరి కొంతదూరంపోయి తిరిగి గాంచి) సరే వెళ్తున్నా లే! (నిష్క్రమించును.)

కమల్:- యీ ముసలాయన్న చచ్చినా, దయ్యమై పట్టేలాగు న్నాడే నిన్న...

సరళ - చాల్లే వూరుకోండి! ఎవరన్నా వింటే నవ్విపోతారు! ఆయన నన్నెంతగానో ప్రేమిస్తున్నాడు.

కమల్: ఆఁ తమరాయన్ని ప్రేమించటంలే...

సరళ ఆయననా! (ఆలోచించి) యీలోకంలో నేనెవ్వర్నీ అంత ప్రేమించటంలేదు, ఆయనకొరకు నాప్రాణమిస్తాను.

కమల్:- [వికటనవ్వు నభినయిస్తూ] ఆసంగతి నాకెప్పుడో తెలుసు. నాకేమిటి ! లోకమంతటికీ! తెలుసు ఆడది తన ప్రేమకు తన కామోద్రేకానికి, తన ప్రాణమేకాదు కట్టుకున్న మగవిని కన్నబిడ్డనే సంతోషంగా బలిచ్చేస్తుంది. అది ఆడదాని మోజులోని రివాజూ !

సరళ:- చాలాదూరం వెళ్ళారే యివాళ్ళ (భయచూపులు)

కమల్;- నిజమే గుట్టులోని యదార్థం బైటపెట్టడం దూరం వెళ్ళటమా! యింకానయం నేరంచేశారంటూ ఘోరంగా శిక్షించాలనలా !

సరళ;- ఏమిటామాటలూ...ఎందుకాకోపం......

కమల్,- గొప్పవారింటల్లుడైన తర్వాత కోపాలుంటేమాత్రం చలామణీ కావద్దూ?

సరళ;- [దీనంగా] యెందుకొచ్చిందీచిరాకసలు...ఏమండీ ?

కమల్;- బహుపరాకు చేతకాక [ఆలోచించును.]

సరళ:- [చెయిపట్టికొని) ఏమిటాసందేహం

కమల్:- [చెయివిదుల్చికొని] వెళ్ళువెళ్ళు నాసందేహాలతో నీకేంనష్టం ప్రాణాలర్పించ దలచుకున్నవారి ప్రాపుండగా

సరళ;- ఎవరున్నారూ మనసారాప్రేమించి కొల్చుకునే భర్తకంటె, మరొకరు ఎక్కువెలా అవుతారనీ మీరలాఅనటం? తాతను ప్రేమిస్తున్నానంటే అది అలౌకికం

కమల్;- అలౌకికమో, పారలౌకికమో అదే అర్థంకాలే

సరళ:- అదీనిజమే ఆయనలో మీలో చాలాతేడావుంది..

కమల్;- ఆసంగతి నేనేచెప్పా ఇంతకుముందే అయినా ఏమిటో తేడా

సరళ;- నేను చచ్చిపోతే, తాతయ్యా, ఏడ్చేడ్చి గృడ్డివాడైపో తాడు. అసలు క్షణం నేనుకనపడకపోతే ప్రాణంతీసుకుం టాడు. మీరైతేనా. నేచచ్చిన మర్నాడే హెచ్చుకట్నా లతో కొత్తభార్యాను తెచ్చుకుంటారు. క్షణం కనపడ కప్పోడు, నాసింటికి...

కమల్,- నోర్మూయ్ ఏం కృతిమంచిందా

సరళ,- సరే చూద్దాంగా

కమల్;- ఏమిటా చూచేదీ

సరళ,- ఒకసారిచచ్చిమగవారి, నిజాయితీ ఎంతవరకోచూడాలి.

కమల్;- తాత ప్రేమలో తన్మయమై తలతిరుగుతున్నదేమో ఎల్లా చూద్దాం అదీ

సరళ;- మీా పురుషజాతిప్రేమ సముద్రపు అలవంటిది?

కమల్;- నావిషయంలో మాట్లాడు యిక్కడున్నది నేనొక్క డనే తెల్సిందా నీలా, నాహృదయమంత తేలికైందికాదు, కాబోదుకూడా

సరళ;- (హేళనగా) పాపం ఎంతబరువుగా ప్రేమిస్తున్నారో

కమల్ ;- (విసుగ్గా) నీతలకాయంత

సరళ;- (కోపంతో అలక నభినయిస్తూవెళ్లి సోఫాలో కూర్చుం టుంది. కమల్ సరళను మాట్లాడించడానికి ఎంతప్రియత్నిం చినా మాట్లాడదు.)

కమల్:- (ఆలోచనతో పిలువు] అరేయ్ రంగా
(రంగన్న ప్రవేశం)
రంగన్న- [ప్రవేశం) అయ్యా అయ్యా
కమల్:- రాజారాంగారున్నారా
రంగ;- ఆఁ తోట్లో వుండారు బాబూ
కమల్;- ఓసారిలా రమ్మని చెప్పు వెళ్ళి.
రంగ;- సిత్త్రం అట్టాగే (నిష్క్రమించును)
(కమల్ సరళను క్రీగంట చూస్తూవుంటాడు, సరళకూడా అల్లాగే చూచిచూడనట్లు నటిస్తుంది రాజారాం ప్రవేశం)
రాజా రాం;- (ప్రవేశించి) ఏంనాయినా పిల్చావట
కమల్:- (ఆలోచనగా సరళవైపు చూచును)
సరళ:- (పెడముఖమున యుండును)
రాజా;- ఎందుకు పిల్చావట బాబూ
కమల్:- ఆఁ మీకిప్పుడెన్ని సంవత్సరాలుంటాయండీ షుమారు
రాజా:_డబ్భై ఏళ్ళుండవచ్చు ఏం ఎందుకు నాయనా
కమల్:_ అబ్బె ఏమీ లేదు...మీసరళ అందికదా
రాజా:- మాసరళా.
కమల్:- అవును. మీసరళే,
రాజా.- ఏమందేమండీ...
కమల్;_అఁ హాఁ! మరేం లేదు. డబ్బైఏళ్ళు వచ్చినా మా తాతయ్య యింకా......

రాజా- ఆ! యింకా చచ్చిపోలేదేం అన్నాదా!

కమల్ – ఊఁ అంతే.

రాజా – (తెల్లబోయి చూచుచుండును.)

సరళ;- (ఫులికిపడి) అమ్మో ! అమ్మో ! నేనన్నానా (కమల్ శ వైపు చూచుచూ విచారాశ్చర్యాలతో నుండును.)

కమల్ - యేయ్ నాతో మాట్లాడకు తెలుసా? అంతే......
అసలు అన్నదిలెండి.

రాజా - అన్నావా అమ్మా!

సరళ - అబ్బే లేదు తాతయ్యా! నేనేమీ అనలేదు.

రాజారాం – పోనీ యేమన్నావ్.

సరళ – అసలేమీ లేదంటే ఈయనే. లేనిపోని తగాదా ఒకటి పెట్టుకొని (కమల్ వైపు తిరిగి) మాట్లాడలేదని (చాటుగా గిల్లును.

కమల్ - (నవ్వును)

రాజారాం (గ్రహించి నవ్వి) ఓహో! అదా! నెనకళ యిల్లాగే నేనూ మీ అమ్మమ్మా (కూర్చుండబోవును)

సరళ - (హేళనగా) మళ్ళా యిప్పుడాగొడవంతా ఎందుకులే తాతయ్యా !

రాజారాం - ఆ! (తెల్లబోయి) సరేలే! నేవెళతాలే (నిష్క్రమించును)

రంగన్న - (బయటనుండి ప్రవేశించి) కమల బాబయ్యా తమరికి ఉత్తరం వచ్చిందండి......

కమల్ - (తీసుకొని కొంత చదివి కూర్చుండును)

సరళ - (కమల్ దగ్గరగా క్రిందకూర్చొని కమల్ కూర్చున్న సోఫాపై చేయిపెట్టి) ఎక్కడనుంచండీ !

కమల్ - (ఆలోచనగా మాటాడకూరకుండును,)

సరళ- (సోఫామీదవుంచినచేయి కమల్ కాలుపైవేసి) చెప్పరా! మాట్లాడరా! ఎక్కడనుంచి.

కమల్ - యింకెక్కడనుండీ! అమ్మగారి వద్దనుండి.

సరళ - అమ్మగారివద్దనుండా ఏమనివ్రాశారు.

కమల్ - ఏంరాస్తుందీ. రండీ రండీ. అని వ్రాస్తుంది. యివాళ్ళ రాత్రేమిటీ ?

సరళ - మరి యెపుడువెళతాదూ!

కమల్ - ఏం ! నేనిక్కడుండటం నీకిష్టంలేదు గాబోలు ! రా నాయనా! రానాయనా! అని ఆవిడవ్రాయటం యెప్పుడు వెళ్తారూ! యెప్పుడు వెళ్తారూ! అని మీరు పోరటం. ఇష్టం లేదని చెప్పు యిప్పుడే వెళ్ళిపోతాను. (చివాలునలేచును)

సరళ - (చెయ్యిపట్టుకొని) నే నీ విషయంలోమాత్రం ఎప్పుడూ వెళ్ళమనే చెప్తాను. తల్లికన్న ఎవరెక్కువ ? కని, పెంచి, పెద్దనుచేసి చదువులు చెప్పించి చివరికో యింటివాణ్ని కూడా చేస్తే ఆఖరి కామెవద్దనుండి వచ్చే జాబులకు విలువలేకుండా పోతోంది. పాపమా మాతృహృదయం మీకొరకెంతగా పరితపిస్తోందో అల్లాంటి దేనతను చూట్టానికి నాహృదయం కొట్టుకుంటోంది. పదండి! పోదాం ! నేనూ వస్తాను.

కమల్ - ఆఁ! క్షణం నువ్వు కనపడకపోతే ప్రాణాలు విడిచే తాతగారి సంగతి మర్చిపోయి మాట్లాడటం లేదుగదా కొంపదీసి......

సరళ - అదీనిజమే ! కాని ఆమెనుచూచి చాలాకాలమైంది. వెళ్ళి రావడమే మంచిది.

కమల్ - సరే యింకేం, వెళ్ళేనువ్వెళ్ళు నాకు వెళ్ళాలని లేదు. వెళ్ళేదీ లేదూ !

సరళ- అలాఅనకండి! మీరు మీతల్లిని గుర్తించలేపోతున్నారు ఆమె పుత్రప్రేమను ఆమె అనంతరమైనా గుర్తించ గలుగు తారు.

కమల్ - ఛీఁ! హూఁ! తమరు గుర్తించారుగా

సరళ - ప్రయోజనమేముంది మాతృసేవాభాగ్య ప్రాప్తిని నా జీవితంలో మరుగు పర్చాడేనాడో భగవంతుడు. తల్లి దండ్రు లిద్దర్నీ పొట్టనుపెట్టుకున్నాను పాపిష్టిదైవం మీ తల్లి మీరాక కెదురు చూస్తూ పుత్రవ్యామోహంతో గుమ్మంలో కూర్చుంటే మీరు రిక్కడ భార్యా వ్యామోహంలో పడి యున్నారు.

కమల్ - అసలు, యింతకీ నీకిష్టంలేదని ఏడవరాదూ! నే నిక్క డుండటం! ఆడజాతికి హద్దులేకుండా పోయినై భర్త వాకిలి దాటితే పండగ భార్యలకు. నవయుగ నారీనటనా విశేషం యిదేగా !

సరళ - (దిగాల్పడి కన్నీరు కార్చుచు) నన్నుమాత్రం అలా అన కండి! నా హృదయంచీల్చి చూడండి నా మానసికానంద స్వర్గసామ్రాజ్యంలోని తేజోమయమైన అరుణకాంతుల లోని స్వర్ణాక్షరాలేమిటో నాకమల్...అందలి దివ్యజ్యోతి నాకమల్ ప్రేమాకృతి మీరిక్కడవుండటమే నాసంతోషం కాని మాతృదేవతను పూర్తిగా మరచికాదు ప్రేమకొరకు ఆత్మ బలిదాన మవసరమన్న విషయం మీకు తెలియందా!

కమల్ - నీపాటినీతు నాకు తెలియక పోలేదు, నీకర్తవ్యం ఎంతవరకో ఆలోచించు ఆలింగచుంబనాదులతో నన్నానం దింప చేయుటవరకే! యితర విషయాలలో నీకెట్టి సంబంధ మూలేదు. వుండదు.

సరళ - (కన్నీరుతో కొంచం తీవ్రంగా) నేను మీకు శరీరాన్ని అమ్ముకున్న ఉంపుడు కత్తెనుకాను. మీ కష్టసుఖాలలో సగపాలు భరించే అర్థాంగిని, యీరోజు మీమాటలు చూస్తె నాగుండెలు బ్రద్దలైపోతున్నై! ఏమిటో భయంగా కూడా వుంది.

కమల్ - ఏం! ఎందుకూ!

సరళ- ఎందుకా! మీకై ఎదురుతెన్నులు చూస్తూన్న మాతృ ప్రేమను త్రుణీకరించి విచారమనేదిలేకుండా యీవిధంగా వున్నందుకు. ఆమె యిందుకేమనుకుంటుందో ఆలోచిం చారా!

కమల్ - ఉః! హూః!

సరళ - దాసిలా అంతవాడినింతగా కళ్ళల్లో పెట్టుకొని సాకితే ఎన్ని జాబులు వ్రాసినా చూసైనా పోలేకపోయాడు. పెళ్ళాం బెల్లం తల్లిదయ్యం అనటాన్ని రుజూచేశాడని అనుకోదూ' మీరు వెళ్ళకపోతే నేవెళతాను. చెప్పండి! చిన్నప్పుడే తల్లి లేని పిల్లనయ్యాను, తల్లి అయినా! తండ్రియైనా ఆవిడే నాకు యింతవరకూ ఆమె సేవచేసే అవకాశం దొరకలేదు. కన్నతల్లి లేకపోయినా ! ఆమెనైనా అమ్మా! అని నోరారా పిల్చుకుంటాను. ఆమె పాదాలదగ్గరేవుండిపోతాను ఇదిగో యిప్పుడే వెళుతున్నా చిరబురలు తగ్గి సంతోషంగా వుందురుగానింక.......(వెళ్ళబోవును)

కమల్ - (పెద్దగానవ్వి సరళను పట్టుకొని) చాలిక శాంతించండి ఆడవారిలోవుండే లక్షణాలకాదర్శ సందేశాన్ని అందించావ్ యిందుకే. స్త్రీబుద్ధిః ప్రళయాంతకః అన్నారు పూర్వులు. ఆడదాని హృదయతత్వానికేది అధికమైనా, అవకతవకేలోకం.

సరళ - నిజమే, పాపం! మగవారేమీ తెలియని వట్టిఅమాయకులు. అందుకేగా తాళిగట్టినమిషతో, తప్పులేకపోయినా, దండించటం. చెప్పుకింద తేలల్లే అణచిపెట్టటం. కారణంలేని కస్సు బుస్సులతో భోరున ఏడ్పించటమూనూ!

కమల్ - నానరాపిడిలేక వజ్రానికి కాంతెలావస్తుంది. సరళా! మనస్సు తెలుసుకోటానికన్న గమ్మత్తుమాటలకే యింత గందరగోళమా! మనోస్సబ్బరంలేని మగువల మనఃప్రవృత్తి

యిలాగేవుంటుందిగానీ నాకుమాత్రం తల్లిఅంటే భక్తిప్రేమలు లేవనుకున్నావా!

సరళ – (సంతోషముతో) నిజంగానేనా!

కమల్ – (చెక్కిళ్ళునొక్కి) పిచ్చిదానవుగాకపోతే, అన్యోన్యానురాగ దాంపత్య సంసారంలో, అబద్ధానికి తావెక్కడుంటుంది సరళా! (కూర్చుండును.)

సరళ – అవునౌను యింత ప్రేముండబట్టే, శూలాలతో పొడిచినట్లు సూటీపోటీలనటం...

కమల్ – నిజమంతే, సరళహృదయాలలోని సత్యాన్ని తెల్సుకోటాన్కి చక్కటి సాధనమే అదీ!

సరళ – నిజంగా ప్రేమున్నవారికి, నిష్కారణ కోపాలెలావయ్యో! కాకపోయినా, మగవారిమనస్సు మహాకఠినంలెండి బాబూ!

కమల్ – కాబట్టి యీరోజే ప్రయాణం! తాతగారితో చెప్పి తక్షణం తయారవాలి...తమరు కూడానా!

సరళ – అదుగో మళ్ళీ ప్రారంభించారు...అయితే లేవండి త్వరగా భోజనానికి.

కమల్ – ఏంలేవటమో, డబ్బెత్తు సత్తువలేకుండా పోయిందేమిటి (కుర్చీకి జారిగలపడును)

సరళ – అంతుపొంతులేని కష్టాలతో అలసిపోయారు, పాపం లేవదీయాలేమో కూడా!

కమల్ – ఆఁ రంగడినన్నా పిలు.

సరళ - ఎందుకూ ! తాళిగట్టినదాసీ తయారుగానే వుందిగా ! (చిరునవ్వుతో) మురళివారైపోయారు పాపం (చేతులు పట్టుకొని) ఊఁ లేవండి, మహారాజులంగాగా !

కమల్ - (లేస్తూ లోనికిచూచి) ఒదిలెయ్! ఒదిలెయ్! ఎవడో వస్తున్నాడు.

(చిట్టి మిలిటిరీ వేషంలో ప్రవేశం)

సరళ - (చిట్టినిచూచి తెల్లబోయి) అమ్మో అన్నయ్యా, అన్నయ్యా ! మిలటరీలో చేరావటగా! నీకేంతక్కువయిందని వెళ్ళావురా !

చిట్టి - పిచ్చిబేబీ! పిచ్చిబేబి! దేశం బాగుచేయడంకోసం వెళ్లాం! పెద్ద పెద్ద పడవలు ఎక్కాం సిన్న సిన్ని వాడలుకూడా ఎక్కాం దేశాన్ని గెలిశాం (కమల్‌ను చూచి) ఓ ! యీ పెద్దమడిషి ఎవరుబేబీ......

సరళ - మీ బావగారు......

చిట్టి - హో! బావగారూ! (మిలటరీసాల్యూట్ చేసి) బావగారు సంతోసము సంతోసము ఏమండీ! బేబీ! మీ పెళ్ళికి రావాలని చానాపయత్నంసేశాం కాని రాలేకపోయాం చమించండి. చమించండి (తలవంచుతాడు)

సరళ- (లోనికిచూచి) తాతయ్యా ! తాతయ్యా!

చిట్టి - ఓ తాతగారూ! యింకా బతికేవున్నారా! సంతోసమూ విచారమూ!

కమల్ - (నవ్వి) అసలింతకూ యెవరీ అవతార పురుషుడు !

సరళ - ఆఁ ఔతార పురుషుడా' మా పెద్దమ్మ కొడుకు ఎక్కువగా మా యింట్లోనే వుండేవాడు.

కమల్ - మరి ఆ మిలటరీలోకి ఎందుకు పోఁగూడదు.

సరళ - (అనుమానిస్తూ) ఎందుకా!

చిట్టి - (తొందరపడి) బావగారు! బావగారు, మాతమాత రండి ఆఁ మీరెప్పుడైనా మిలటరీబొమ్మలు చూసారా.

కమల్ - లేదేఁ.

చిట్టి - (కొన్ని బొమ్మలుచూపుతూ) యిదిగో యిది చూశారా యిది మనం యుద్ధం చేసినకొండ. మరి మనం విమానములు పడకొట్టిన తుపాకి యీలంతా మనవల్ల వచ్చి పోయినవారే (ఒకకుక్క బొమ్మనుచూపి) ఆఁ బావగారు ఇది చూసారా యిది యింగ్లీషు కుక్క, ఇంగ్లీషుకుక్క సానా విశ్వాసంగల జంతువు దానికి రెండు కొమ్ములుండును. ఒక తోక వుండును అది మనకు పాలుయిచ్చునూ

కమల్ - ఏదీ ఇంగ్లీసు కుక్కా.

చిట్టి - అవును బావగారూ. యిది చూసారా. యిది మన. విమానం......ఆఁ బావగారూ? మీరెప్పుడైనా విమానం నూశారా.

కమల్ - లేదుగాని, రండీ ! నిలవబడేవున్నారేఁ! అలా కూర్చోండి

చిట్టి - మంచిది మంచిది కూర్చోబేటీ కూర్చో,

కమల్ - ఆఁ! బావగారూ ! మీరు, ఎక్కడెక్కడకు వెళ్లారు. ఎవరెవరితో యుద్ధం చేసారూ ! ఎంతకాలం చేశారూ,

చిట్టి - ముందే చెప్పానే! నల్లవాళ్ళకు. మాకు ఘోరమైన యుద్ధంవచ్చింది. దాంతో పెద్ద పెద్ద బాంబులు వేశాం యింకా సాలకపోతే సిన్న సిన్న తుపాకీలుకూడా కాల్చాం అంతటితో నల్లవాళ్ళంతా చచ్చిపోయింది.

కమల్ - (సుశీలతో) ఏమోయ్! విన్నావా! మీఅన్నగార్ని అంటే యీ సీమదొరగారిని కేవలం నల్లవాళ్ళమీదకే యుద్ధానికి తీసుకువెళ్ళారు గాబోలు ఆ తెల్లదొరలు. ఏమండీ! బావగారూ అంతేనా.

చిట్టి - (తీవిగా) అంఛె! అంఛె!

కమల్ - ఏమంఛె నీమొగముంచె! అంఛె అంట అంఛె! గోతులుతీశావా! పీనుగుల్ని లాగావా! (కోపంగా లేస్తాడు)

సుశీ - (తెల్లబోయి చూస్తుంది)

చిట్టి - ఛప్... ఛప్ దొరలతో పరేషం పనికిరాదు.

కమల్ - ఛీ! నోర్మూయ్. దొర! దొరక్కపోతే యిరుకోటమే!

చిట్టి - (రెండడుగులు వెనక్కువేసి) ఎంఛమాట ఎంఛమాట దొరల్ని తిట్టడమా! హా! ఆశ్చర్యము, అద్భుతము ఏదీ మా తుపాకీ! (భుజమున వున్న కర్రతుపాకీ తీసి గురి పడతాడు)

సుశీ - (భయంతో కమల్ కడ్డునిల్చి) అమ్మో అన్నయ్యా! అన్నయ్యా! ఊరుకోరా!

చిట్టి - నువ్వు చప్పుకోబేబీ!

కమల్ - (చిరునవ్వుతో) తప్పుకో సరళా! తప్పుకో, కాల్చు నోయ్ (చిట్టితో) ఏదీ కాల్చు

చిట్టి - బతికి పొయ్యావులే! పో! పోతాలన్నీ. యుద్ధభూమిలో మరిసిపోయాం! యిప్పటికి, చమించాం, పో.

కమల్ - ఏడవలేక పోయావు! కాంగోరా మృగంలా, కర్ర తుపాకి నీవూనూ! ఎక్కడెత్తుకొచ్చావ్ దీంతోనేగా, దేశాన్ని గెలిచివచ్చింది తమరూ.

చిట్టి - ఎంచమాట, ఎంచమాట? కావాలంటే మా చిట్టీ పికెట్టు చూసుకోండి.

కమల్ - యీ ముఖానికి తోడవికూడానా!

చిట్టి - ఓ సిన్న శిన్నె వున్నై పెద్ద పెద్దెవున్నై!

కమల్ - అవును. రకరకాలవుంటేనే గానీ. రాబందులా ప్రజల్ని పీక్కుతింటానికి వీలుండదు! ఏవి, చూపు.

చిట్టి - ఓ (మూటతీయుచుండును)

కమల్ - ముందా మూటకట్టు బాబు తల పగుల్తోందా వాసన

చిట్టి - (వాసన పీల్చి) మంచివాసన. మంచివాసన. మిలటరీ వాసన. (కాగితాలు కమల్‌కుయిచ్చును)

కమల్ - (చూచి నవ్వి) అసలీమాట నీదేనా! దారిలో ఎవరిదైనా దాటించుకొచ్చావా!

సరళ - మీరు, మరీను. ఎత్తుకొస్తారేమిటి, యుద్ధంలో కెళ్ళిన వాళ్ళకివ్వరా!

కమల్ - చక్కగా ఉండదోయ్! యుద్ధంలోకెళ్ళొచ్చిన ముఖమేనా యిదీ!

సరళ - చాల్లే పూసుకుంటుగా!

కమల్ - అవున్లే, అన్న కాదా! చెల్లెలు కాదా! నీవెందుకు మాటపడనిస్తావు ఈగవాత్తె చెప్పతీసుకొని కొడ్తావ్.

చిట్టి - కూడదు బేబి కూడదు. (కమల్‌తో) తప్పు. తప్పు. నీవు పసివాడవు నాయనా! నీకేమీ తెలియదు.

సరళ - అసలు నువ్వూరుకోరా గాడిద, కవ్వించి ఎక్కిరించటం ఆయన కలవాటేలే! ఆయనగారిముందీ మిలటరీ గాడిద తెత్తబోకిక

చిట్టి - ఎందుకని బేబి! ఎందుకని? మేం మిలటరీలో కెళ్ళిన దొరలము కామా!

కమల్ - అహహహ! ఎందుకు కాదూ! దోపిడీ దొరలు

సరళ - అదిగో చూశావా! ఇక పూరుకోరా బాబూ!

చిట్టి - ఎందుకని బేబీ ఎందుకనీ...

సరళ - ఛా పూరుకో!

చిట్టి - హా! మా బేబీయే మా కెదురాయెనే! ఎవరిక మాకు దిక్కు! ఎక్కడ మా తెల్లదొరలు! ఏరీ కమపించరే. ఏది దారి హాఁ పడిపోవును. (పడిపోవును బల్లపై)

సరళ - అన్నయ్యా! అన్నయ్యా! (విసరబోవును)

కమల్ - ఏయ్! నీకేమైనా మతిపోయిందా! రా చెప్తా! (సరళ చెవిలో ఏదో చెప్పినట్లు నటించి నిష్క్రమించును)

చిట్టి - లేచి కూర్చొని అటుఇటు చూచి రాజారాంను చూచి తలవొంచును.

రాజారాం - (ప్రవేశించి) ఏరా చిట్టి!.. ఊఁ కులాసా...

చిట్టి - కులాష్ ... కులాష్.

రాజారాం - (తెల్లబోయి) ఆఁ! ఏరా! నిన్ను మిలటరీలో కెళ్ళమన్న దెవరూ! ఎందుకెళ్లావ్! నీకేం తెల్సిందని చచ్చేందుకు వెళ్లావురా!

చిట్టి - ఏం! కుయ్, కుయ్ మంతావ్. మాకు తెలు తెల్యాను ఫో, ఎల్లిపో, సచ్చిపో, ఏమొత్తాచూస్తావ్ ముష్టి, ముష్టి (వెగటుగా) ముష్టికంపు (నెత్తిమీది బొచ్చు లేను వొంటి మీద కండ లేదు. మూడు మాకండలు ఎందుకూ బతికావు దేశంకేంటీ వుపయోగం! పో ఎల్లిపో సచ్చిపో, ఇప్పుడే సచ్చిపో,

రాజారాం - ఆఁ ఓరిగాడిదా! ముసిలా! ముసిలికంపా! నీకేమో తెలుగురాదా! పైగా; నేను చచ్చిపోవాలా!

చిట్టి - అవును ఇప్పుడే చచ్చిపో!

రాజారాం - (కర్రతో కొట్టుచు) ఏమిర్రా ఏమిటి. మళ్ళీ కూయ్యాకూత

చిట్టి - అమ్మో తాతయ్యో! (ఏడ్చును)

రాజారాం - నోరుముయ్, దరిద్రుడా! తెలుగురాదూ! కూడు దొరికితే కులం మర్చాట్ట నీలాంటి తొత్తువెధవ! ఇలా నాలుగు మాసాలకే నాలుక తిరగమాలెంది.

చిట్టి - మర్చిపోయాం ఏమంటావు.

రాజారాం - ఏమిటి మర్చిపోయావా! (తిరిగి కొట్టును)

చిట్టి - అమ్మో! బాబో, తాతయ్యో!...

రాజారాం - గుర్తు కొచ్చేట్టుందా! గురులేయించాలా! (కొట్టును)

చిట్టి - వస్తా, వస్తా వుంది లేవే।

రాజారాం - వస్తా, వస్తా, వుందా! పక్షి సాధవా! యింకా మాన్లే తిక్కవాగుడు (కొట్టబోవ)

చిట్టి - (ఎగిరిపడి) ఆఁ వచ్చేసింది లే

రాజారాం - వచ్చిందికదా! జాగ్రత్త! పిచ్చి. పిచ్చి, వేషాలు వేశావంటే, మక్కెలు విరుగుతై... అరేయ్, ఇటుచావు.

చిట్టి - (లోనికి గాబోవును)

రాజారాం - అటు చస్తావేరా! యిటుచావు. ఏరా, అదేదో ఇంగ్లీషు కుక్కన్నావట. దానికేమో రెండు కొమ్ము లుంటై అన్నావట. పైగా అది మనకు పాలుయిచ్చునన్నా వట, కుక్క పాలెక్కడైనా తాగుతారా? కుక్కకు కొమ్ములుంటయ్యా.

చిట్టి - ఇంగ్లీషుకుక్క కుంటయ్యేమో అనుకున్నా.

రాజారాం - చచ్చావుగానీ! యిప్పటికైనా వచ్చిందా తెలుగు

చిట్టి - ఇందాకే, వచ్చిందన్నాగా.

రాజారాం - వచ్చిందికదా, జాగ్రత్త పిచ్చి పిచ్చి వేషాలు వేశావంటే మక్కెలు విరుగుతై.

కమల్ – (సరళతో ప్రవేశం) వూరుకోండి పాపం. దొరల పొత్తులో మరిచే వుంటాను లెండి మనవారికది మామూలే కదూ.

సరళ – ఊరుకుందురూ, ఏమాట మరీని... ఏమీ ఎరగనట్టే...

రాజారాం – ఏమిటమ్మా ఊరుకోనేనీ! (కమల్‌తో) నాయనా యీ వెధవ మా పెద్దమ్మాయి కొడుకు, తల్లికి తెలియకుండా మూడువందల రూపాయలు ఎత్తుకపోయి, కోడిపందాల్లో తగులబెట్టి అక్కారినల్లాగే మిలటరీలోకి పోయాడు గాబోలు. ఆ పోవడం యిదుగో యిల్లా తయారయ్యాడు. తెలుగు రాదట, ముసలివాసన వేస్తున్నదట, పైగా నేను చచ్చిపోవాలట. (చిట్టివైపు చూచి) ఏం వచ్చినట్లుగా తెలుగు...

చిట్టి – (ఏడుస్తు) యిందాకే వచ్చిందనలేదేటి (రొండో వైపుకు వెళ్తాడు)

రంగన్న – (ప్రవేశించి) వేణుబాబుగారొస్తున్నారండి...

రాజారాం – (ఆప్యాయంగా) ఆఁ ఏడీ

వేణు – (ప్రవేశించి) సరళా

సరళ – వేణూ

రాజారాం – పట్నంనుండేనా నాయనా వేణూ

వేణు – అవును తాతయ్యా

రాజారాం – యితను మన వేణునాయనా చాలా యోగ్యుడు మన సరళంటే పంచప్రాణాలు, అదే ఆయిల్లేపేరిది. యితను తండ్రికూడా ఎంతో మర్యాదస్తుడు కానీ; ఆయన...

కమల్ - ఓహో వీరిప్పు డెక్కడుంటున్నారు!

రాజారాం - మద్రాసులో చదువుపూర్తిచేసి వచ్చాడు వేణూ చూస్తావే మన కమల్ కుమార్

వేణు - వెరీగ్లాడ్ మిష్టర్ కమల్ కంగ్రాట్యులేషన్స (షేక్ హ్యాన్డ్సు)

రాజారాం - (సరళతో ఏదో చెప్పబోతునట్లుండును)

వేణు - (చిట్టిదగ్గరకు వెళ్ళి) ఏరా చిట్టి కులాసా

చిట్టి - (అటు టు మూచి) కులాష్ కులాష్

రాజారాం - ఆఁ ఏమిటా అన్నావు

చిట్టి - ఆఁ ఏమన్నానేమిటీ కులాసా అన్నాడు కలాసేనన్నాను. ఏం వేణుతో వాళం అంతేగా ఊఁ అంతే

వేణు - (చిరునవ్వుతో) అంతేలెండి తాతయ్యా

చిట్టి - ఊఁ కాదట ఏమిటో మాట్లాడితే నామీదకొస్తారు అంతా

రాజారాం - ఏడ్చావులే బండవెధవా

వేణు - సరళా నీకని ఒక చిన్నబహుమతీ తెచ్చాను. మద్రాస్ నుంచి యిదిగో యీ వుంగరం తీసుకో

రాజారాం - వుంగరమా ఎందుకు నాయినా ఉంగరాలెం తక్కువైనాయా

వేణు - అదికాదు తాతయ్యా పరీక్షలరోజులు కావటంచేత పెండ్లికి రాలేకపోయాను, అందుకని, సరళకొరకు వస్తే

కంగా, పేరుకూడా చెక్కించే పట్టుకొచ్చాను. ఇదిగో సరళా (ఇమ్చను)

కమల్ – ఆc తాతగారూ, యివ్వాళకూడా జాబువచ్చింది మా అమ్మగారి వద్దనుండి నిన్న మీతో చెప్పానుగా, యీరోజు ప్రయాణం తప్పదనీ.

రాజారాం – (ఆలోచనగా) వెళ్తావా, సరే వెళ్లిరా నాయనా తొందరగా వస్తావుకదూ.

కమల్ – సరళనుకూడా,

రాజారాం – ఏం, అమ్మాయిని కూడా తీసుకువెళ్తావా.

కమల్ – అవును ప్రతిజాబులోను కోడల్ని తీసుకురమ్మని మరీ మరీ రాస్తుంది అమ్మ.

సరళ – అవును తాతయ్యా, నాకు చూడాలనిపుంది. నేను కూడా వెళ్లివస్తాను.

రాజారాం – (తెల్లబోయి) ఊc

వేణు – నువ్వూ వెళ్తావా, సరళా (కమల్ వైపు తిరిగి) మిష్టర్ కమల్, నాలుగురోజులాగి వెళ్ళకూడదూ మీరుంటారని ఎంతో ఆశతో వచ్చాను.

కమల్ – కాదు బ్రదర్. మా అమ్మగారు మా కొరకల్లాడి పోతుందక్కడ యీ రోజే వెళ్లాలి తప్పదు.

సరళ – అవును వేణూ, తిరిగి తొందరలోనే వస్తాంలే నువ్వు మళ్ళీ మెడ్రాస్ వెళ్లే అవుసరంలేదుగా.

రాజారాం – పోనీ రేపు వెళ్లకూడదా నాయనా.

కమల్ - లేదు తాతయ్యా మీరల్లా అడ్డు పెట్టకండి యీ పుత్తరం చూస్తే మీకే తెలుస్తుంది.

రాజారాం - (చదివి) ఊఁ సరే.

చిట్టి - బుల్లోయ్, నువ్వు బావయ్యింటెల్తావా, తాతయ్యా నేనుకూడా ఎల్లొద్దూ

రాజారాం - నువ్వొక్కడవోయి. పెళ్ళికిపోతూ పిల్లిని చంక పెట్టుకు వెళ్ళినట్టే.

చిట్టి - ఊఁ ఎల్లా, (గారాంగా) బావయ్యా నేకూడా రావద్దూ

కమల్ - (చిరునవ్వుచు తలవూపుచు) దొరలు బయలుచేరితే బొట్లర్ కావాలిగా బాడీగార్డు.

చిట్టి - (పొంగిపోయి) అదిగో బావయ్యా రమ్మంటున్నాడులే (వెళ్ళబోకు)

రాజారాం - ఘాగాడిదా, నీ అవుతారం నువ్వూ. నిప్పడట్టే వున్నావు. బీట్టోదయ్యంలా (కర్రచూపును) గడ్డలెట్టి కొడ్తారా వూళ్ళోపిల్లలు.

కమల్ - తుపాకీ బార్చేసి టపాకాయ కాలుస్తాను లెండి అంతపనే వస్తే.

రాజారాం - అన్నీ ఏమస్తాడు అక్కడపక్షి శాధన

(తె ర జా రు ను)

# ద్వితీయ రంగం

## 2 వ దృశ్యం. స్థలం కమల్‌కుమార్ ఇల్లు

(ఇంట్లో ఒకసోఫా ఒకడ్రాయరు రెండు కుర్చీలు ఒక స్టూలు ఒకమూల పెయింటింగ్ స్టాండు దానిపై సగము వ్రాసినబొమ్మ)

సరళ - (ఇంట్లో సామానులు సర్దుచూ పాడుకొనుచుండును)

నాకము కాదె నాథునిగృహము
ప్రియుహృదయంబున ప్రేమరసంబు
ప్రీతిని నింపెడు ప్రియతమురాలికి ॥నాక॥

భవనమందునా అంధకారమును
పారద్రోలెడు పరమజ్యోతియై
ధవుని జీవితము ధన్యముజేసె
దాంపత్యముతో దనిపెడు సతికి ॥నాక॥

కమల్ - (రెండవ వైపునుండి ప్రవేశించుచు) ఎక్కడికా ఉరుకులు సరళా,

సరళ - (నాలిక కరుచుకొనుచు వెనుతిర్గి చూచి తలవాంచు కొనును)

కమల్ - ఇంటికి వచ్చేటప్పటికి ఆహ్వానమిచ్చే పనేంలేదా,

సరళ- (నవ్వుచూ) అయితే మెడలో రెండుగంటలైనా కట్టుకో పోయారు

కమల్ - ఎందుకూ.

సరళ - ఎందుకేమిటీ, మీరొస్తున్నారని తెలియటానికి.

కమల్ - అదీ నిజమే మీ తాతయ్య అయినా కొనిచ్చేడు కాడు

సరళ - సరే అయితే చెప్తాలెండి. వారికై వారే కారొకటి కొనిస్తానన్నారుగా! దానికి బదులీ రెండుగంటలూ కొనివ్వమని.

కమల్ - (చిరునవ్వున) ఊఁ కట్టేదెవరూ! తమరేనా,

సరళ - నాకేం, అవుసరమనుకున్న వారే అలంకరించుకుంటారు.

కమల్ - వినవలసిన అవుసరం నీకేగా!

సరళ - విః పించినందువల్ల ఫలితాన్ని పొందగలుగుతాం అనుకున్న వారికది అత్యావసరం నిత్యావసరం కూడా!

కమల్ - అసలు మూలాన్ని ఆలోచించు! ఎవరు ఎవరికి అవు రం. ముందా విషయనిర్ణయం జరిగితే, తర్వాత సంగతి దానికదే తేల్తుంది.

సరళ- ఊఁ హూఁ, యిందుకున్నారు పాపం, శాస్త్ర వీలుదొరికితే మాటల సరదా మహా యెక్కువ హుఁ,

కమల్ - ఆడవారికి పాటలసరదా ఆపైన ఆటల సరదా (చివాలున లేచి సరళ చేయిపట్టుకొని) కాదూ (నవ్వుచు)

సరళ - (చేయిలాగుకొనుచు) అబ్బ వుండండి. ఏమిటి ఎప్పు డూనూ చిన్నపిల్లాడిలా చిలిపివారౌతున్నారు. ఉన్నకొద్దీ వేళా పాళా లేదేమిటి (గారంగా) ఉఁ వదలండి...అబ్బ,

కమల్ - పవిత్ర ప్రేమ జీవుల ప్రణయకలాపాని కోవేళ ఏటి సరళా ఏదీ, ఒక్కటి ఉఁ, (దగ్గరకు తీసుకొనుచుండ)

సరళ - (లాగుకొనుచు) ఉఁ లేదు. ఊఁ, లేదు. వుండండి. (లోనికిచూచుచు) అమ్మో అత్తయ్య, (చివాలున చేయి లాక్కొని పారిపోబోవ)

కమల్ - (సరళను పట్టుకొన ప్రయత్నించి పట్టుకొనును)
పాట — జీవితమే హాయిగా ! జీవితమే హాయిగా ! ।జీ॥

కమల్ - మధుభరితంబౌ మానసములతో
సరళ - సదమలమగుచూ - సాగిపోయెడి ।జీవి॥

మాటలలోనే మమతను గొలిపి
కమల్ - పాటలలో నే - తేటలు తేల్చి
సరళ - ఆటలలోనే - బాటలు చూపి
ఇద్దరు - ఆరని తమితో - ఆనందించే ।జీవి॥

సరళ - సరేకాని, మీరు జడకుచ్చేడివాళ్ళ. వెంటుంటే ఈ ఆటలు సాగవని ఒంటరిగా దయచేశారు కాబోలు.

కమల్ - ఎవరూ, మోహనా, వాడింకా ఆటలోనే ఉన్నాడు.

సరళ - ఆ అబ్బాయి పెండ్లి చేసుకోడేమిటిక.

కమల్ - అదే వాళ్ళమ్మకీ వాడికీ దెబ్బలాటే రోజు. ఆవిడేమో డాక్టరుగారమ్మాయిని చేసుకోమంటుంది. అది ఛీటారా నాకొద్దంటాడు వాడు.

సరళ - (నవ్వి) ఏమిటీ ఛీటా, కోతిపిల్లాడు అన్నీ కోతిమాటలే పేరులు పెట్టడంలో ఆయన తర్వాతనే. అంత అందగాడే మిటీయనా.

కమల్ - అందాః కేసుంటిగానీ సరళా! గుణం మాత్రం మహా గొప్పది నేనన్నా అమ్మన్నా ప్రాణమొదుల్తాడు.

సరళ - అమ్మగారి సంగతే చెప్పండి, నవ్వుతూకూడా మాటన నీయదాతన్ని... ఆయన్ని చూస్తేనే నవ్వొస్తుంది. నాకు. కాలు పెడుతూనే కవ్వించి కయ్యానికి తయారౌతాడుకదా ఖర్మం

కమల్ - యింకాయేం, అందులో అగ్రతాంబూలం మనదేగా మాటకు మాటనటంలో మనకంటె పై చెయ్యెక్కడిది. కాకపోతే వాడు సెకండ్ లిస్టులో కొస్తాడులే.

సరళ - తను చేతికిందేసుకోండిపోనీ తయారౌతాడా కాస్త తరుగూనూ, తానీ తందానా. సరిపోతుంది చక్కగా

కమల్ - ఉన్నవారిప తయారుకాం

సరళ - ఉన్నవారెవరిప్పుడూ,

కమల్ - అన్నవారే.

సరళ - ఉఁహూఁ, సర్లెండి మాటలు. యింతమొండివాడానికి …ందుంటామయనానూ, అక్కడ మాయింటికొచ్చినా,

యిల్లాగే, మాతాతయ్యతో తంత్రం పెట్టుకున్నాడుట నే
వాడు. అలాపున్నా మా తాతయ్యకు మోహానంటే మహా
ముచ్చట.

కమల్ - అది సరేగానీ. అప్పుడప్పుడు, అమ్మా వాళ్ళు,
వంటింట్లో ఆలోచన లేస్తుంటారు కనిపెట్టావు మరి.

సరళ - అన్నట్లు దేశాంతాలు, నిన్న పొయ్యిదగ్గర కూర్చొని
అమ్మగారు వంట చేసుకుంటుంటే ఎదురుగా కూర్చొని ఉల్లి
గడ్డలు తరిగిస్తూ చెప్తున్నాడు యీ పెండ్లిసంగతే కాబోలు

కమల్ - ఏమని.

సరళ - మా అమ్మవచ్చి నీతో చెప్పుందేమో నువ్వుమాత్రం
వప్పుకోవద్దని.

కమల్ - యింకేం, అసలు మొయినే కట్టేశాడన్నమాట, అయితే
వాడిమాటే నెగ్గించుకుంటాడు మాటం. క్షణంలో మర
చాను రేపు నేను మెద్రాస్ వెళ్తున్నా సరళా,

సరళ - (ఉలికిపడి) రేపే, అయితే నేనూవస్తాను.

కమల్ - యిప్పుడెందుకులే నువ్వు మరొకప్పుడు ప్రత్యేకంగా
వెళ్దాం.

సరళ - (అలకగా) అమాటంటారని నాకు ముందే తెలుసు.
నేనుంటే మీసరదాలకాటంకం కాదూ,

కమల్ - ఆడవారిలో ఉండే చెడ్డ దుర్గుణమే అదీ మగవా
డంటే గాలికెగిరే గడ్డిపోచనుకుంటారుగానీ, తమకు కాలాని
కెదురీదే తాముపాపల మనుకోరు. రోజుల మహాత్మ్యం.

సరళ - అందుకేగా కూపస్థమండూకంలా కంపటూదుకుంటు కూర్చోమనటం.

కమల్ - అంతేమాత్రం ఏం. కొంపలు కాల్చుకుని కంపను బట్ట కాకల్లా, సీమలకెక్కి చిందులు త్రొక్కటంతే... ఎంతమందిని చూస్తున్నాం

సరళ - పోన్లెండిబాబూ. కదిలిస్తే రేగుపోద, యింతకూ మీరు వెళ్ళేది ఎగ్జిబిషన్‌కేగా.

కమల్ - అవును. ఉన్నదంటే ఉంగకెక్కవంటారిదే,

సరళ - అయితే, ఏబొమ్మను తీసుకువెల్తున్నారూ.

కమల్ - అదీ నువ్వే చెప్పు.

సరళ - ఎందుకూ, అడ్డంతిరిగితే ఆ అక్షింతలూ నానెత్తిన వేసేందుకా,

కమల్ - మనస్సులో నిజముంటే మాటలో మహత్తెందుకుండదూ! వెర్రిదానా! చెప్పాలి త్వరగా...ఊఁ.

సరళ - అదీ (ఆలోచనగా) చెప్పనా, నిర్మలమైన ప్రేమదంపతులను వ్రాసారూ, అది.

కమల్ - తనువులు వేరైనా, మనసొకటే అనటానికిదే తార్కాణం నేననుకున్నదికూడా అదే.

సరళ - నిజంగా నేనా!

కమల్ - ఊఁ.

సరళ - అయితే దానికి ఫస్టుప్రైజ్ తప్పదు. అప్పుడు నా కాగ్రి చీరె, ఆర్గండివాయిల్ జాకెటు హైజెమ్ము నెక్ లేస్ తేవాలి.

కమల్ - (పెద్దగానవ్వి, ఆడవారికో కొక్కెంతున్నదన్నట్లు ఈ రకాలన్నీ ఎక్కడ కాపీకొట్టావ్ సరళా!

సరళ - కమల్‌దొరగారి కళాసృష్టిలో పొండిబాబూ, ఏంమాట్లాడినా హేళనకు సిద్ధం. (ఆలోచించి) అరెరెరె

కమల్ - ఏంగుర్తుకొచ్చింది మళ్ళీ. ఇంగ్లీషు రిబ్బన్ కాదుకందా యాంగిల్ షూసా,

సరళ - అబ్బ ఊరుకోండిబాబూ! దణ్ణం పెడతాను.

కమల్ - దణ్ణం పెడితే గండం తప్పుతుందా. యింకేం చెప్పె యిండా దిగులేమిటో.

సరళ - ఆ చిత్రాన్ని మా తాతయ్యకు చూపాలనుకున్నాను.

కమల్ - ఓశ్శిదేనా! చూపరాదూ! దీనికో పెద్దదిగులా!

సరళ - ఎలా రేపు మీరు తీసుకు వెళ్తారుగా!

కమల్ - యీలోపల రాకుండా వుంటారా!

సరళ - ఓం హరోం, వచ్చేవాల్తున్నారు. మీయింటిమీదపావం హూం మండుకుపోతుందోళ్ళు మీమాటలుచూస్తే.

రాజారాం - (లోపలనుండియే) అమ్మా!

కమల్ - (నవ్వుచు) ఒళ్ళెందుకుమండదిస్తావుగాని అసలో తల్చుకుంటే తాతయ్యగారు తలకిందే వుంటాడు.

రాజారాం - (ప్రవేసించి) అమ్మా సరళా! (పొట్లం చేతికిస్తూ) జీడిపప్పుపాకం అమ్మా!

కమల్ - నమస్కారం తాతయ్యా!

రాజారాం - కులాసా నాయనా! అమ్మగారేది,

సరళ - సీతమ్మత్త గారింటికి వెళ్ళారు, మరే! తాతయ్యా యిప్పుడే మీమాటనుకుంటున్నాం. మీరు పిల్చారు యితే యెక్కా.

కమల్ - తాతగారికి నూరేళ్ళాయుర్దాయం తప్పదు.

రాజారాం - ఏముద్ధరించను నాయనా! మర్చాను మోహన్ వ్రాళ్ళో లేడా బాబూ!

కమల్ - వ్రాళ్ళోనే వున్నాడండి.

సరళ - కాళ్ళు కడుక్కోండి తాతయ్యా

రాజారాం - (సరళనాపుచు) యిప్పుడెందుకులే అమ్మా కూర్చో

(మోహన్ ప్రవేశం)

మోహన్ - (ప్రవేశించి) వరేయ్ కమల్ యివాళ్ళ లాస్టుగేం కూడా మనదే గెలుపు

కమల్ - దట్సుగుడ్.

మోహన్ - (తాతగారిని చూచి) హల్లో గుడీవినింగ్ తాతగారూ తమరెప్పుడు దయచేశారూ!

రాజారాం - ఊఁ మొదలు పెట్టావా! అల్లరి! యిప్పుడేవచ్చా!

మోహన్ - చిత్తం. మీరు సరళ యిక్కడ వున్నదిగా బట్టి మావూరు చూడాలని బుద్ధి పుట్టిందన్నమాట.

రాజారాం - అవును నాయనా! సరళను చూడాలని ఎన్నాళ్ళనుంచో ప్రయత్నం చేస్తుంటే నేటికి తెమిలింది

మోహన్ - అదేమిటండీ! వాళ్ళొచ్చి సరిగ్గా నెలరోజు
లైనా కాలేదు ఎన్నాళ్ళయిందో అంటారేమిటి!

రాజారాం - నాకెన్నో సంవత్సరాలు గడిచినట్లుంది నాయనా!

మోహన్ - (సరళతో) తాతయ్య నీకేం తెచ్చాడు వదినా!

కమల్ - జీడిపప్పు పాకంరా!

మోహన్ - ఆఁ మరి మాకేదా పాకం.

సరళ - (నవ్వుచూ పొట్లం మోహన్‌కిస్తుంది)

మోహన్ - (పొట్లం విప్పి తింటూ) ఓహోహో, ఏమి పాకం,
ఏం లోకం, పాకమీలోకంలో బాగా నేవుంది కాని కొంచం
అనుమానంగా వుందిరా!

కమల్ - ఏమిట్రా అనుమానం!

మోహన్ - అబ్బే! ఏమీ లేదు, జీడిపప్పుని వేరుశనగపప్పు
పాకం తెచ్చారేమో తాతగారూ

కమల్ - అంతేకదా! హడావుడిలో అటుదిటు మారిందేమోలే
అందులో పెద్ద ఆశ్చర్యమేంటా!

రాజారాం - ఆఁ! వేరుశనగపప్పా! నేను చూడనేలేదు. మా
చిట్టిగాడితో తెప్పించాను. అమ్మాయికి ఇష్టమని.

మోహన్ - పోనీలెండి! అసలేదో అవసరం పని మీదే
వచ్చారనుకుంటాను. మీరొచ్చిన పనేమిటో మాతో
చెప్పకూడదా!

రాజారాం - చెప్పకూడనిదేముంటుంది నాయనా! ఉండాక నే
చెప్తానుగా!

మోహన్ — పంతే! అయితే మీరొచ్చిన పని అయిపోయిందిగా మరి పదండి...

కమల్ — (మోహన్‌ను ఆపి) ఎప్పుడు వెళ్తాని అడుగుతున్నావేరా!

సరళ — మా తాతయ్య నిన్ననే వారంరోజులైనా వుండకుండా వెళ్ళారు. తెలుసా అన్నయ్యా.

మోహన్ — నో.. నో. తాతయ్య వెళ్ళకపోతే ఎన్నో పనులక్కడ ఎగిరి చక్కాపోతై! నీకేం తెలుసు. ఆయన రేపీపాటికి వెళ్ళిపోతారు.

రాజారాం — లేదురా మనవా! పనులన్నీ పూర్తి చేసుకునే వచ్చాను వారంరోజులపాటు వుందామనే.

మోహన్ — మా అంతట కనుక్కుందామని సరేలే... తాతగారికి శాకపాకాలేం చేస్తున్నారు వదినా! అమ్మేది (లోనికి చూస్తూ) అమ్మా

సరళ — యింట్లో లేదులే మీ యింటికే వెళ్ళింది! నీ పెళ్ళి డాక్టర్‌గారమ్మాయితో ఖాయపర్చడానికి.

మోహన్ — (కమల్‌తో) ఏరోయ్ అప్పుడే వూదేశావ్.

రాజారాం — ఏఁ! డాక్టర్‌గారమ్మాయమ్మా!

మోహన్ — వుంది లెండో ఛిటా

సరళ — (నవ్వుతుంది)

మోహన్ — తాతగారికి చెప్పావా, నీ మెడ్రాస్ ప్రయాణం

కమల్ — లేదురా.

రాజారాం - ఏం ప్రయాణం నాయనా!

మోహన్ - ఎగ్జిబిషన్ కెళ్తున్నాడు లెండి కసీసం పదిహేను రోజులైనా వుంటాడక్కడ.

రాజారాం - (తలవంచి ఆలోచించుచుండును)

మోహన్ - ఏమిటండోయ్ తాతగారూ దీర్ఘాలోచనలో వడ్డారు.

రాజారాం - అబ్బే ఏంలేదు. (కమల్‌తో) నాయనా కమల్ అయితే అమ్మాయిని తీసుకొని వెళ్తాను. నీవ్వుతిరిగి వచ్చేటప్పుడు అక్కడేదిగు.

కమల్ - అల్లాగే లెండి.

మోహన్ - (లోనికిచూచి) అదిగో అమ్మొచ్చింది. అమ్మా. తాతగారొచ్చారు రండి తాతగారు లోపలికి.

నిష్క్రమిస్తారు.
తెర జారును.

---

తృతీయ రంగం.

1వ. దృశ్యం. స్థలం రాజారాంఇల్లు

(చిట్టి గార్ంఫోనుపెట్టి రేడియో ఖులాసా అనుభవిస్తూ వుంటాడు వేణు ప్రవేశించి ఫోను ఆపుతాడు. చిట్టి ముఖం చిట్లించుకుంటాడు)

వేణు - అరే! చిట్టి, సరళా, రాజారాంగార్లు ఎప్పుడు వస్తారు.

చిట్టి - ఏమో ఎవడికి తెలుసు, అయినా! యిప్పుడేం తొందర.

వేణు — చిట్టీ! నీవు కొద్దిగానైనా చదువుకోపోతే ఎల్లాగురా! రాజుగారంగారా వృద్ధులైపోతున్నారు! సరేకా! అంటే అత్త వారింటికి వెళ్ళిపోయింది యింతపెద్దఆస్థి ఇకమీద ఇక్కడ నుంచి చూడ్డా చూడవలసినవాడవు నీవేగా. ఇంకా నీవిల్లా అల్లరిరకంగా తిరిగితే నీభవిష్యత్ ఎల్లా చెప్పు...

చిట్టి — అక్కిస్ఎడ్వాన్ లేవోయ్! యీ చదివినోళ్ళంతా నాకంటె ఏం మించినోళ్ళు కాదులే! ఎవరోసగ కొడుకు నీసంగతి చెప్పు బోలెడంత తగలేసి చదివావ్ వొచ్చి ఇంట్లోకూర్చు న్నావ్ మా తాతయ్య యీ ఇంగ్లీసుచదువులు చదివే సంపాయించాడా ఇంతఆస్థి కలిసిరావాలిగాని, ఏ జంకిణీ పండెమో కొట్టాగా కట్టానే మేశ. మీ చదువులెందుకుపని కొస్తయ్యో. మా బావయ్య చదివాడంటే ఎంతోమంది నౌకర్లు యిస్తామన్నా వొద్దన్నాడట; నేను చదివినా ఆ ముక్కే అనాల్సొచ్చిదిగా అందుకే చదవలా

వేణు — సరేలే నీవు చదివితే నాకేం చదవకపోతే నాకేంగాని ఆఖరకెప్పుడొస్తుంది.

చిట్టి — (ఆలోచించి వేణూనివతలకు పిలచి) మాట్లాడితే, మా అమ్మాయి అడ నీకెందుకోయి, ఇడుగో అబ్బాయి చెబుతు న్నానువిను. ఇదివరకంటె, ఏదో వస్తా పోతావున్నావ్ బా గానేవుంది, కాని యికమీద రావటం మంచిదికాదు నేనెం దుకు చెబుతున్నానో బాగా ఆలోచించుకో।

వేణు — (నవ్వి) ఓరి! బూత్రిటూ! అందుకే కాస్త నా దాపు కోరా అన్నా. దడుపురాసి మొద్దు కదల్లేని ఎద్దు ఓసోన్నారు.

చిట్టి — ఏంటేంటి; ఏమన్నా ఏమన్నా నేను కదల్లేని ఎద్దునా నేను... నేను లాగినట్లు మావాళ్ళో ఏ ఎద్దు లాగుతుందో కనుక్కో — కదల్లేని ఎద్దట కదల్లేని ఎద్దు (కోపంగా వెళ్ళి కుర్చీలో కూర్చుంటాడు)

రంగన్న ప్రవేశం

రంగన్న — (చిట్టిముందుగా వేణుదగ్గరకు వెళ్ళి) దణ్ణాలండీ వేణు బాబుగారు

వేణు — ఏం రంగన్నా

చిట్టి — (రంగడుతో) ఏరా నేనేం అగపడటంలా

రంగన్న — ఎందుకు కనపడరు మామిలేక బాబూ

వేణు — ఏం రంగడూ అంతా కులాసా

రంగన్న — ఆఁ అంతా బాగానే వున్నాం బాబూ

చిట్టి — ఇంతకీ నాకు దణ్ణం పెట్టవన్నమాట

వేణు — (రంగడితో) ముందా గొడవేమిటో చూడు

రంగన్న — దణ్ణాలండి తమురు కంటేనే!

చిట్టి — (తల వూపును)

వేణు — ఆఁ రంగా అన్నట్లు మరిచాను మీ పెద్దమ్మాయి పెండ్లి చేశావా

రంగన్న - లేదు బాబూ తప్పకుండా యీ సంవత్సరం చేయా లనుకున్నాను పెద్దబాబుగారు కూడా ఆదేశలవిచ్చారు దొరలసాయమంటే ఇదెంతపని బాబూ ఎప్పటికైనా భుజాల మీద బరువేగా

చిట్టి - ఆరేయి రంగడూ మాట పెద్దపిల్లా.. చిన్నపిల్లా

రంగన్న - పెద్దపిల్లే బాబు.

చిట్టి - ఎరుపా నలుపా

రంగన్న - ఎరుపే బాబూ

చిట్టి - అయితే నీపెల్లాం ఎరుపన్నమాట నేనెప్పుడూ చూడ లేదురా వూళ్ళో నేవుందా

రంగన్న - ఆఁ వూళ్ళోనే వున్నది బాబూ

చిట్టి - నాకెప్పుడూ కనపడలేదే

వేణు - అయితే యిప్పుడు వాడిని, తీసుకొచ్చి నీకు చూపించ మంటావా యీడియట్

చిట్టి - ఇదుగో యేమిటోనాళం ఇదిమర్యాద కాదు ఏరా రంగా ఆమాట నేనన్నానా మనలో మనకు తగాదాలు పెట్టాలని గాని (వినుగ్గావుంటాడు)

వేణు - సరేరంగన్నా నాకు తొందరపనివున్నది నేను వెళ్ళి వస్తాను రేపొకసారి కనుపించు (వెళ్ళిపోవును)

సీత ప్రవేశం

సీత - (గ భ రా గా) అయ్యో అయ్యో

రంగన్న - ఎందుకమ్మా యిట్లావచ్చావు

చిట్టి - (శీతవంక కోర చూపు చూస్తావుంటాడు)

సీత - బాబుగారిదాడ్లో ఆంబోతు ఎగిరింది నామంతా పాడు చేస్తాంది.

రంగన్న - ఆఁ ఆక్ దీనితస్సలబందూ (వెళ్ళబోవును)

చిట్టి - ఒరేయి ఆగరా! ఎల్లావుగాని ఆంబోతుతింటే ఏం పోద్దరా! ఆంబోతు ఎంతతింటే అంత కలిసొత్తుంది ఎప్పుడన్నా ఏమన్నాఅనేవు అనుక నేనాంబోతు భక్తుణ్ణి తెలుసా.

రంగన్న - నిజమేబాబు! ఆంబోతుని బసవదేముడని కొల్చే వారెనకమావూళ్ళో యిప్పుడయన్నీ అడుగున పడిపోయినై!

చిట్టి - నామట్టుకు కాదులే (జేబులోనుండి యిరిగిపోయినబీడి తీసి) ఎదవబీడీలు యియ్యి బీడీలురా! (సీతవంక చూస్తూ) ఒరేయ్ రంగా ఒక సిగిరెట్టుపెట్టె పట్టుకురారా!

రంగన్న - అదెంతపనిబాబూ చిటుక్కునతేనూ సీతయ్యగారి కొట్లోనుండి

చిట్టి - నీమొఖం. ఆడికొట్లో ఏందొరుకుతియ్యిరా! అంబోతు బీడీలు దక్కను సిగరెట్లుకప్ప, మాబావయ్య కాలుత్తాడే అయ్యికావాలి.

రంగన్న - అయ్యాదెక్కడ దొరుకుతై. వూరుచివరకుపోవాలి.

చిట్టి - ఓరి ఒల్లుబద్దకమేసి కొట్టుకుంటున్నావేరా! నాలుగడుగులు ఎల్లిరాలేవా!

రంగన్న - అట్టాగే ఎల్లొస్తాకీ ఆటిపేరేంటిబాబూ,

చిట్టి - అయ్యోనహా ! పెట్టిమీద వుల్లిపర కాగితం. పెట్టిలో మెరుక్కాగితం. వవర్సబిళ్ళలు వుంటయ్యే అయ్యా,

రంగన్న - ఏమో కాస్త కాగితంమీద రాసియ్యండి బాబూ!

చిట్టి - ఓరి మొద్దెనవగండరా, మొద్దెథవా, కూతంత పేరే తెలవదా తే కాగితకం వుందా !

రంగన్న - [కాగితం కలం యిస్తాడు]

చిట్టి - (తెల్లబోయి కాగితంమీద చున్నాలు చుడతాడు)

రంగన్న - (చూస్తూ ఎగతాళి గా) చదువుకున్నానా, ఛచ్చానా, మొద్దుముండా కొడుకుని, బళ్ళోకి ఎల్లరా అంటే చెరువుగట్టున కూకునేవాడిని

చిట్టి - ఒరే, యిప్పుడేడిస్తే ఏమొస్తుందిరా, ఆ ఏడుపేదో చిన్నప్పుడే వుండాలి సరేయింద (కాగితంయిస్తాడు)

రంగన్న - (చూచి) ఇదేంటి బాబూ ఒట్టి సున్నాలు చుట్టారు.

చిట్టి - అబ్బ నీతో వాగలేక తలకాయ పగిలిపోతుంది. ఒరెయ్ దానిపేరు రాయాలంటే ఇంగ్లీషులో రాయాలి. ఇంగ్లీషులో రాస్తే ఆ బడ్డీకొట్టోడికి మాత్రం ఏం తెలుస్తుదిరా. అందుకని బొమ్మేసిచ్చా. అసలు ఇవ్వన్నీ నీకెందుకూ, మా బావయ్య కాల్చేయి యియ్యమను ఆడే యిస్తాడు.

(జేబులోనుండి బేడ తీసి యిచ్చును)

రంగన్న - ఇదేంటి, అద్దపావలా యిచ్చారు, ఆ పెట్టయితే అద్దుగూపాయో పదణాలో వుంటది

చిట్టి - (చిరాకుగా) ఏడ్చావుగాని, దానికెన్నొస్తే అన్నే పట్టుకురా!

రంగన్న - అట్టాగేలే! అమ్మా కూకుంటావా ఎల్లిపోతావా!

చిట్టి - కూకుంటుంది లేరా నువ్వు తొందరగా రా నీకేం సాలూ పాలూ తెలవటం లేదనుకుంటానే ఆడకూతుర్ని ఒంటరిగా పంపుతావంటా) పిచ్చెదవా పిచ్చెదవా అని

రంగన్న - అవును యిక్కడే వుండమ్మా! యిప్పుడే లగెత్తుకొస్తా!

సీత - యేమో నేనుండను బాబూ నేనింటికిపోతా!

రంగన్న - యిక్కడేంభయమే పిచ్చిదానా! పెద్దోరిమాట పెడసెవిని పెట్టకూడదు.

సీత - అట్టయితే తొందరగారా! నువ్వొచ్చిందాకా బయిట వరండాలో కూకుంటాను. (ఇద్దరూ లోపలికి వెళతారు.)

చిట్టి - (బీడి కాల్చి ఖంగారుగాను, కులుకుకుంటాను యిటు అటు తిరిగి ఎవరో చూస్తున్నట్లు నటించి) అరేయ్! ఎవళ్ళు రామీరు ఏం అట్టా చూస్తారు ఆషదాని మొఖం ఎరగరా! పొండి, పొండి. ఒరోయ్ పొట్టోడా ఎందుకురా కాపొంగ్రు గోడెక్కుతావు నీముప్పావులా కళ్ళజోడు పీకేస్తారోయి, ఒసేయి నువ్వు లోపలకువచ్చి కూరోచ్చె అసలు. పుటక పుట్టిగా నేసరా జల్సాఎత్తగానే సరా మీకేం అప్పసెల్లిళ్ళు లేరు పెల్లాం బిడ్డలు లేరా ఎం?దికనపడితేసరి ఎన్నిసనులైనా మానుకోని ఎగా దిగా ఒకటేచూట్టం రావే నువ్వు లోపలకురా (సీత వస్తుంది) నువ్వొకదానివి తెయ్యిమంటావెళి బయట కూకున్నావ్ కూకో ఆకురిచీలో కూకో (సీత క్రిం

కూర్చుంటుంది) ఇదేంటే అక్కడకూర్చోమంటే యిక్కడ కూకున్నావు.

సీత – నేనిక్కడే కూకుంటాను లేబాబూ

చిట్టి – నీకేంభయమే పిచ్చిదానా మీబాబుచూడు సొంతిల్లెల్లే ఎట్టాతిరుగుతాడో ఫరవాలేదులేకూకో కూకో (పట్టుకు కుర్చీలో కూర్చోపెట్టును) నీపేరేంటే అసలు.

సీత – సీతబాబూ

చిట్టి – సీతేంటే, సీతారత్తమో, కమలాంబో పెట్టుకోక

సీత – మాకెట్టుంటే లేబాబూ!

చిట్టి – అట్టనబాక రోజుల్నిబట్టి పేరులుకూడా మార్చుకోవాలి సీతారత్తమా నీవు పునుగ్రిప్ ఎప్పుడన్నా విన్నావా అసలుమీకుండా!

సీత – లేదుబాబూ ! సరళమ్మ అప్పుడప్పుడు యినిపిస్తావుండేది.

చిట్టి – నువ్వెప్పుడో సంగతి చెబుతావ్ యిప్పుడు కొత్త రికార్డులు తెచ్చాలే!

సీత – ఏం రికార్డులుబాబూ!

చిట్టి – నేనిపిస్తాగా (ఒక అరవ రికార్డు పెడతాడు)

సీత – (కొంతవిని చెవులుమూసుకొని) యిదేంబాసబాబు లబలబమని.

చిట్టి – ఏం నీకేం బాగాలేదా! నీకుతెలవదులే దీంట్లోసారం. పోసి నీకేమైనా పాటలొచ్చా !

సీత – రావుబాబూ!

చిట్టి - (గారంగా) వస్తాయిలే! యేది, ఇటుచూడు ఆc! ఆc! అదిగో వచ్చులే వచ్చు పాడు.

సీత - పాట:- సందమామాలోనే - సక్కనీ సీ, సీద

నూచుకోరా! రాజా! సూసుకోరా, ॥సం॥
సల్లానీ వెన్నెల్లో - సాపొద్దు వేలకాడ
బాటపక్క తోటలోకి! నారాజా!
సాలుగా ఎల్దామా - నారాజా ॥సం॥

చిట్టి - అమ్మో! రాదన్నావే యిక నువ్వు రికార్డు యివ్వొచ్చు కమలాంబో.

సీత - అసలు యీపాట యిందులోకి ఎట్టావస్తాదిబాబూ!

చిట్టి - (తెల్లబోయి తటపటాయించి) ఎట్టావస్తాదా! వస్తందిలే వస్తది మరేం అన్నిబాసలు వచ్చినోడ్ని ఒకడ్ని చంపి యిందులో కూకోబెడతారు. మరతిప్పగానే యిక వాడెట్టా వాగమంటే అట్టావాగుతాడు

సీత - అమ్మో చచ్చినోడెట్టా మాట్లాడుతాడు బాబూ.

చిట్టి - అట్టాఅనుగు బిడియపడితే ఎట్టా! రా! యిట్టారా!

సీత - (దగ్గరకు వస్తుంది)

చిట్టి - చూడు (కీరాడ్డుచూపి) యిదేంటో తెలుసా యిదే కీరాడ్డంటే యిది తిప్పగానే ఆడు ..ఎవడూ! యీ పెట్లో వాడు వూపిరోసుకొని కంఠం విప్పుతాడు. (రికార్డుచూపి) యిక యిదేంటో తెలుసా! యిదేc! రికార్డంటే దీనికి

కిందాపైనా అచ్చరాలుంటైతే అయ్యా ఏబాసలో వుంటే ఆ బాసలో పాడతాడు

సీత - కనపడవేం బాబూ!

చిట్టి - అయ్యో మనకగపడవులే ఆడికే ఆగపడ్తై సరేవిను (సౌండుబాక్సు చూపి) ఇదేంటో తెలుసా యిదే సౌండు బాక్సంటే దీంట్లో ఒకపురాదుంటది అనూ పెట్టి ఆడిస పాడవాలి.

సీత - పాడవటం ఎందుకు బాబూ!

చిట్టి - ఆడు లేవటానికిలే ఆ దెబ్బ ఆడు లేచి కంఠంయిప్పి ఒక పాడటం పాడతాడు కమలాంబా ఆపినా ఆగడనుకో (చేతులు సీత బుజములమీద వేస్తాడు)

సీత - (చేతులు తీసివేసి బిడియంతో వక ప్రక్కకు పోవును)

చిట్టి - పిచ్చిపిల్లా! పిచ్చిపిల్లా! నీకేం తెలవదనుకుంటానే అసలే గొడవా తెలవదా? (చేయి వళ్లో వేస్తాడు)

సీత - చాల్లే ఇక కట్టిపెట్టు దూరంగావుండి మాట్లాడు పెండ్లి కావలసిన పిల్లను.

చిట్టి - ఇదిగో, ఇదిగో, ఏమన్నా ఏమన్నా! పెళ్లికాదని భయమా! అయినా వక ఎధవ చేసుకునేదేంటి అంతవరకూ వస్తే ఆకొమ్ము నేనే కాస్త (తలవంచుతాడు)

సీత - (రెండో వైపుకు వెల్తుంది)

చిట్టి - సీతారత్నమా! సీతారత్నమా! మాటంటె తప్పేటోణ్ని కాదు అన్నానేంటో అన్నా! పమాణపూర్తిగా నిన్నే చేసు

కుంటూ యీభూలోకం సాచ్చిగా నిన్నే చేస్కుంటూ (మోకరిల్లును)

సీత – ఛీ, పశువా! (గట్టిగా చెంపమీదకొట్టి, నీకంటే గొడ్లు నయం నీ ముఖం చూచినా పాపం.

చిట్టి – (దవడ ఒక చేతితో సవరించుకొంటూ) ఏంటెంటి యీ మోటసరసం ఇంతగట్టిగా కొట్టుకుంటా రేంటెక్కడన్నా.

సీత – మనిషివా! నీకు నావంటి అప్పచెల్లెల్లు లేరు.

చిట్టి – (కోరచూపు చూస్తాడు)

సీత – ఏమిటా) ఇట్టా చూస్తావ్ నిన్నే రా! (బుగ్గమీదపొడుచు)

చిట్టి – ఇదిగో మాటలు మిగులుతున్నావు ఒరే గిరే అంటే బాగుండదు, ఏమనుకున్నావో.

సీత – మరేమనాలిరా నిన్ను.

చిట్టి – అదిగో, అదిగో, అదేవొద్దన్నా! నువ్వు చేసుకోపోతే చేసుకోపోయావుగాని ఒరే, గిరే, అంటావేంటి

సీత – ఏమిటా) నిన్ను చేసుకొనేది.

చిట్టి – అయినా దాందేమున్నదిలే! కమలాంబా! నువ్వనా వొచ్చు, నేపడావచ్చు, సంసారమయ్యో ఇవ్వాళేదో మన విషయం తేలిపోవాలి (వెంబడిస్తాడు)

సీత – (అటూ ఇటూ తప్పించుకొంటూ దిండ్లువగైరాలు విసురుతూ వుంటుంది)

రంగన్న – (లోనుండి) బాబూ! బాబూ!

చిట్టి - ఎవ్వడో శా మ పుర్రె యున్నాడు శానా పఃమీదవున్నాను.

రంగన్న - నేను బాబూ! రంగడిని తలుపుతీయ్యండి

చిట్టి - (ఉలికిపడి) ఒరేయి రంగడూ నువ్వు చిగిరెళ్లు తెచ్చావా ఉండు వస్తున్నా.

సీత - అయ్యో అయ్యో (ఏడ్చును)

చిట్టి - వుండో అసలు నేనేమన్నా అనానా! ఘాంకే ఏడుస్తా వెందుకే పిచ్చిముండా (బరిమిలాడును)

సీత - (బిగ్గరగా) అయ్యో అయ్యో!

రంగన్న - (తలుపు గట్టిగా కొట్టుచు) చిట్టిబాబూ చిట్టిబాబూ తలుపుతియ్యండి!

చిట్టి - ఆఁ తలుపా తీస్తున్నా ఒరే రంగడూ తొందరపడతా వేమో ఆలోచించి తొందరపడు అసలేమీ లేదు

రంగన్న - (లోనుండే) వేణుబాబూ వేణుబాబూ

వేణు - (లోనుండే దూరంగా) ఏం రంగడూ ఏమిటి వస్తున్నా

రంగన్న - (లోనుండే) ఒకసారి తొందరగా రండి బాబూ

వేణు - (లోనుండే) ఏమిటి రంగన్నా యీగందరగోళం చిట్టి తలుపుతియ్య

చిట్టి - ఎవరూ వేణుగోపాళం నువ్వా నువ్వా వచ్చావా సరే తీస్తున్నా గోపాళమోయ్ నీవుకూడా తొందరపడతా వేమో ఏమీ లేదు అసలు నువ్వు ముందుండి ఆడిని ఎనకాల పెట్టు ఇదుగో తీస్తున్నా (తలుపు తీయుగా ఇద్దరూ లోపలకు వస్తారు) రా వేణుగోపాళం ఏం మళ్ళావచ్చావు రా కూర్చో

సీత - అయ్యో (ఏడుస్తూ తండ్రిదగ్గరకు వెళుతుంది)

వేణు — అరే ఎందుకూ ఏడుస్తుంది

చిట్టి - పాపం, పుణ్యం, భగవంతుడికి తెలవాలి పొక్కలో నొ. ప్పంట, ఒరే రంగడూ నువ్విట్టా ఎల్లావో లేదో సొరపడే మందిపిచ్చుకోరా) పిచ్చిదవా

వేణు - అసలేమిటి రంగా

చిట్టి — ఏం లేదు లే

వేణు - చా వ్రాయకో ఏం రంగా

రంగన్న - ఏముంది బాబూ సిగరెట్లు పెట్టుకుందామని నన్ను బజారు పంపించాడు తిరిగి వచ్చేటప్పటికల్లా తలుపులు వేసున్నై ఎంతసేపుకొట్టినా తీయడు ఇ తలా మిమ్మల్ని పిల్చా

వేణు - (చిట్టివంక కోపంగా చూస్తాడు)

చిట్టి - ఏంటి వేణుగోపాళం అట్టా సూస్తావు అసలే బాలేదంటె

వేణు - ఏం సీతా, ఏం జరిగింది.

సీత - (ఏడుస్తూ) మా అయ్య బజారుకెళ్లాడు. నేను వరండాలో కూర్చున్నాను. ఎవరో చూస్తున్నారు. లోపలకు రమ్మన్నాడు ఎంతో పెద్దమనిషిలాగా.

చిట్టి - ఇందులో తప్పేమున్నా వున్నదా ?

వేణు - నువ్వూరుకోవోయ్...... అసలెవరన్నా చూచారా సీతా,

సీత - అబ్బే, ఎవరూ లేందే అక్కడ

చిట్టి - ఏంటి, ఎవరూ లేరు. అమ్మో అమ్మో ఈ పోట్టోడు ఎంతమోసాడు సిన్న ముప్పానలా కళ్ళజోడు పెట్టుకొని, ఎందుకూ అబద్ధమాడతావు అట్టా.

వేణు - (చిట్టివంక చూస్తూ...తరువాత సీతతో) ఆఁ, తరువాత ఏంజరిగింది సీతా,

సీత - లోపలకొచ్చింతరువాత చేయిపట్టుకొని ఏమిటో నిన్నే పెళ్ళి చేసుకుంటా; ఆకాశం సాక్షిగా, భూదేవి సాచ్చిగా అంటున్నాడు.

చిట్టి - (నాలుక కరచుకుంటాడు)

రంగన్న - (కోపంగా) పిలను యింట్లో పెట్టి వెళితే! యింతపని చేస్తావా! ఇన్నేళ్ళనుండి యీ యింట్లో పనిచేస్తున్నాంగాని యిట్టా ఎప్పుడూ జరగలా! అయినా బాబుసాలు ఎక్కడికిపోతది ఏళ్ళురాగానే సరా! కుక్కకూ వచ్చినై సికూ వచ్చినై.

చిట్టి - (తెల్లమొఖం వేస్తాడు)

వేణు - తొందరపడకు రంగా! నేను మందలిస్తాను. అమ్మాయిని తీసుకుని ఇంటికి వెళ్ళు యీ సంగతి ఎవ్వరితో చెప్పకు. ఆఖరకు రాజారాంగారితో కూడా అనొద్దు!

రంగన్న - అట్టాగే బాబూ! రా! అమ్మాయ్ (వెళ్ళిపోతారు.)

వేణు - ఎందుకురా! నీ బ్రతుకు మండా! నిష్కళంకమైన వంశములో, శకునిపక్షిలాగా చేరావు.

చిట్టి - (కోరచూపు చూస్తాడు)

వేణు - అలా చూస్తావేరా! రాస్కెల్, చావరాదూ ఏ గోతులోనైనా పడి. (వెళ్ళిపోతూ తిరిగి చూస్తే గా చిట్టి తీవ్రంగా చూస్తూవుంటాడు.) ఏం అట్లా చూస్తావు

చిట్టి - ఇసారపడతన్నా లే! (తల చేతితో పట్టుకుంటాడు)

వేణు - ఏడువుకూర్చుని. (వెళ్ళిపోతాడు.)

చిట్టి - (తలఎత్తి రెండడుగులు వేసి) ఒరేయ్! వేణుగా! యిన్ని తిట్టావురా. సరే కాచుకో ఏంతిట్టావురా! ఏంతిట్టావురా! ఆడదాని మాటలు నమ్మి నువ్వుండికూడా, ఆ రంగడిగాడితో నామీద వ్రాయిస్తావా, నన్ను తిట్టిస్తావా, ఒరేయ్! నాకు తెలుసురా! నీకడుపుమంట మాట మాటకే మాయింటికిరావట, మంచిది కాదురా అన్యాయన్నాననేగా అసలు నువ్వెవడవెహ మాయింటికిరావటానికి మూకలపోదువా గోత్రపోదువా!...ఒరేయ్ నీవాలకమంతా నేనొక కంట కనిపెడతున్నా లేరా!...నువ్వు మాట్లాడితే మాయింటికి రావటమేమిటో! మాఅమ్మాయి సంగతి అడగటం దేనికో నీ యవ్వారమంతా, రేపు మాబావయ్య దగ్గరికెళ్లి తేలుస్తా అసలు రేపీపాటికి నువ్వు గయామారేరో (చేతులు పైకెగ తీసి) ఒరేయ్ అసలు మీరిప్పుడు రండిరా! యిప్పుడే తేల్చేస్తా (చేతులు క్రిందకులాగి) అయినా నేతొందరపడటమెందుకు లే మాబావయ్య దగ్గరకెళ్లి...ఆయనతో... ఊఁ!... అని పించుకొని, వచ్చి మీసంగతి కనుక్కుంటా (విసుగుగా వెళ్ళిపోవును)

( తెర జారును )

## చతుర్థరంగం

4 వ దృశ్యం. స్థలం : మద్రాస్‌లో కమల్ రూమ్.

(2 కుర్చీలు. 1 పడక కుర్చీ. 1 డ్రాయరు. గోడలకు అద్దమైన పటములు చేతితో వ్రాసినవి)

కమల్ - (కుర్చోని లెటర్సు వ్రాసుకుంటూ వుంటాడు)

(చిట్టి ప్రవేసించును)

చిట్టి - (ప్రవేసించి కమల్ కుమారుని చూచి తిరిగి తెరలోకి చూచి) యిక నువెళ్ళయ్యా! వున్నాడులే... యిప్పటికి దొరికావు బాబూ!

కమల్ - (తలెత్తి చిట్టిని చూచి) అరి పిడుగా!

చిట్టి - పిడుగో, పాడుగో తిరిగి తిరిగి కాళ్ళుకుంటివాళ్లై పోయినై ఎంతమంది నడిగినా, నీ జాడతూ పొంతూ చెప్పరయ్యే! ఏదిరా, గతీ, అంటూ యీధీధీతిరుగుతూంటే, ఆయనెవరో కనపడి పుణ్యం కట్టుకున్నాడిప్పటికి.

కమల్ - అసలేంపనిమీద వచ్చావు, ఏమిటి కథ.

చిట్టి - పనిమీదే వచ్చా (తలవ్రాపుచు) తొందరపడ్తావేం! చెప్తాగా వుండు.

కమల్ - సర్లే! మాఅమ్మగారి సంగతెలావుందో, మీకేమన్నా తెలిసిందా!

చిట్టి - ఏమో! నాకేం తెలుస్తుందాగొడవ! ఏమిటసలావిడ గారికి.

కమల్ - నీమొఖంలే! జ్వరం వస్తోందని లెటర్రాసాను. మా మోహన్.

చిట్టి - అరి దేవుడా! లెటరంటే గుర్తొచ్చింది. యిదిగో నీ లెటరు. మాబుల్లి నీకురాసి పోస్టుగో వేసునుంది (చేతి కిచ్చును)

కమల్ - యింకేం, అది చేత్తోపట్టుకొని యిక్కడ వాలావన్న మాట.

చిట్టి - లేకపోతే ఎప్పుడొచ్చి నీదగ్గరపడ్డావమా అని, కొట్టుకుంటూ యడ్రస్ చెప్పమంటే సెప్పించనునున్నా!

కమల్ - (లెటర్ చదువుతూ వుంటాడు)

చిట్టి - ఏం రాసిందేమిటీ

కమల్ - వెళ్లిన పనిలో విజయం పొందేవరకు తిరిగి రావద్దని

చిట్టి - (తలవూపుచూ) రావద్దనే, రాయించాడూ!

కమల్ - (ఆలోచనగా) అమ్మ విషయం వ్రాయలేదే!

చిట్టి - ఏంటాలోచిస్తున్నావు బావయ్యా!

కమల్ - అబ్బే ఏం లేదోయ్! మా అమ్మగారికి ఉపచారం చేయడానికి, మీా అమ్మాయిని వెళ్ళమని జాబురాద్దామా అని.

చిట్టి - నువ్వురాస్తే మాత్రం, ఎల్లనీయొద్దూ!

కమల్ - అదీ నిజమే! ముసలాయ్న దాన్నివదలి వుండలేరు పాపం.

చిట్టి – ఆఁ! ముసలాయనో. ముసలాయనో అంటావు నువ్వు. ముసలాయన నొదిలినా, పడుసాయన నొదలొద్దు...

కమల్ – (ఆశ్చర్యపడి) పడుచాయ నెవరోయ్'...

చిట్టి – ఎవరా! ఎంగవే టే! తామా బొంగరంలేసి వెధవొక డున్నాడులే. పొద్దత్తమానం ఆడింటానో మాంటానో దద్దరిల్లిపోవాల్సిందనుకో.

కమల్ – (తీవ్రంగా) ఎవరోయ్!

చిట్టి – యింకెవరూ! ఆడే! ఏణుగోపాళంగాడు!

కమల్ – ఓహో! అతనా, వేణు! బాల్యమిత్రుడు కాడటోయ్ అందుకని

చిట్టి – అదిగో అనే తెచ్చింది కతకాళ్ళొ ముంతకు చెవులూనూ...శీటికిమాటి కింటికొచ్చి శిందుల్తొ యిందులు మెక్కడానికీ దెవడంట. కులపోడా గోత్రపోడా! ఆవని తగదియ్యాయన్నానః నానాకూతలుకూసి యీపు చిట్లకొట్టి రంగడి సీతమొఖాన్న వుమ్మేయిస్తాడూ! నన్నే యింత చేసినాడు నిన్నెంతచేస్తాడో. నీవే తెల్సుకోవాలిక. అసలు మాబుల్లికి సద్దుంటే యీగోడవెందుకొస్తుందట యిదిగో బావయ్యా! చూస్తుపూరుకుంటే మేస్తాపోతుందిక, ఆయన్ని నీకెందుకూ. నువ్వు ఊఁ! అను ఆడంతు నేతేలుస్తా.. ఆడితస్సాదియ్యా ఏంగుసగుసా! ఏంకిసకిసా! నూరిపోస్తున్నాడు...అసలీదెవడంట మనింటికి రావటానికి

కమల్ – (చిట్టినిచూచి నవ్వుచూ) ఖచ్చితమైన పిచ్చివాడవోయి చిట్టి!

చిట్టి - నేనా ! నువ్వా ! ఆ గుడ్డినమ్మకంలో వుండబట్టే బొమ్మలాడిత్తున్నాడందర్నీ, పాడుమాటలు సెప్పగూడదు గాని. ఎదురొచ్చినోడల్లా నన్ను ఆపటం, ఏరా! చిట్టి మీ బావయ్య యాడా, ఆడా. అని అడగటం తలకొట్టేసినట్టుంటోదనుకో, యిన్నేందుకూ. యీ నమ్మకంతో ఇంకా నాలుగురోజు లిట్టాగే సాగితే పూరా పుడకతో పిట్టలు రెండూ బుర్రు నెగిరి చక్కాపోతై—

కమల్ - (బిగ్గరగా వెర్రికేకలా) చిట్టీ! (చేతిలోవున్న పుస్తకముతో చిట్టిని కొడ్తాడు) . . . బైటచూడు సుడిగాలి పిడుగుల్తో జడివాన సాగినట్లుంది?

చిట్టి - (తెరలోకి చూచి) గాలీ లేదూ వానా లేదు.

(టెలిగ్రాం బోయ్ ప్రవేశం)

టె. బో - టెలిగ్రాం సార్,

కమల్ - (సంతకం చేసి టెలిగ్రాం తీసుకొని చదివి విచారంతో తలవంచును)

టె. బో - (వెళ్ళిపోవును)

చిట్టి - (మెల్లన ప్రక్కకువచ్చి) ఏంటది బావయ్యా,

కమల్ - (వెర్రిచూపులతో చిట్టివైపుచూచి తలవాల్చి) చీకటి.

చిట్టి - కంగారుపడక! అసలేంటదీ, సెప్పవు.

కమల్ - పద వెళ్ళిపోదాం. మా అమ్మకు చాలా ప్రమాదంగా వుందనీ మోహన్ టెలిగ్రాం యిచ్చాడు.

చిట్టి - మరి మా వూళ్ళో దిగవేంటే,

కమల్ - (చిట్టివంక నిలువు చూపులతో) అవును అల్లానే చేద్దాం, మోహన్‌కు లెటర్ కూడా వ్రాస్తాను.

(తెర జారును)

## పంచమరంగం

5 వ దృశ్యము. స్థలం రాజవీధి

(ఒకవైపునుంచి పెట్టె బెడ్డింగు ఎత్తుకొని చిట్టి వెనక కమల్, మరొకవైపునుండి రాజారాం ప్రవేశింతురు)

చిట్టి - (లోనికి చూస్తూ) బావయ్యోయ్ అదుగో తాతయ్యొస్తున్నాడు (కమల్ వెనుకకు పోతాడు)

కమల్ - నమస్కారం తాతయ్యా,

రాజా - పట్నంనుంచేనా బాబూ, ఉత్తరం వ్రాస్తే స్టేషనుకు బండే పంపేవాడినే, (చిట్టిని చూచి) నువ్వెక్కడకు పోయావుగా. చిట్టి, చెప్పకుండా.

కమల్ - పట్నం వచ్చాడు లెండి,

రాజా - ఊం, సరే, యింటికి పదండి నాయనా, నేవెళ్లి అమ్మాయిని తీసుకువస్తాను వేణుకు జ్వరం వస్తోంది పాపం.

కమల్ _ ఊంహూం అల్లాగా, ఎన్నిరోజులున్నుండీ.

రాజా - ఓ. వారం రోజులున్నుంచీ

చిట్టి - అందుకని బుల్లి మాట్టానికెళ్లింనా, తాతయ్యా.

రాజా - ఊఁ యింటికి పదండి బాబూ, నే పోయొస్తా.

చిట్టి - (కమల్‌తో నెమ్మదిగా) నే చెప్పలా.

కమల్ - (ఆలోచనగా) నే వెళ్ళి వస్తాలెండి అత్తెన్ని మూంచి నట్లుకూడా వుంటుంది.

రాజా - నిజమే, వెళ్ళిరా నాయనా, మువ్వింటికి పదరా చిట్టి.

(నిష్క్రమిస్తారు)

6 వ. దృశ్యం. తెర ఎత్తగా స్థలం : వేణు యిల్లు.

వేణు పుస్తకం చదువుచుండగా సరళ విచారంగా ప్రక్కన కూర్చుని యుండును. బల్లపై బత్తాయిలు చాకు మందుసీసా. గ్లాసులు వుండును.

సరళ : అమగో నద్దన్న పని చేస్తుంటావ్.

వేణు - ఏమిటి సరళా . .

సరళ - చదవొద్దు బాబూ అంటే మానవేం ?

వేణు - పరవాలేదులే సరళా ! కొంచం తగ్గిందివాళ జ్వరం, చూడూ ఆ ముసలితండ్రికి ఎంత ప్రీతో డోగాన్ని చేసుకో బిడ్డా. నాజీవితం చరమసంధ్యలలో మసుగుపడకముందే మీ దాంపత్యత్యానురాగ ఫలాన్ని, మణుమణ్ణెత్తుకు ముద్దాడి ఆనందిస్తా ఆ తర్వాతనే, గుండెలపై చెయ్యివేసుకొని శాశ్వత విశ్రాంతిని తీసుకుంటా అని ఎంత బ్రతిమాలు కున్నా వినియం వింటున్నాడేమో చూచావూ, కాని, నిజంగా టెన్నిసన్,

సరళ — ఏమిటా పురాణం వేణూ, యీ జ్వరమేమిటీ యీ వెఱ్ఱిదోరణేమిటి! యిలాగైతే నే వెళ్ళిపోతానబ్బాయ్! చెపుతున్నాను —

వేణు — (చిరునవ్వుతో) కాదు సరళా! కూర్చో చెబుతా! ముడుతలుపడిన ముసలివాళ్ళ హృదయములో మృదుమధుర ప్రేమ. మూలుగుతూంటుంది కాబోలు.

సరళ — ఆ పుస్తకములా పారవేసి, యీ మందు త్రాగు బాబూ! లేకపోతే వెళ్ళిపోతాను. (లేచును)

వేణు — వెళ్ళిపోతావా! సరళా! అప్పుడే వెళ్ళకేం చేస్తావ్. అడుగు నడవనీక అల్లారుముద్దుగా అన్నా. సరళా! అంటూ ప్రేమించి పెంచుకున్న, అరనిమిషముకూడా నిన్నువిడిచి వుండ లేని, నిష్కాపట్య, నిరాడంబర హృదయమూర్తి నీ తాత గారికంటె నే నధికుడనని ఉంటావా నాదగ్గర.

సరళ — (బుజ్జగింపుగ) ఊర్కో — వేణూ, ఉపన్యాసాలికిదేనా సమయం. జ్వరం తగ్గిన తర్వాత మాట్లాడుకోకూడదు. పిచ్చివాడవుగాని, నీకుమాత్రం ప్రేమించే వాళ్ళు లేక పోవడమే

వేణు — ఎవరున్నారు సరళా యీవిధంగా ఒళ్ళంతా కళ్ళుచేసుకుని కంటికి రెప్పలా, కాపాడుతున్న తల్లితప్ప...పసితనంలోనే తండ్రి పరలోకంచేరాడుకదా! కష్ట బాధుల కడగండ్లెవరు భరిస్తారు సరళా!

సరళ — ఎవ్వరూ భరించనక్కర్లేదు. దైవమే భరిస్తాడు.

వేణు - అస్పృష్ట దైవమెలా భరిస్తాడు. సరళా! కష్టసుఖాలు, దుఃఖోపశమనాలు పంచుకోవటానికి ఒక జీవితనౌకా. గుండెను చీల్చియిచ్చే ఒక సుస్నేహ అవసరంలేదా! సర్వం ప్రేమమయమై పోతుంది. ప్రేమచేతనే ప్రపంచం సృష్టింపబడినప్పుడు మానవ హృదయాలు మాత్రం ప్రేమను పంచుకోవటానికక్కర్లేదా, తేనె పెద్దులలోనుండి మధువు స్రవిస్తుంటేనే తేనెటీగలా చ్చాయను ఇస్తేది. అల్లాగే ఒక ఆశ ప్రేమ చే ఒకవ్యక్తి ప్రతిమాపూర్వకం వుంటేనే కాని జీవితాశ, జీవిత మాధుర్యమూ, జీవితజ్యోతి హృదయంలో అంకితంకాదు. అటువంటి ఆశ నాకేమైనా వుందా సరళా!

సరళ - అబ్బ! వేణూ నీ హృదయం ఎంత అగాధం.

కమల్ - (ప్రవేశించి చూచి ఆగుతాడు)

సరళ - ప్రేమమయమైన నీహృదయాన్ని నేను ప్రేమిస్తున్నాను నిన్ను నా హృదయసామ్రాజ్యంలో ఒక పవిత్రప్రేమ జ్యోతిగా భావించుకొంటున్నాను. నీవు నా కాత్మీయుడవు. నిన్ను నేను ప్రేమిస్తున్నాను వేణూ!

వేణు - నిజం!.. నిజంగా నీవు నన్ను ప్రేమిస్తున్నావా సరళా!

సరళ - అది నాకర్తవ్యం! ముమ్మాటికి ప్రేమిస్తాను యింక నైనా నందు తొలిగిపో! దైవస్వరూపమైన, ప్రేమతత్వార్థాన్ని తమ తమ హృదయానుకూలంగా తుచ్ఛమైన కామన్నే ప్రేమంటూ మోసగించే కుచ్ఛితులను ప్రేమించ

టంకంతో నీలాంటి పవిత్ర హృదయులను ప్రేమించటమే భావి భాగ్యోదయానికి పండువెన్నెల వేణూ! ... మందు తాగవూ!

వేణు - తప్పకుండా, సరళా! (తాగుతానేదీ (పుస్తకం అలా పారవేసి చేయిచాస్తాడు)

సరళ - యిదుగో వేణూ! యిదే నీ స్వస్థౌషధి. ఈరోజుతో నీకు పూర్తిగా తగ్గిపోతుంది. తన చేతితోనే మందు త్రాగించును.)

కమల్ - (మూడి (గుడ్డిరి) చేసి ముఖం చిల్లింపున వెనక్కుతిరిగి) ఆహది (పోవును)

సరళ - బాగా కలానా చిక్కేటంతవరకూ ఏం చదవకూడదు. అతిగా మాట్లాడకూడదు. యిది ప్రేమశాసనం వేణూ! వెళ్ళిపస్తాను ఏం.

వేణు - మళ్ళీ యెప్పుడు రావటం సరళా!

సరళ - నువ్వింకావాలి మాయింటికి పూర్తిగా విశ్రాంతి తీసుకుంటే రాగలుగుతావు. వెళ్లానువేణూ! (తిరిగి చూస్తూ నిష్క్రమించును.)

( తెర జారును )

7 వ దృశ్యం స్థలం రాజవీధి

(ఒకవైపునుండి మతివిభ్రమణంతో చీకటి గోడప్రాంతగా కమల్. మరొక వైపునుండి పిచ్చివాడు పాటతో ప్రవేశం.)

పిచ్చివాడు - పాట:- నమ్మకురా — నమ్మకురా
వనితాజనముకు — నమ్మకురా! ॥నమ్మ॥

మాయమాటలను - మమతనుగొలిపి
మరుగుచేష్టలను - సాగించెదరూ ॥నమ్మ॥
కామినిలో - సంసారసాగరమూ
గడుపగలేవూ - మునిగిపో యెదవు
నావికుడే నిను - మోసగించురా ॥నమ్మ॥

(కమల్‌కుమార్ దగ్గరకు వచ్చి చూచి వెకిలినవ్వు నవ్వును)

కమల్ - (వెర్రిగా చూస్తూ నిస్పృహగా నిలుచుండును)

పిచ్చివాడు - (కమల్ ముఖంలో ముఖంపెట్టి వెకిలినవ్వుతో) యితడొక వెర్రివాడు! (తిరిగిచూచి) యితడూ నామాదిరిగానే ఆడదాని గారడీలో, మోజుదాని మోసంలో, తిక్కెక్కిన పిచ్చోడు (చూచి) అవును అంతే...

కమల్ - (వెర్రిచూపుల దిగాల్పడి చూచుచుండును.)

పిచ్చివాడు - యికముందు మాత్రం ఎప్పుడూ నమ్మకాడదాన్ని నవయుగనారీ పిశాచాలు, యిలాగే శవాన్ని చేసి సవాలు కొడతాయ్! తెలుసుకున్నావా! నమ్మక. ఆడదాన్ని మాత్రం నమ్మక, నాగతిచూడు (ఏడ్చును) ఎంతో ప్రేమించాను. ఏడు సంవత్సరాలీడూజోడుగా, సంసారం గడిపాను. చేసుకున్న భార్య ముత్యాలవంటి ముగ్గురు పిల్లలు ముక్కుపచ్చలారని పసిపాపలు. పండంటి కాపురం! ఏమైతేదానికేం! కామోద్రేకంలో కళ్ళుపొరలేసి పోయినై అప్పుడప్పుడూ బస్తీలకెక్కి గస్తీలు తిరుగొచ్చేది. స్వాతంత్రమంటూ, పాపిష్టిది, చివరికి కన్నబిడ్డల్ని కూడా వదిలివేసి, పరాయి

మగాడికోసం పరాకై పోయింది నీచురాలు... ఆపిల్లలు...
అమ్మా.. అమ్మా అంటూ (ఏడ్చును)

కమల్ – (నేత్రములాపుడు కండ్లనీరు కార్చును)

పిచ్చివాడు – (ప్రపంచ హాలోనికి వచ్చి) ఓ అమాయక పురుషు
ల్లారా! ఆడదాన్ని నమ్మకండి! నమ్మకండి బాబూ! అది
చీడపురుగు మగవాడి జీవితాన్ని నాకేస్తుంది. అది మహా
మాంత్రి మగవాడి వంటి రక్తాన్ని పీల్చిపిప్పిని చేసేస్తుంది.
అది మహాశక్తి అది ఎప్పటికైనా! మగవాడి సమాంతంగా
మింగేస్తుంది... అది పక్కలో బల్లెం, కన్నీరు మునకుండా
డొక్కలో పొడుస్తుంది. నమ్మకండి బాబూ నమ్మకండి.

పాట:– నమ్మకురా – నమ్మకురా, వనితాజనమును
నమ్మకురా "నమ్మ" (పాడుతూ వెళ్ళిపోవును)

కమల్ – (పిచ్చివాడు పోయిననై పేరూసుగా మతిభ్రాంతిమున)
హృదయసామ్రాజ్యం, ప్రేమసీమ. ప్రణయరాణి, ప్రతి
ధ్వనిస్తోంది, ప్రణయభిక్షు చిచ్చురగిల్చింది. అనురాగా
మృతాస్వాదనకుమారు హాలాహాలాస్వాదన, మంత్రపియ
మునకుమారు, మారణమంత్రం ప్రేమమూర్తికిమారు
భీకరమూర్తి సందర్శనం. అగాధం, అజ్ఞాతం, అయోమ
యాంధకారా బంధురం. భయంకరం స్త్రీహృదయం, కాల
నీలిమబ్బులో విలయాకాశము, భీగోళాకపాతముకూడ
విజృంభించుచు కాబోలు. యిదికాళరాత్రి కాదు. భయద
రాత్రి మాతృసందర్శనమునకు మారు. మహాంకాళి మాతృ
సందర్శనము తల్లియడల అపచారము. మృత్యుశయ్యపై

తల్లి మూల్గుతుంది బిడ్డా, బిడ్డా అని అలమటించిపోతోంది. అబ్బా భయోద్రేకం! వజ్రఘాతం. మాతాజ్ఞానాస్కృతాపచార వహ్నిజ్వాల, ఘోరం ద్రోహం!... మహాపాపం! అమ్మా! అమ్మా! (నిష్క్రమించును)

## షష్ఠము రంగము

8 వ దృశ్యము.    స్థలం : రాజారాం ఇల్లు.

(డ్రాయరుపై కమల్ కుమార్ ఫొటో దాని ఎదురుగా కుర్చీలో కూర్చొని సరళ విచారంతో)

(ఒక వైపు నుండి చిట్టెమ్మ రొకవైపునుండి రాజారాం విచారంతో ప్రవేశించి సరళకిరుప్రక్కల కూర్చొంటారు)

రాజారాం - సరిగ్గా ఇవ్వాళ్టికి మూడు మాసాలు. ఎక్కడికి వెళ్ళాడో ఏంచేస్తున్నాడో, అసలెందుకు వెళ్ళాడో కూడా తెలియకుండా వుంది...

చిట్టి - వాళ్ళమ్మ పచ్చిపోయిందని మతిచెడిపోయిందేమో,

రాజా - (ఆలోచనగా) అయితే అదీ నిజమేకావచ్చు. అయినా పట్నంనుంచి, ఏకాఏకిని మనవూరికే వచ్చినవాడు, మనకు తెలియకుండానే వెళ్ళిపోవటమేమిటంట.

చిట్టి - తల్లిప్రేమ నీకు తెలీదులే తాతయ్యా,

సరళ - నేను ఇంటికివస్తే నాకు కనపడకుండా ఎందుకు వెళ్ళారు తాతయ్యా,...

చిట్టి - అసలూళ్ళోకొచ్చింతర్వాత నీకు కనుపడకుండా, ఎందుకెళ్ళాడు.

మోహన్ - (ప్రవేశించి)

సరళ - (చివాలున్న లేచి గబగబా వెళ్ళి) ఏం అన్నయ్యా, అంతే ఐనా తెల్సిందా.

మోహన్ - లేదమ్మా. చివరికి బంధువులు కాని స్నేహితులు కాని వాడిని చూచినట్లు కనుపించదు.

సరళ- (కంటనీరు కార్చుచు తాతగారి దగ్గరకి వెళ్ళుచు) అసలు...

రాజా - కనుక్కొంటున్నా, మోహన్, ఏ కారణం చేత వెళ్ళాడో.

మోహన్ - నాకూ అదే అనుమానంగా వుంది తాతయ్యా, వాడు ఇంటికి వచ్చేటప్పటికే, అమ్మ చనిపోయింది. అలస్యంగా వచ్చాడన్న విచారంలో దేశంలో కొంచెం చింతపడ్డాను దాని మీద ఏమిటో అర్థంగాని ఆవేశంలో (విచారంగా తల్లి శవాన్ని కూడా వదిలి వెళ్ళిపోయాడు. ఆ తరువాత మీరు వచ్చారు ఏదైనా వైరి అనుమానంలో వెళ్ళిపోయాడేమోనని నా అభిప్రాయం.

(రంగన్న ప్రవేశించి ఒకప్రక్కగా నిలవబడతాడు)

సరళ - (ఆప్యాయ విచారాలతో) అనుమానమా, దేనికనుమానం ఎవరిమీదన్నయ్యా,

చిట్టి - అనుమానం కలిగితే కలగొచ్చులే. ఎవరిమీదైనా అనుమానపడే వుండొచ్చు. అంతేలే (సరళతో) ఏమో, నీమీదేనేమో,

రాజారాం - నోరుమ్మయ్యరా, ఎధవ, పిచ్చిపిచ్చిగా వాక్కు. ఫో అవతలికి

మోహన్ - అప్పుడున్న యీ కొర గొడవలేనైనా, యీవిధంగా
జరిగే అవకాశం కలుగదు అందుకే ఏమైవుంటుందా అని)

సరళ - (ఏడ్చుచు) అయితే నాకూ దనే, అనుమానం...
ఎందుకూ. నేనేం చేశానని

మోహన్ - వెర్రితల్లి, విచారపడక, నే చెప్తున్నాను గా, ఆలో
చన లేని అనుమానం తో వెళ్ళివుంటాడు, దానికోసం
నువ్వలా గుండె పగుల గొట్టుకుంటే ఎలాఅమ్మా నీబుద్ధి
మాకు తెలియందా, ..

సరళ - అయినా అంత తేలిగ్గా అనుమానపడే మనిషి గారు...
ఏదో, పెద్ద కారణమే వుండాలి. అంత పెద్ద కారణం నాలో
ఏముందో నా బ్రతుకే అందుకు ఆధారమేమో,

చిట్టి - ఏమో ఎవరన్నా, ఏమన్నా, చెప్పారేమో, ఏ
పుట్టలో ఏ పాముందో ఎలా తెలుస్తుంది.

రాజా - ఎవరేం చెప్తార్రా, అయినా, మనలో నుకకీ
పొరుపులు పెట్టాలన్న అగత్యం ఏవరకీ... మనమెవరికేం
కీడు చేశామనీ

చిట్టి - నీకు తెలవదు తాతయ్యా ఇంటి దొంగనీశ్వరుడైనా
పట్టలేడు (రంగడివంక చూచి పళ్ళు కొరుక్కుంటు)

రాజారాం - వాడికేంతక చూస్తావేమిట్రా! వాడేమన్నా చెప్పా
డేమోననా ఓరివాజమ్మా, మిన్ను విరిగి మీదపడినా ఒకరి
విషయం ఒకరికి చెప్పడు. వాళ్ళ తాతలనాటి నుంచీ,
మనింట నౌకరీ చేస్తున్నాడు. అసలు నువ్వేమన్నా
వాగేడ్చావేమో చెప్పు.

చిట్టి – అప్పుడ్నే ఎర్రోడిపెళ్ళాం వాడకల్లా వదినంట అట్టాగుంది. యింతకూ, మీాయింట్లో వుండననేగా నౌకరోడి దగ్గర్నుంచి సులాకనయ్యాను. పోతానంటే పోనీకు. పోతేనే నాంచిది ఎందుకొచ్చిందీ రభసాతా (లేచి) పోతాగానీ అసలు గుట్టాయన్నలోనే వుంటే, ఆడుశెప్పాడీడుచెప్పాడ నాడిపోసుకోటం కూడా తప్పే

మోహన్ – (అప్యాయంగా) ఏమిటా ఆసలుగుట్టు చిట్టీ

చిట్టి – నాకెందుకొచ్చిన గొడవలేబాబూ. మీాతిప్పలు మీారు పడండి. నేనేదన్నా! కుతికట్టుకుంటారు.

రాజా – తెల్సిందేదో చెప్పేస్వె నాకెందుకంటె ఎట్లా ప్రాణాలుపోతుంటే.

చిట్టి – నువ్వడగావుగాబట్టి సెపుతాన్నా, బావయ్యా బలే పెద్ద మణిసనుకున్నా, కొత్తలో...పట్టంఎల్తె బట్టబయలైందా గుట్టుకాస్తా.

రాజా – త్వరగా చెప్పిచావరా! అదేమిటో...

చిట్టి – శెప్పట లేదేంటే. మొన్న నేను పట్టంఎల్లతే అప్పుడే కాఫీ కోసం బజారు వంపాడనన్ను...దారిలో పోలీసోళ్ళకు మనకి చావాడరిగింది అదికూడా శెప్పమన్నారా!

మోహన్ – అదంతా దేనికిలే, అసలుసంగతేమిటో చెప్పు.

చిట్టి – పోనీ, అక్కడకక్కడా శెప్పనా!

రాజా – పళ్ళూడగొట్టు ముందు నాడ్డైను.

చిట్టి - సరేలే ఎల్లి తిరిగొచ్చేసరికి, కళ్ళు జిగేల్‌మన్నై. వొళ్ళు జల్లుమంది. బుర్ర తిరిగిపోయింది. మోహన్ తీరా సూద్దునుగందా పకపకలాడ్తూ బావయ్యముఖం మీదికి బాణం లాగా వంగి బాసాడ్తోంది. బంగారు బొమ్మనుకో

సరళ - (కన్నీటి ఏడ్చుచు) నిజంగా నా చిట్టి మీ బావయ్యేనా'

చిట్టి - యింకా సెప్తా విను.

రాజా - చెప్పక్కర్లేదులే యిక. నోర్ముయ్, (మోహన్‌తో) అర్థమైందా మోహన్. అంతా తెలిసినట్టేనా! యిల్లా తయారయ్యాడన్నమాట కమల్‌కుమార్! రైలు దిగొచ్చానాడేను రైనప్పుడే వాలకాన్నిబట్టి ఏదో అనుమానించాను. కాని యిల్లాంటిదనుకోలేదు. వెంటున్న యీ వెధవ చెప్పలేదప్పుడు.

చిట్టి - నిక్కచ్చియవ్వారమను కున్నానేంటి, అకూసేపేకా మోసనుకున్నా నాకేం తెల్సు...

మోహన్ - యిదిమాత్రం నేను నమ్మలేను తాతయ్యా! ఒకవేళ అల్లాంటి అభిప్రాయం వుంటే యిక్కడకువచ్చి వెళ్ళిపోవటం దేనికి.

రాజా - యింత అమాయకంగా మాట్లాడతావే మోహన్. యీ వెధవ లేడయ్యా తైనా శెల్లే వెనక, పీడిప వదిలించుకోవడానికి ఇక్కడకొచ్చుంటాడు.

చిట్టి - ఆఁ! అంతే, మీరు నమ్మండి, నమ్మకపోండి. ఏమన్నా అనుకోండి, ధగధగా మెరిసిపోయేందానికోసమే దాడేసి

కెల్తాడు, బావయ్యా యిందులో ఏంఫ్లో కాలేదు. దానెంట పడేనాటి కేమిదో జంఢా పికేసుంటాడు

సరళ - తెలిసి నేనేపాపం చేయలేను. మరి యిది ఏ పాపం యొక్క ఫలితమో తెలియదు. (ఫొటోతో) నాలో ఏం లోటును గురించి నన్నిలా ఏడ్పించటం కమల్...

రాజా - ఏది, ఎల్లాగైనా ముందు తను ఎక్కడున్నాడో తెలుసు కోవటమే మనకర్తవ్యం. కమల్ ఇంత ద్రోహిగా. సంచరిస్తా డని కలలోకూడా అనుకోలేదు నేను...

సరళ - పోన్లెండి తాతయ్యా నాకమల్‌ని దూషించకండి.

రాజా -అవున్లేఅమ్మా ఎదుట లేనివ్యక్తిని, ఏమీఅనకూడదు నాకు తెలుసుకానీ ఏంచెయ్యను. నీకనీటిపొంగుకు నా కడుపు తరుక్కుపోతుంటే నాయనా! మోహన్ ఏంచేద్దామంటావు

మోహన్ - ఎట్లాగైనా కానీండి కమల్ యీ ప్రాంతాలలో లేనట్టే అందుచేత మనం దూరప్రాంతాలలో విచారించడం మంచిదేమోనని.

రాజా - వేణు మద్రాస్‌నుంచి యీ బండికి వస్తాననే జాబు వ్రాశాడు. రావచ్చు బహుశా

చిట్టి - రానచ్చేంటి. రా నేవత్తే (కోపంతో వెనుదిరుగుతాడు)

సరళ - (లేచి) ఏం వేణూ కనుపించారా.

వేణు - లేదు సరళా, పట్నం యావత్తు గాలించాను కమల్ నెరుగున్న ప్రతివ్యక్తి ఆశ్చర్యపడి కన్నీరు కార్చనివారు లేరు వాళ్ళందరూ ఎంతో ఆప్యాయంగా కమల్ జాడతీయడానికి

పట్నంలోనే గాకుండా, చుట్టుప్రక్కలకూడా, స్వయంగా పోయి తెలుసుకొనివచ్చి, చాలా చింతించారు కమల్ అంటే వాళ్ళందరికీ, ఎంతగౌరవం, ఎంత ప్రేమ, నాకెంతో ఆశ్చర్యం కలిగింది...

రాజా - అయితే కానవ్వు కానీ, కమల్ మాత్రం మనవంశానికి తీరని కళంకాన్ని తెచ్చిపెట్టిన, తేనపూసిన కత్తని తేల పోయింది దేంతోనో కలిసి లేచిపోయాట్ట

వేణు - ఎవరా అన్నది మనిషా, పశువా

మోహన్ - మనచిట్టి చెప్పాడు. ఎవరో ఒకస్త్రీతో సరసాలాడ్తుంగా. మొన్న ఆతను వెళ్ళినప్పుడు చూచాడట. దానికోరకే తిరిగి వెళ్ళాడని తాతగారి అభిప్రాయం. నాకా విషయంలో ఎంతమాత్రం నమ్మకం కలుగటంలేదు.

వేణు - నాన్సెన్స్. వీడేదో పొరపాటు పడివుంటాడు. కాకపోయినా కమల్‌కు అక్కడున్న గౌరవప్రేమలను బట్టి ఒకవేళ ఎవరైనా ఫ్రండ్స్, రాకూడదా. అంతమాత్రంతో, అజ్ఞానుడెవడో అన్నమాటలనునమ్మి చెడుగా వూహించడం వెర్రితనమంటాను. కమల్ నడతను శంకించటం ద్రోహబుద్ధితన మంటాను. విద్యావిజ్ఞాన సంపన్నుడైన, కమల్‌ను, విలాసభోగిగా వూహించటం హృదయశూన్యతంటాను. ఎదుటవాని వ్యక్తిత్వాన్ని గుర్తించలేని వ్యక్తి. మానవత్వంలేని మహిషమంటాను. గౌరవకుటుంబీకుడైన, కమల్, కామోద్రేక ప్రవాహంలో కళ్ళుమూసుకుని, గంతులేసేంతటి అవివేకి కాదంటాను ఘట్టిగా (... బ్రదర్ మోహన్ లోకులు

కాశీలన్న సామెతను, దృష్టిలో నుంచుకొని, కమల్ కుమార్ అన్వేషణ విషయంలో, మా అందరికంటె కూడా, యిప్పటికంటె వేయిరెట్లు బాధ్యత వహించాలనీ యీ సంఘటనలోని సత్యాన్ని సోదరులోకాని కాదగ్గసితిగా అందించటానికి కాత్మబలికైనా కనుతీయక పాటుపడాలనీ మిమ్మల్ని ప్రార్థిస్తున్నాను. (ఆలోచనగా చిట్టివంక చూచి) అక్కడి విషయం ఒక్కరినోటకూడా వినలేదు నేను....

చిట్టి - ఊఁ! ఇక వేణుగోపాళంగారి తీర్పు అయిపో...ఇందండీ.

మోహన్ - (వేణుతో) మీరింతగా చెప్పాలా నాకు. ఒక్కతల్లి కడుపున పుట్టకపోయినా, యిరుగు పొరుగుల బిడ్డలమైనా నిజానికిద్దరం మిత్రులమేయైనా బాల్యంనుంచీ యీనాటి వరకు యికముందుగూడా ప్రకృతిదృష్టిలో మేముభయులం ఏకోదర సోదరులుగా హత్తుకుపోతూం. సన్మైత్రి లక్ష్యాన్ని చాటి, విశ్వసోదరప్రేమ బీజాలను వెదజల్లటమే, నా ప్రధమలక్ష్యం. ప్రధానాశయం. వాట్లశిద్ధికై నా జీవితాన్నంకితం చేస్తాను.

వేణు - (థాంక్స్ వెరీమచ్) యికముందు మనం దూరప్రదేశాలకు వెళ్ళి విచారించడమవసరం మీరు బోంబేసైడు వెళ్ళండి, రేపు నేను కలకటా వెళ్తాను అక్కడ నాకు తెల్సిన వారుకూడా వున్నారు

చిట్టి - మోహనోయ్, నేనుకూడా ఎటన్నా ఎల్లిరానా!

రాజా - వెళ్లు కాట్లోకి వెధవవాగుడూ నువ్వూనూ!

మోహన్ - బెంగుళూరు సైడ్ కూడా వెళ్ళటం **మంచిదను** కుంటాను. వెళ్ళినవాడెక్కడో చోట వుంటాడు నెలా! **మనం** తిరగటంలో కారుమూలు కానవ్వు అందుచేత. సాధ్యమైనంత వరకూ నాలుగువైపులా ఒకేసారి వెదకటం అవసరం.

సరళ - నేనూ బయల్దేరతా నన్నయ్యా! సుడిగాలి వడి కారిన నా ప్రేమజ్యోతిని స్వయంగా వెలిగించుకుంటాను. పిడుగులరాపిడికి గుల్లౌతున్న. కడుపుమంటల కార్చిచ్చును నాకైనేనే చల్లార్చుకుంటాను. కాక, నాడీకాలసాగరంలోని కాలకూట విషాగ్నిజ్వాలల కాహుతైపోతాను. (కేకరు)

మోహన్ - ఏడవకోదినా. నీ మానసికోత్సాహమే మా కార్యసాధనకు ప్రోత్సాహం, నీవు బయల్దేరటం మంచిది కాదమ్మా,...ఏం ప్రదీప్ ఏమంటావు. అభిప్రాయం.

వేణు - నిజమే. నీవిప్పుడెద్దులే సరళా!.. యీ స్థితిలో తాతగారూ శ్రమపడలేరు. అంచేత, చిట్టిని. బెంగుళూరు సైడు పంపటం మంచిది. ఏరా చిట్టి వెళ్తావా రేపు బెంగుళూరు..

చిట్టి - బెంగుళూరు గంగులూరు నాకు తెలవదు. నేనెళ్తే కంకస్తే ఎల్లా!

వేణు - కంకటూ, వెళతావా?

చిట్టి - యెల్లావాలంటే... మీరు రెల్లగిల్లగినోళ్ళు నేనెల్లలేనోణ్ణేనా! బుల్లి రాసిచ్చిన వుత్తరంలో, అమాంతంగా ఎల్లి కొన్నపట్టంలో కూకున్నానే కొన్నపట్టంఎల్లినోణ్ణి కలకస్తా ఎల్లలేను మాకుంటే ఆపైన నాలుగడుగు లుంటుంది... అయినా నేనెల్లే దేంటంట బుల్లిచ్చిన వుత్తరం పుచ్చుకొని

రైల్లో కూర్చుంటే అమ్మాకల్లో అదే పసుకుపోయే. ఇంత పిచ్చి జనం ఏంటంట...

మోహన్ - సరే! వేణూ కలకత్తాలో నీ ఫ్రెండున్నా, అడ్రెస్ వ్రాసియివ్వు వాడికో లెటర్ కూడా వ్రాసియివ్వు వారి సహాయంతో మనవాడు ప్రయత్నిస్తాడు. ఆమాత్రం వెళ్ళ లేడూ! పెళ్ళాం సరే ఏం' చిట్టి వెళ్ళలేవూ

చిట్టి - శకునాలు, పలకటమేగాని, తెలవిచ్చి పంపటం వుంటేగా మనసంగతెత్తేస్సందుకూ...

వేణు - సరే అల్లాగే చేద్దాం...సరళా యికనీవువిచారం మానె య్యాలి లేకపోతే మాప్రయత్నం విజయానికి వెన్నెలుం లుండదు. కలకత్తావారి; అడ్రెస్ నీకూ యిస్తాను అవుసర మైతే లెటరువ్రాసి విషయాలు తెల్సుకోవచ్చు.

రాజా - నాయనా! వేణూ! కలకత్తా నేను వెళ్ళొస్తాను. చిట్టి గాడింటిదగ్గరే వుంటాడు. అమ్మాయికి తోడుగా వాడు అక్కుపక్షి వెధవ నేనే వెళ్ళాలిబాబూ!

మోహన్ - మీ రెందుకు తాతయ్యా! పెద్దవారు. దానికితోడీ మనోవ్యధవకటి. మీరు శ్రమపడలేరు యింటిదగ్గరుండి విశ్రాంతి తీసుకోండి

వేణు - నిజమే తాతయ్యా విచారోద్రేకంతో గుండెలు పగుల గొట్టుకుంటున్న సరళ. మీరు దగ్గరుంటె కొంతవరకైనా స్థిమితంలో వుంటుంది...

రాజా - కాదులే బాబూ నేనే వెళ్ళివస్తాను. కలకత్తాబాబు వారి అడ్రెస్ వ్రాసి యివ్వు యింకో మాటబాబూ పతనం

కానున్న నా వంశగౌరవోద్ధారకుడా కమల్ కుమార్ తల్లి లేని ఆ పసి పిల్లవాని అల్లారుముద్దుగా, కళ్ళల్లో పెట్టుకొని గంపెడాశతో ప్రేమించి పెంచి పెద్దచేసి కాపాడుకుంటూ ఈ భర్త వియోగ విచారంలో, ప్రాణాంతకశిష్టగా పడివున్న నా చిట్టితల్లి ప్రాణధాత ఆ కమల్ కుమార్ ఆ కమల్ కుమార్ ను, తీసుకువచ్చి ఆ రెటిప ప్రతిష్ఠించాల్సిన బాధ్యత మా ప్రముఖులు మీదేగా బాబూ! ఎంతడబ్బైనా సరే వెనకాడొద్దు బాబూ కావల్సింది కమల్ కుమార్ మాత్రమే యిక లేవండి బాబూ భోజనాలు చేయండి.

వేణు - మేము కోరేదికూడా అదేగా తాతయ్యా

మోహన్ - కాని బాగు శ్రమపడట్టు, మాకెంతమాత్రం...

రాజా - ఫర్వాలేదులే నాయనా ఒకేయ్ చిట్టీ యింటిదగ్గరుండి అమ్మాయిని జాగ్రత్తగా చూస్తుండు సరేనా!

చిట్టి - ఊఁ! సరే ఎల్లండెల్లండి...

(తెరజారును)

## సప్తమరంగము

9 వ దృశ్యం - స్థలం: కలకత్తాలో రేణుకాదేవి ఇల్లు

పెయింటింగ్ స్టాండ్ కెదురుగా నిలబడి కమల్ బొమ్మ వ్రాస్తూవుంటాడు. బొమ్మ (బ్రిడ్జిపై వెళుతున్న రైలు బ్రిడ్జి విరిగి సగంబండి నదిలో పడుతుంది)

కమల్ పాట:- ఆశా...నిరాశ.

కలదా...చీకటిలో...ఆశాజ్యోతి ||ఆశా||
తారక మేదీ జీవితయాత్రలో

కోరికలెన్నో - తీరనివారూ
ఆరని ఆశ - అందనివారికి
తీరమేదీ... జీవితయాత్రలో
ఊహాలలో నే... సాగదరేటకో
ఊహా స్మృతిలో - సమసిపోవుటే గాద
ప్రేమయు నిచయు - ఆయులేమయా ॥తీర॥

రేణుక - (ప్రవేశిస్తూ) విధవశోకం వెధవపద్ధతులు నీతి నియమాలంటేగా (చేతిలో బ్యాగ్ బల్లమీదికి విసిరి ఒక కుర్చీలో కూర్చుంటుంది.)

కమల్ - (బొమ్మ వ్రాస్తూనే) ఏమిటా ఉద్రేకం లోకంమీదనే కత్తిని కడుతున్నావు! ఎవరేమన్నారేమిటి!

రేణు - ఆఁ, ఎవరేమనుకుంటేమాత్రం నాకేం..

కమల్ - (చిరునవ్వుతో) అయితే! ఆ మార్గం చాలా గొప్పది

రేణు - చిత్రశాకోవిదులు యీ లోకంలో ఎందరున్నారో. చాలా తలా సారా పుస్తకాల్లా కనబడుతున్నారు

కమల్ - (పరధ్యానంతో) ఎవరికోసం నా యీ కళా సంపద, యీ కళా ప్రణాళిక! ఎంతో ఆశతో. ఎన్నో కోర్కెలతో నేనెంతో కావాలని ఎన్నో కలలు కన్నాను. నా యీ అపురూప సౌందర్య లలితకళలతో ఆమె నభిషేకింపదలచాను. కానీ, కాలం నా కెదురు తిరిగింది లోకం ఏకమై నామీద కత్తిని కట్టింది. నా ఆశలు నిరాశలు చేసి నా కళా దేవతను, చివరికి నన్ను కూడా ఇహానికీ పరానికీ, కాకుండా చేసి తన

కనిపిస్తున్నది. (కొంచమాగి) ఆఁ అన్నట్లు మర్చిపోయాను.
ఎంతసేపైందని వొచ్చి.

రేఖ- వచ్చినందుకు కాలం వృధాపో లేదులే, అయితే మీరేదో
పరధ్యానంలో వున్నట్లున్నారు,

కమల్ - అబ్బే! అదేమీలేదు, కళాసేవకునిలో పాటు కవిని
కూడా కావాల, ఈరోజే ప్రథమంగా ప్రయత్నం చేస్తు
న్నాను. ఎలావుంది నాకవితాప్రవాహం.

రేఖ - అది కవితాప్రవాహం కాదు, హృదయాంతరాళ్లోను డి
వుప్పొంగే ప్రళయాంతలజ్వాలు, నిరాశాజీవి విషాద, దుఃఖరా
వస్థ, ఎట్లానన్నును అది కవి కావాలని చేసే ప్రయత్నమనీ
ఇది తప్పక ప్రణయజ్వాలే

కమల్ - ప్రణయజ్వాల .. ప్రణయజ్వాల (మనోప్రపంచంకు
పోవును )

రేఖ - (పరధ్యానంలో వున్న కమల్‌నుచూసి తిరిగి బొమ్మ
వంక చూసి) ఔరే, మీయాక్సిడెంటు జరిగినప్పటినుండి
నాకిల్లాంటి దృశ్యాలు చూస్తేనే చాలా భయమేస్తుంది.
నిజంగా భగవంతుడారోజున మీయందు దయచూపాడు
పూర్తిగా!...ఆఁ! యిప్పటికైనా మీరెవరో చెప్పరుగా.

కమల్ - నామాంపు కేం లేని, రేఖా నాయాక్సిడెంటు దృశ్య
మువలెనే వున్నదాయిది. ఆఁ! రేఖ, నేనెల్లా డిపోయానా
రోజు మీకారుక్రింద !...

రేణు - మా నాన్నగారూ, నేనూ కార్లో వస్తున్నాం. నేను కారు నడుపుతున్నాను మీరు రాంగ్ సైడు నడుస్తున్నారు. నేను హారన్ కొడ్తూ స్పీడ్‌లో వస్తున్నాను. మీరు తప్పుకుంటారనే అభిప్రాయం, యింతలో వెనక సీటులో వున్న మా నాన్నగారు హా! అన్నారు మిమ్మల్ని చూచి గాబరాగా. నేనేమిటో అనుకుని వెనుతిరిగి చూశాను. యీలోపల కారు మీమీద నడిచింది. ఆ వెంటనే స్పృహతప్పియున్న మిమ్ము మా కారులోనే హాస్పిటలుకు తీసుకొని వెళ్ళాం. మీ విషయమై విచారించ ఎవ్వరూ మీరు ఫలానా, అని చెప్పినవారేలేరు. కానీ మీ ముఖ కవళికలనుబట్టి మీరూ ఆ ధనులనే అభిప్రాయమునూ తలవని తలంపుగా మీకీ ఆపద అంతయూ మా కారువల్ల జరుగుట చేతనూ మా తండ్రిగారెంత డబ్బైనా వెనుదీయకుండా ఖర్చుపెట్టారు. మీరంటే ఎంతో అభిమానము ప్రేమ కలిగిందాయనకు.

కమల్ - (నిట్టూర్పు విడచును)

రేణు - ఆ తర్వాత హాస్పిటల్‌లో పదిహేను రోజులుంచి మా యింటికి తీసుకొనివచ్చాము. మీకు పూర్తి ఆరోగ్యం లభించే వరకూ యింటినుండి బయటకు వెళ్ళనీ యొద్దన్నా రాయన.

కమల్ - మరి మీ తండ్రిగారేరీ!

రేణు - మా స్వగ్రామం వెళ్లారు నెల్లూరు.

కమల్ - యీ యాక్సిడెంటు జరిగి ఎన్నిరోజులైందీ—

రేణు - మూడుమాసాలౌతుంది. యిప్పుడైనా మీరెవరో ఏమిటో, చెప్పాలి. మొదటినుంచీ మిమ్మల్ని నేను గమనిస్తూనే వున్నాను. నేను నా అనుభవంలో మానవ ప్రపంచాన్ని చాలా వరకు ఎరుగుదును. ఎన్నో నవలలూ, కథాపుస్తకాలూ, చదివాను కాని మీలాంటి మనఃప్రవృత్తిగల మనిషిని చూడలేదు కనీసం కథల్లో కూడా. మీలాంటి పాత్ర సృష్టింపబడలేదు. మిమ్మల్ని చూస్తున్నకొద్దీ మీ గురించి తెలుసుకోవాలనే కుతూహలాన్ని హృదయం ఉంకిస్తోంది.

కమల్ - అదేం, వెఱ్ఱిరేణూ! నేనేం, పురాణ పురుషుడనా! వీరాధి వీరుడనా! లేక, దేశసేవా ధురంధరుడనా! సామ్రాజ్యాధికార పట్టాభిషిక్తుడనా! ఏం! లేదే కళాసేవచేయుచున్న అభిరుచికొద్దీ నేనేదో గొప్పవాడిని కావాలనే కోరికే నన్నింతకంతకు ముంచి బొమ్మలా పిచ్చివాణ్ణి చేస్తోంది

రేణు - మీ అపురూప అమూల్య చిత్రకళా విశిష్టతకు నిజంగా మీపేరు అందరికీ, స్మరణీయంగా, పరిపాటి కావలసిందే! కాని, యీ లోకం యీ ప్రకృతి, స్వార్థోద్రేక పూరితంలో లీనమై పోయినవి. లోకానికి, సత్యాన్ని గుర్తించే కళ్ళులేవు కాసిన భావాలు. కాసిన పోకడల్లో అడుగులకు మడుగులొత్తే వారికే, భాగ్యభోగాలు, పేరు ప్రతిష్టలూ, నిరంకుశాధికార స్వతంత్ర విహారాలు, నిత్యజీవిత వైభోగాలు, కమ్మనిస్వేచ్ఛా వాయువులను పీల్చడం వీళ్ళకు చేతకాదు...అది మన దురదృష్టం...

కమల్ – నిజమంటే. ఎవరి అదృష్టాన్ని వారు తీసుకోగలరు... ఆత్మాభిమానాన్ని కుదువబెట్టి, ఐశ్వర్యాంధకారంలో మునిగి తేలకలవటంకంటే, అభిమాన రక్షణకు ఆత్మసమర్పణ చేయుటమే కళారాధకుని గీటురాయి.

రేణు – అవును, అందుకే, నీ కళాదేవతను, యీస్థితిలోకీడ్చుకొచ్చావ్! అది కేవలం మీ స్వయంకృతాపరాధమే. అయినా నాలో మరుగయున్న నాలోని కళాభిరుచి, అంత్యప్రాయమైన మీకు అనుకోకుండా లభ్యమైనందుకు, తీర్చిదిద్దుకునే అవకాశం అమిరింది. అనుగ్రహించాలి మీరు. యింతవరకు యీ కళంకత్వానుంచి వెళ్ళటానికి వీల్లేదు.

కమల్ – తప్పకుండా, అంతకంటే కావాల్సిందేముందీ! కాలము గడుస్తుంది, నీకు నేర్పినవాడనౌతాను. కానీ, ఎంత రాత్రైనా, నే వెళ్ళటానికి అడ్డు చెప్పకూడదు.

రేణు – అలాగే ముందు, కళాదర్శనీయమైన హంపీక్షేత్రంలో, చిరస్మరణీయమై, శిథిలావస్థలో, జీర్ణమగుచున్న వాటి గురించి, చెప్పండి.

కమల్ – (ఆలోచనగా) ఎండిన చెట్లు, శిథిలమై... నిర్జీర్ణమైన విగ్రహాలు, బక్కచిక్కిన నిరుపేద ఆశాశౌధాలను, అంతగా స్తూలంగా పేర్చుకొని, ఒక్కసారిగా కూల్చుకుని కుములుతున్న నిర్భాగ్యుడు ... తివినయం... కాసంత కుంకుమతో లోకంలో సృష్టియందు మహా పతివ్రతయై, చేసుకున్న భర్తను మోసగించే రంగేళా జవానీలు, వీట్లమీదకు మాత్రం నా మనస్సు పోదు.

రేణు - మాయమన్నదే! సాధన అది. చీకట్లో వెలుగు. ఒక్క చిక్కని నిశ్శబ్దంలో దేశదౌర్భాగ్యం, శిధిలమై నిర్జీవమైన ప్రతిమలలో, ప్రాచీన పరిపూర్ణ కళా విశిష్టత, కాసంతోషంకోసం, లజ్జా వినయాలలో వృత్తను యిల్లాలికి సహజాలంకారాలు ఇట్లనే మానవనిత్య జీవితంలో మనం ప్రతిక్షణం చూస్తుంటాం.

కమల్ - కావచ్చు. కాని అవన్నీ...నాకూ...నా కళాదేవతకు తీరని ద్రోహం చేశాయి. నా కళాలోకంమీదనే నమ్మకం పోయింది.

రేణు - మీ నీడను చూచే మీరు భయపడుతున్నట్లున్నారు. మానవజీవితానికి మన్నన నమ్మిక అస్థిత్వపు సరం. మానవులను మానవులే నమ్మకండా చేస్తుంటే. మనంకూడా ఆ బాటనే అనుసరించటం మానితో విద్యా విజ్ఞానాన్ని విచక్షణా పరిజ్ఞానాన్ని. మనకు మనమే, చూడచేసుకుంటున్నామన్నమాట. తనతప్పును తానే దిద్దుకోలేని దైవజీవికి దారి తెలియుటం ఎలా!

కమల్ - (పరధ్యానంలో నసుగుతూ) అయితే యిప్పుడు నేను చేయాల్సిందేమిటి...

రేణు - ప్రపంచంలో అన్నిటినీ ప్రేమించండి! జీవితంమీద ఎప్పుడూ విరక్తి చెందకండి. చెదరిన మనస్సు ఒక్కసారిగా కుదుటపడటం చాలా కష్టం! నెత్తిభ్రమలో పిచ్చి అభిప్రాయాల్లో పడి విలువగల మానవజీవితాన్ని ఎడారి చేసుకో

కండి! శక్తికొందీ మీ కాలాన్ని తెరులకు, స్వతంత్రరూపంలో సహాయం చేయడానికి వినియోగించండి! వాస్తవంగా, మీ రేదో అంతర్యాతమైన వ్యథతో బాధపడుతున్నట్లు ఘట్టిగా తెలుస్తోంది. ఎన్ని విధాల ప్రయత్నించినా ఆ రహస్యం మాత్రం మీనుండి తెలుసుకోలేకపోతున్నాను

కమల్ — అంతర్యాతమైన వ్యథ... అంతర్యాతమైన వ్యథ...
(మరో ప్రక్కకు పోవును)

రేణు — పాట. నిరాశ చెందకురా — నిరాశ చెందకురా
నిరాశ చెందకురా ॥నిరా॥

తరమా తెలియున్ — తరుణీహృదయము
ఉన్నతమైనదా — హిమగిరికంటె
గంభీరమైనదా — పాండ్రిముకంటె ॥నిరా॥
గర్వితమతివై — కనుగొనలేక
సర్వజ్ఞతతో — సంచరించెదవు
సర్వమిముడించిన — బలహీనుడవై
నిర్విశేషతను — గ్రహియించెదవు ॥నిరా॥

(పాడుతూనే లోనికిపోతుంది. ఆవైపే చూస్తూ కమల్ స్టేజీపై నిలబడివుంటాడు, రెండోవైపున తెరలో పిచ్చివాడిపాట వినిపిస్తుంది.

పిచ్చి — పాట. నమ్మకురా నమ్మకురా
వనితాజనమును — నమ్మకురా ॥నమ్మ॥
మాయమాటలను — మమతను గొలిపి
మరుగుచేష్టలను — సాగించెదరూ ॥నమ్మ॥

రేణు (తెరలో పాట)- ఏమో తెలియున్ తగుణోత్ప్రదముగా
ఉన్నతశిఖరారా హిమగిరికంబు
గంభీరమున గాంభీర్యమునంబు ॥నిరా॥

కమల్ - (ఇరుప్రక్కలా పాటను వింటూ మనసు తేలి నాటకశాల కుర్చీలో కూర్చుని డ్రాయరుపై తలవాలుస్తాడు)

(రాజా రాం వస్తాడు)

రాజా - (మెల్లగ ప్రవేశించి అటుఇటు చూచును, కమల్ దగ్గరకొచ్చి) రఘునాథరావుగారున్నారా బాబూ!

కమల్ - (చలించక అట్లే ఉండును)

రాజా - ఏం బాబూ! రఘునాథరావుగారు లేరూ!

కమల్ - (నెమ్మదిగా తలఎత్తుతూ రాజారాంవైపు చూస్తాడు)

రాజా - (ఆశ్చర్యంగా) ఆఁ! కమల్

కమల్ - (విస్మృతంగా) కమల్...ఏంపనిమీద వచ్చారు!

రాజా - (ఆలోచనగా) నా! క...మ...ల్

కమల్- ఆఁ! ఆఁ! కమల్ నే, కల్మినుకాంలో. తమకిత్తి కైనగ్గే దని చేసే కసాయిచర్యల కావరం కండ్లనూపుక తరాయం కలిగించిందనుకుంటా. సరిగ్గా చూడండి

రాజా - నీవేనా కమల్ మాట్లాడేది!..

కమల్ - నేనే! మహాశయా, నీతి, జాతి, నియమాలు, నిప్పు బెట్టి సిగ్గుఎగ్గులను, బుగ్గిచేసుకుని, నీచవర్తనునుగా నిర్వాణోన్మత్తతలో ఉలమే నుమ్మనగాలేనా

రాజా - తప్పు తెలియక మాట్లాడటం తగనిపని కమల్...

కమల్ - ఎటువంటిది తగనిపని, ఏది తగనిపని, ఎవరిదా తగనిపని ఆలోచించండి యోచించండి. స్వార్థోద్రేక పరాయణులై నిరంకుశాధికార దౌర్జన్య పరితాపనయంత్రులై కపట నాటక నటనా దురంధరులై తేనెపూసిన కత్తిలా తిన్నింటికి చిచ్చు పెట్టి కన్నకడుపుకు మసిపూసి గద్దెలెక్కి గర్జించటం తగనిపని తెలిసిందా యిప్పుడైనా!

రాజా - కమల్ ఏమిటా అర్థంలేని మాటలు. ఏమిటా ఒళ్ళు తెలియని శివం ఏమిటా నోటివంకర కూతలు! కామోద్రేకానికి కట్టుబడి దుర్వ్యసనాసక్తతకు లోబడి కట్టుకున్నదాని బ్రతుకు గంగలో కల్పి కన్నతల్లి మానాన్నికూడా లెక్క చేయక...

రేణు - (కాఫీ తెచ్చి నిర్ఘాంతపడి నిలబడుతుంది)

రాజా - (రేణును చూచి తిరిగి కమల్‌తో) భోగస్త్రీలోలతను పొందుచుండి పోటుమాటలతో పెద్దలను నొప్పించటమేనా నీవంశ సాంప్రదాయకపువాసి ద్రోహి చేసినతప్పుకు సిగ్గు పడక...

రేణు - (చేతులో కప్పు జారుతుంది)

కమల్ - ఎవరు ద్రోహులు ద్రోహమెలాంటిది అసలు ద్రోహ శబ్దార్థం తెలుసా నీకు దేశగౌరవాన్ని, జాతిగౌరవాన్ని వంశ గౌరవాన్ని, కుటుంబగౌరవాన్ని ఆత్మగౌరవాన్ని తమ తమ అక్రమాడంబర అవినీతులకు ఆహుతిచేయటం ద్రోహం

కళ్యాణమైన కన్నకూతురు బిడ్డలను కట్టుకున్న వానికండ్లకు మసిబూసి కలవారిగట్టు గడపదాట దాటటానికి నిరూపణగా పరపురుషునితో కులికిచటం ద్రోహమా... మగవిడం చించి మాన్యగరితో మరగి సుఖించే మానవతినొల్లక మానాభిమానాలకు మ్రొగ్గుమా అజ్ఞాతవాసంలో కృశించటం ద్రోహమా? నేను ద్రోహినా శిగ్గుడాలా నేను ఎందుకూ వేశ్యవంశ సాంప్రదాయకులని గుర్తించక వియ్యమందినందుకా?

రేణు- (ప్రయత్నానుకోని విషయం తెలియక కమల్ ని బుజ్జగిస్తున్నట్లు కమల్ వీపున చేతినుంచుతుంది)

రాజా - ఆఁ! వేశ్యవంశ సాంప్రదాయకులెవరు కమల్...

కమల్ - తమరు.

రాజా - నేనా మాట్లాడేది నువ్వేనా కమల్.

కమల్ - అవును నేనే యిది మూడవసారి మీతో మాట్లాడేదికమలకుమారే.

రాజా— (రేణునిచూపుతూ) వేశ్యాలోలుడవై అదే లోకమని విర్రవీగుతూయున్న నీకు కండ్లుపొరలుగప్పిన్న లోకమంతా వేశ్యామయంగా కనిపిస్తోందా!

రేణు - మూర్ఖుడా! ముందు బైటికి కదులు నువ్వు వేశ్యావంశ సాంప్రదాయకుడవిగాక గౌరవకుటుంబ సాంప్రదాయకుడవా! అయితే నీనీచసంభాషణకు మనసొప్పిందా. హృదయ

సూర్యుడవైన నీవు మనిషివేనా! యిదిగౌరవనీయుల యిల్లు
మరొకసారలా మాట్లాడితేనీ...

రాజా — నీవిద్యావిజ్ఞాన పరిమళములా పరిణమించిందా! కమల్
నాది వేశ్యావంశ సాంప్రదాయకమంటావా! ..అనిపిస్తావా.

కమల్ - అవునంటాను గట్టిగా మరోసారి

రాజా — ఆఁ, ఎవరా వేశ్యలు నావంశంలో

కమల్ — (ప్రేమతో ముద్దుగా పెంచుకున్న తమ మనుమరాలు

రాజా — ఆఁ ఎవరూ!

కమల్ - సరళాదేవి గారు

రాజా - ఎప్పుడూ!

కమల్ — మనయుగంలో, మనతరంలోనే

రాజా - ఆఁ ఎక్కడ!

కమల్ - వేణుగారి విలాసమందిరంలో

రాజా- పొరపాటు, పొరపాటు పడ్డున్నావు కమల్

వేణు — (ఆశ్చర్యమున) ఎవరా వేణు కమల్

కమల్ - (వినిపించుకోకనే) తామూనాడు, ముందు పంపి ఆ
వెనక తిరిగింటికి తీసుకు వచ్చుటకే వెళ్ళున్నానని నాకెమ్మకై
చెప్పినదికూడా, పొరపాటేనా!

రాజా - కాదు యదార్థమే...

కమల్ - అయినప్పుడు ఆమె అతని వద్ద ఉన్నట్లు వప్పుకుంటారా

రాజా - ఇంతమాత్రంతో నాచిట్టితల్లిని శంకించటమా

కమల్ — అసలావె అక్కడున్నట్లొప్పుకుంటారా లేదా?

రాజా — అవును అక్కడేవుంది.

కమల్ — కారణం అతనికుపచారం చేయటానికి అంతేనా!...

రాజా — అవును.

కమల్ — నవయవ్వనవతైన ఒక ఆడది, నవయువకుడైన పరాయి మగవాని యింటికి అతనికుపచారం చేయటానికి వెళ్ళటం లోని రహస్యం.

రాజా — బాల్యస్నేహితుని జ్వరబాధా పీడితుడైన ప్రాణ మిత్రుని పరామర్శ.

కమల్ — సరససల్లాప సంభాషణలోని మర్మం.

రాజా — మీవుభయులీయింట యిలావుండటంలోని గుట్టు

రేఖ — హృదయ ముందమకోటానికి నిదర్శనం అదే

కమల్ — యదార్థాన్ని గుర్తించగల్గటం మానవత్వానికి లక్షణం

రాజా — నిజాన్ని తెలుసుకునే నీవిప్పుడు మాట్లాడిందంతా!

కమల్ — అవును.

రాజా — ఎవరా చెప్పింది నీకు!

కమల్ — నిష్కల్మషమైన నా హృదయం.

రాజా — విన్నమాటకంటే చెప్పుడుమాటలు చేటనటం తెలియదా కమల్. చదువుకున్నవాడవు దున్న యీనిందంటే దూడను కట్టెయ్యమనటమేనా!

కమల్ — తమరన్నమాటలు తమరు చెప్పిన సామెతలు తమకే చెల్లుబడి నావిషయంలో మాత్రం కాదు.

రాజా — కాకున్న నీవన్నదాన్ని నిరూపించగలవా?

కమల్ — ఇంకపూట్లాడక శిగ్గుపడి వచ్చినదారిని యింటికి దయచేయండి వారింట్లో వారిద్దరి చిద్విలాసాన్ని ప్రత్యక్షం చేసుకున్నది నాకండ్లే వారుభయుల సరసోక్తులను విన్నది నాచెవులే కలుష పవిత్రనాటకను కన్నదీ యీ కమల కుమారే ఆనాటి సంఘటనచూచిన వాడెవ్వడైనా తమకు తెలియకుండానే అంతటి మహ ఆశ్చర్యం జరుగుచున్నదన గలడా ఆనాటి అమ్మాయిగారి అమృతవాక్కు... నీవు నాహృదయ ప్రేమజ్యోతివి చాలా నిరూపణకి నిదర్శనం ఛీ! ఛీ! వెళ్ళిక్కడనుంచి.

రాజా - (కన్నీరుగార్చుచు మెల్లనపోసాగి కమల్ వైపు చూచి) కమల

కమల్ — కళంకవంశీయుల కన్నెత్తిచూడటం కూడ మహానరక ప్రాప్తికి మార్గమే...దైచేయండి త్వరగా

రాజా - (విచారంతో పోసాగి) కళంకవంశమా...బాబూ!... నాది (పోవును)

రేణు- ఎవరాయన!

కమల్ — మానసికాంతర్భూత ప్రణయజ్వాలలో ఉడికిపోతున్న గర్భకుహరాన్ని పిడుగులవర్షంలో పెటేల్‌మనుపించటానికి దయచేసిన ఆర్పుడు చక్రవర్తి

రేణు - యిప్పుడైనా చెప్పవుగాదూ యదార్థపరిస్థితి...

కమల్ - చెప్పటానికేముంది దౌర్భాగ్యా మోహపరవశ స్థితిలో యదార్థమనేదీ

రేణు - మీరు చెప్పకపోయినా కొంతవరకు తెలుసుకో గలిగాను మీ సంభాషణలో విషయాన్ని...

కమల్ - ఏమిటదీ?...

రేణు - ఏమిటా ఒకయువతి మరొక యువకునింటికి వెళ్ళి ఉపచరించటం తప్పా

కమల్ - లేదు. కానీ ఎటువంటి పరిస్థితిలో తప్పులేదన్నదే ఆలోచించాల్సిన విషయం.

రేణు - ఏపరిస్థితిలోనూ తప్పు లేదు.

కమల్ - కండ్లారా చూచినప్పుడు నీవలా అనలేవు రేణూ

రేణు - ఆయువతి ఆయువకుని తన హృదయ ప్రేమనర్పించి యుండటంలో తప్పేమీ లేదు...

కమల్ - ఆ: ఆఁ లేదా తప్పు కాదా?

రేణు - కాదు. కానేరదు.

కమల్ - ఎందువల్ల

రేణు - మీరు మా యింటికివచ్చి మూడు నెలలైంది అవునా

కమల్ - అవును. (ఆశ్చర్యంగా చూపు)

రేణు - యీ యింటిలో వున్నది

కమల్ - మనిద్దరం.

రేణు - మీరెక్కడేవిధంగా ఆదరింపబడుతున్నారు.

కమల్ - హృదయపూర్వకమైన మీ గౌరవప్రేమల విశేషంతో

రేణు - నేను మీకింతకుముందు ఎన్నో హితోపదేశాలు చేశాను ఏవిధంగా నంటారు.

కమల్ - వినయపూర్వక గౌరవప్రేమలతో

రేణు - నాకోర్కెను నెరవేరుస్తున్నారు మీరు ఎందువల్ల?

కమల్ - కృతజ్ఞతా విశేషం

రేణు - నన్ను మీరెలా చూస్తున్నారు...

కమల్ - ప్రాణదాతలన్న గౌరవం సానుభూతి.

రేణు - సానుభూతియొక్క వుత్పత్తి.

కమల్ - ప్రేమ.

రేణు - కాబట్టి మీరు నన్ను మిమ్మల్ని నేను ఒకే భావనతో అంటే గౌరవప్రేమలతో చూచుకుంటున్నాం అవునంటారా!

కమల్ - అవును.

రేణు - అయినప్పుడు ఆ మీ ప్రేమ ఎటువంటిది.

కమల్ - హృదయపవిత్రతగల సోదరీ వాత్సల్యంనాది

రేణు - మీయాక్సిడెంటునాడే నీతో బుట్టిన సోదరుడేయని నా హృదయం ముందుకు నెట్టింది నేటికీ అంతే ఒప్పుకుంటారా

కమల్ - తప్పకుండా హృదయపూర్వకంగా

రేణు - కానీ, లోకం ఏమనుకుంటున్నదనీ మీ అభిప్రాయం

కమల్ - ఏమనుకున్నావ్? అసలు లోకం గుర్తిస్తేద రేణూ
రేణు - అయినప్పుడు మీరూ అంతేగా
కమల్ - కాదు. ఆవిషయంలో ఎప్పటికీ కాదు. కానేరదు.
రేణు - (నవ్వి) అదే పొరపాటు.
కమల్ - ఎందుకనీ
రేణు - మనవిషయంలో తప్పుగా భావించేలోకానికి రెండుకండ్లూ లేనప్పుడు మీ సంభాషణలోని సరళాదేవిగారి విషయంలో తప్పుగా భావించిన మీకు హృదయనేత్రంకూడా లేదేమో అని...
కమల్ - పోనీ రేణూ ఆపాపిష్టి గొడవాదిలెయ్యి గుండె బరువెక్కుతోంది...కొంచెంసేపు విశ్రాంతిగా వుండనీనన్ను
రేణు - సరే విశ్రాంతి తీసుకోండి (లేచి వెళ్ళును)

(తెర జారును.)

## అష్టమ రంగము

10 వ దృశ్యం స్థలం : రాజారాం యిల్లు

సరళ - (విచారంతో పాట పాడుతుండును.) పాట

కాలము సులభమూ కాదూ
కఠినము - దోసమె గా ॥ కాల॥
సొంపును - ఇంపే. సుందరతరముగ
సుఖదాంపత్యము - విషమైపోయె ॥కాల॥
పలువిధములనే - తలచితిగానీ
భగ్నహృదయనై - భంగముపడితీ

కారణమెరుగక — కలతలు కలిగే
నేరమెలేనీ — నిష్టుర మొదలే ॥కా॥

(రాజారాం మెల్లన ప్రవేసించును)

సరళ — (చివాల్న లేచి రాజారాం కెదురేగి విచార ఆతురాలతో) కనుపించారా, తాతయ్యా!...ఏమన్నారు?

రాజా — (మాట్లాడక విచారంతో కూర్చొని తలవంచి రెండు చేతులతో పట్టుకొనును)

సరళ — (తాతగారి కాళ్ళవద్ద కూర్చొని విచారంగా) తాతయ్యా కనుపించలా

రాజా — (మాట్లాడక యుండును)

సరళ — మాట్లాడవేం తాతయ్యా...కనపడి రాన న్నారా!

రాజా — ఎందుకొస్తారు! కళంకవంశసాంప్రదాయకుల ముఖం చూస్తారా! అసలు గౌరవవంశ సాంప్రదాయకులు,

సరళ — అదేమిటలా అంటున్నావ్ తాతయ్యా!

రాజా — ఎలాగు లేదు. ముందీవిషయం చెప్పు వేడుకు, నీకు ఎటువంటి సంబంధం,

సరళ — ఆ విషయంలో నీకు తెలియందేముంది తాతయ్యా

రాజా — అసలదేమిటో చెప్పు.

సరళ — స్నేహవాత్సల్యమేగా తాతయ్యా.

రాజా — ఎలాంటి స్నేహం?

సరళ - చిన్ననాటి ఇరుగు పొరుగు స్నేహం చదువులనాటి బడి తరగతిలో జత!

రాజా - అదిసరే! యిప్పటి చేరకవు స్నేహమని నేనడిగేది.

సరళ - ప్రాణస్నేహం! వేణు నా ప్రాణమిత్రుడు...తప్పేమిటి. తాతయ్యా

రాజా - ఎవరిదివారికి తప్పుగా కనపడుతుందా! కనబడితే, తెలిసి తప్పుపని చేస్తారా!

సరళ - చేసేవారుమాత్రం లేరా?

రాజా - కళ్ళు నెత్తిమీదకు వచ్చినవాళ్ళే, తెల్చి కానిపని చేయటం కాబట్టే అతనికి నీకు వున్న ఆ ప్రాణస్నేహంలోని గుట్టేమిటో చెప్పమంటున్నాను.

సరళ - స్నేహంలో గుట్టేముంటుంది తాతయ్యా! పవిత్రమైన స్నేహంలో గుట్టుమట్టులనేవి మచ్చుకైనా వుండవు దానికి మించింది మరోటేదీ లేదు! ఉండదుకూడా!...

రాజా - ఉండకపోవట్టే గుండెలు బ్రద్దలై కమిలి.

సరళ - ఎందుకేమిటి తాతయ్యా!

రాజా - ఎందుకా! సిగ్గు బుగ్గయిపోతేసరి, నువ్వు నా హృదయపు ప్రేమజ్యోతివి. అని వేణుని అన్నావా! నిజంచెప్పు...

సరళ - అందులో తప్పేముందీ అన్నాను!

రాజా - (భ్రాంతపడి) ఆఁ! అన్నావా! నువ్వన్నానంటున్నావా ఓసి పాపిష్టిదానా! ఎంతకు తెగించావే! యింతపాపిష్ఠురాలవౌతావని కల్లోకూడా అనుకోలేదు. పెంచుకున్న

ప్రేమొకవంక నీకల్లబొల్లిల కపటనాటకాలొకవంక, కళ్ళకు గంతలు కట్టి, గుడ్డివాణ్ణి చేసేసినై. దాంతో వంశగౌరవాన్ని

కుటుంబ మర్యాదను, దేశసౌభాగ్యాన్ని చేతులారా తుడిచి పెట్టుకున్నవాడినయ్యాను, నిజాన్ని తెల్పుకోగల సజ్జనుణ్ణి, నీచంగా నిందించాను, పుట్టిన వంశాన్ని మట్టిలో కల్పి, కట్టుకున్న మగని నడిసముద్రములోకి నెట్టి మానాభిమానాలు మంటలో కల్పి ప్రాణమిత్రుడని వేణుతో సరాగాలాడే నువ్వు సానివి గాక సంసారివటే, బాల్యమిత్రుడైనప్పుడు వాడే నా మగడు కావాలని పెళ్ళికి ముందే ఏడ్వలేకపోయినావు కులటగా కులకటం గొప్పనుకున్నావా !

సరళ– (నిశ్చేష్టంతో కన్నీరుగార్చుచు) చాలు కొంకా తాతయ్యా నేను కులటనా ! నానా! కామసౌఖ్యాలాసించే వారేనా ప్రాణమిత్రులంటే. జారత్వానికి లోబడే వారేనా బాల్యమిత్రులంటే! మైత్రికిదర్థం. మీ హయాంలో వ్యభిచారపు పొత్తుగా పరిణమించిందా యిదేనా మీ వయోవిజ్ఞానం ! మీ లౌకిక జ్ఞానానుభవం యిదేనా ! యిదేనా మీ హృదయ పవిత్రతలోని యదార్థతత్వం ! నేను మిమ్మల్ని గాఢంగా ప్రేమించటంకూడా అటువంటిదేనా ! హృదయ నేత్రం లేనివారెవరో, సత్యాన్ని గుర్తించలేక అకారణ అపోహలతో అన్నమాటలను పాటించి, నన్ను మీరే అనుమానిస్తారా! కులటనని నిందిస్తారా ! ఒక్కచోట పెరిగి ఒక్కచోటయాడి, ఒకే బడిలో చదువుకొని, ఒక్క తల్లి బిడ్డల్లా కల్సి మెల్సి వుండటం తప్ప తుచ్ఛమైన

కామసౌఖ్యమేనా! పవిత్రప్రేమ శబ్దానికి వ్యుత్పత్యర్థం యీ నీచోద్దేశ్యాలేగా, విశ్వసోదరత్వానికి వేరు వ్యురుగులు అన్నను చెల్లెలు. అక్కను తమ్ముడు, అమ్మను కొడుకు ప్రేమిస్తున్నారనటం, ఆలీమగల సంపర్కమేనా! యిలాంటి పాపచింతనలు చెలరేగటం చేతనేగా దేశమాంత నానాటికీ కృంగి కృశించి కుమిలిపోవటం...

రాజా - యిలానీతులు చెప్తూనే గోతులు తీశావు...

సరళ - ఎందుకలా నిందిస్తావ్ తాతయ్యా! అన్నీ తెలిసిన నీవే ఆవిధంగా అంటుంటే, యితరులనటం తప్పా! నేనే పాపం ఎరగను.

రాజా - ఎరక్కపోతే వేణు నీప్రేమజ్యోతేమిటే!

సరళ - నిజమే తాతయ్యా! వేణు నా విశ్వసోదరప్రేమ కాదర్శజ్యోతి. నా పవిత్రహృదయ సోదర వాత్సల్యానికి పండువెన్నెల నావేణు

రాజా - (నిర్ఘాంతపడి) ఆఁ! ఆఁ!

సరళ - వేణు నాసోదరుడు, నన్నెన్నోసార్లు వేణు చెల్లియని మనయింట్లో పిలవటం మీరు వినలే! యిదా, యీనాటి లోకంపోకడ.

రాజా - (కన్నీట గద్గదస్వరంతో) ఆఁ! ఏమన్నావు!...

సరళ - వేణూ నాసోదరుడు! ఆ సోదరత్వమే మిత్రవాత్సల్యం కూడా!

రాజా - అంతే ! అంతే ! (కాగితం చేతిలో పెట్టుకొని లోనికి పోవును)

సరళ - (తాత వెళ్ళిన వేపు కన్నీళ్ళతో చూచి తిరిగి కమల్ ఫోటో దగ్గరకు వెళ్ళి) ఏం కమల్, నేను సానినా! నిజమేలే! నీలాంటి హృదయంలేని విటులకు నేను సానినే, చీకటి లోకంలో చిందులేసే మగజాతి నరాలు చీల్చి చెండాడాల్సిన దొరసానిని కూడా నేనే! (నవ్వి) వెర్రికమల్, వేణు నా సోదరుడు! నిర్మల సోదరభావాన్ని గుర్తించలేక వెర్రులెక్కి, విశాల హృదయుల్ని నీ సంకుచిత హృదయంతో తేపేశావా! యిదేనా నీ విద్యావిజ్ఞాన సుగంధ పరిమళంలోని, విశుద్ధత. యిదేనా నీ నవ్యకళాలంకారసృష్టిలోని మహత్తర శోభ! (విచారంగా) కాదు. కానేరదు. తప్పునాదే, దీనికంతకూ కారకురాల్ని నేనే! నాలోని అమితత్వమే, నా సర్వనాశనానికి ప్రధాన హేతువైంది! అంచేతనే ప్రకృతి, నా బ్రతుకు యిలా తూర్పారబట్టింది. నా హృదయానంద జ్యోతిని నా చీర చెరగుతో స్వయంగా ఆర్పేసుకున్నాను నిత్యానంద స్వర్గమైన నిండు సంసారములో పండు నిప్పులు పోసి, విప్లవ జ్వాలను రేకెత్తించి అమాయక హృదయాల వందులో పెటపెటలాడిన పేల్చేసుకున్నాను. అందచందాలేసి మొండి కట్టెగా బ్రతికుండేకంటే హద్దూపద్దూలేని ఆడజాతి కాదర్శ గుణపాఠాన్ని అందించటమే అమర జీవుల కాత్మశాంతి (లోనికి పోబోవును)

వేణు- (ప్రవేశించి కొంతవరకు విని) చెల్లీ, పిచ్చిదానవా, ఏమిటీ నైరాశ్యం, మనోనిబ్బరంలేని మానవప్రాణికి...

సరళ - నిజమే నిబ్బరం ఉండబట్టే, తల్లిదండ్రులిద్దర్నీ చిన్నతనములోనే మింగి కూర్చున్నాను నా నిబ్బరానికే మహాత్ములు గుండెల్ని మాటుబెట్టారు. (ఏడ్చును) ఆ నిబ్బరం తోటే తిరిగి నీతో మాట్లాడగల్గుతున్నాను...

వేణు - సరళా, కడుపు చెరువు చేసుకున్నందువల్ల కష్టాలు పోతయ్యా, విచారంమాని విషయాన్ని చెప్తే...

మోహన - (ప్రవేశించి వెనుకకు తగ్గి నిల్చొండి వింటుండును)

సరళ - ఏం చెప్పాలి...నీమూలంగా నాసంసారం నిర్మూలమై పోయింది. నీమూలంగా నిష్కళంకమైన రెండువంశాల గౌరవం నేలపాలైపోయింది.

వేణు - (కన్నీట) నే నేంచేశాను చెల్లీ...

మోహన - (కన్నీరు కార్చుచు కట్టెవలె నిలబడియుండును)

సరళ - (కన్నీట తీవ్రంగా) ఏంచేయాలి. చిన్ననాటిస్నేహం విడిచిపెట్టలేక, అన్నా చెల్లెలుగా హద్దులేని అనురాగంతో హద్దుపుచ్చటం శుద్ధతప్పు. అసలు ఒక తల్లిబిడ్డలం కాకపోవటమే పెద్దతప్పు. మగనితో కాపరంచేసే ఆడది. పరాయి మగవార్ని అన్నదమ్ములుగా ఆదరించి ప్రేమించటమే గొప్పతప్పు—మితిమీరినదేదైనా దుర్గతిపాలే అన్నదానికిదే తార్కాణం...

వేణు - అయ్యన్నదాస కొరాటపడి ప్రయోజనంలేదు నేటిలోకం పోకడకదే పరిపాటి, అందుచేతనే ఆకలిమంటల్లో అల్లాడి పోతోంది దేశం ఎవరి సహజాన్నివారు వదిలిపెడ్తారు చెల్లీ,... కానీ, యింతవరకూ ఏసోదర వాత్సల్యానికి నీ సంసారాన్ని పాడుచేసుకున్నావో, ఆసోదరప్రేమతోనే నా రెండు ప్రశ్నలకు జవాబు చెప్పాలి చెప్తావుగదూ,

సరళ - ఏంచెప్పినా, నాహృదాయనంద. కమల్ నాకగపడ్తారా

వేణు - నీ కమల్ విషయమూ నీసోదరుని గొంతులో ప్రాణమున్నంతవరకూ ఆ ప్రాణాన్ని బలిచ్చైనా సరే, నీకమల్‌నూ, నిన్నూ ఏకంచేసి, మీ సంసారజ్యోతిని వెలిగిస్తాను. భగవత్సాక్షిగా ప్రమాణంచేసి చెపుతున్నాను చెల్లీ, నీకు నాపై మానస్ఫూర్తిగా సోదరప్రేమ వున్నదనటం నిజమైతే, నా ప్రశ్నకు సమాధానం చెప్పు...కమల్ ఉనికేమైనా,...

సరళ - (ఏడ్చుచు) నువ్వు పంపినచోటనే, వున్నారని నా అనుమానం...

వేణు - అంటే తాతగారు...

సరళ - అక్కడినుండి వచ్చింది మొదలు, మాఇద్దరిస్నేహాన్ని తర్కించారు... తాతగారన్నమాటలన్నీ కమలే అన్నారు,

వేణు - అయితే కమల్, కలకత్తాలోనే వున్నాడు, నిస్సందేహంగా, తప్పక వెళ్ళి నిజాన్ని బయటపెడ్దాం...

మోహన్ - (మెల్లన విచారంతో ప్రవేశించి) నమస్తే, వేణూ,

సరళ – (ఏడ్చుచు) చివరకు నాజీవితం ఎలా పరిణమించిందో చూశావా, మోహన్ తాతగారి దృష్టిలో కూడా నేను... ఇవన్నీ ఎందుకు సంసార ఘాతకిని నేనే,... నాకమల్‌ను నేనే ద్రోహం చేశాను. .. పాపిష్టిదాన్ని మోహన్..

మోహన్ – (విచారంతో) వదినా, నీదుఃఖంతో మాగుండెలు బద్దలైపోతున్నాయమ్మా,

సరళ – వెర్రిమోహన్. గుండెలు బద్దలుగాక కండలుగా తెగి రక్తం ఏరులుగాక కొండలుగా శవాలు గుట్టలు పడక, మలినమైన. తెలుగుదనం. మాటుపడ్డ పవిత్రలక్ష్యం మాసిపోయిన తెలుగువాసి, మసుగుతున్న తెలుగుప్రాణి. మామూలు స్థితికొస్తాయా, రాగలవా మోహన్..

మోహన్ – సానరాపిడి లేక రత్నానికి కాంతి ఎలావస్తుంది వదినా, నీవిలా కన్నీరు మున్నీరుగా విచారిస్తుంటే మేమేది చేయగలుగుతాం.. (వేణుతో) వేణూ నీమిత్రవాత్సల్యానికి నీ సోదరీ వాత్సల్యానికి నీకు నాజోహార్లు నీ చదువును, నీ బుద్ధి, సద్వినియోగానికి తెచ్చి విద్యాధిక్యాన్ని సార్థక పర్చుకున్నావు నేను యీ సంభాషణంతా విని మలినమైన నా హృదయాన్ని కూడా శుద్ధిచేసుకున్నాను యీసత్యాన్ని గుర్తించలేకనే మా కమల్ వెర్రి అపోహతో తారుమారై పోయాడు నేను కూడా కమల్ సరళాకుమారీల సంసార ప్రతిష్ఠాపనకై నాజీవితాన్ని ధారపోస్తాను. వదినే కొద్దికాలం ఓర్పుతో గలిగితే నిన్ను నీ సంసారాన్ని సౌఖ్యానంద

స్వర్గంగా నిలబెట్ట గలమని నేను శపథం చేస్తున్నాను. కాని నీవుమాత్రం కన్నీరు గార్చకూడదు. యిది శాసనం.

సరళ - పిచ్చిభ్రమలు, మోహన్ ! మనోవిరక్తి చెందిన నా కమల్ యింకా నా ముఖం చూస్తారా! భ్రమ...

వేణు - ఆ విషయ సంబాళన మాకొదిలెయ్యి చెల్లీ. నీవు ప్రశాంతంగావుండు...ఏం మోహన్ తాతగారి కీ విషయాన్ని తెలియపరచి బయులుదేరదాం...

సరళ - నేనూవస్తాను మోహన్.

మోహన్ - (ఆలోచించి) అల్లాగే...మరి తాతగారి వద్దెవరుంటారు. అన్నట్లు మరచా చిట్టి ఏడి.

సరళ - మీరు వెళ్ళిన వెంటనే వాడూ వెళ్ళాడు. తాత కేం తెలుసు కలకత్తా! నే వెళతానంటూ, ఎంత చెప్పినా వినక...

మోహన్ - సరే. రంగడితో జాగ్రత్తగా చూడమని చెప్పి వెళదాం. (అంతా వెళతారు)

( తెర జారును )

నవమ రంగం

11 వ దృశ్యము - స్థలం : రేణుకా దేవి యిల్లు.

కమల్ - (శిశుహత్యను. చేస్తున్న స్త్రీ బొమ్మను వ్రాయుచుండును.)

రేణు - (ప్రక్కన నిలబడి చూస్తూ) బాబూ! ఇంత అంద మైన స్త్రీ రూపాన్ని యిలా చూపటంలో మీ అభిప్రాయం

కమల్ - స్త్రీ ఎంత, అందమైనదో అంతహృదయం లేనిది. ఎంత సున్నితమైనదో అంత కఠిణపాషాణమైనది ఎంత మధుర మైనదో అంత నీచమైనది ఆడుదాన్ని, అబల అన్నారుగాని అబల కాదు సబలే. ప్రపంచంలో ఆడుది సాధించలేనిదీ, ఆడ దాని కలవి కానిదీ, ఏమీ లేదు. మోసం ద్రోహం వంచన, యివి యీనాడు ఆడుదాని కలవడినంతగా యితరులకు చేత కాదు. అది లోకానికి విశదపరిచేందుకే కావాలని నేను చేసేపని.

రేణు - (చిరునవ్వుతో) అయితే మీరు నన్నుకూడా ద్వేషిస్తున్నారన్నమాటేగా!...

కమల్ - నీమీద ద్వేషమా! ఎందుకు రేణూ!

రేణు - యీ చిత్రం ద్వారా మీరుచేసే ప్రచారం ఆడజాతి అతినీచమైందనీ...అవునా!

కమల్ - అవునూ! అందులో నీ విషయమేమున్నదీ, ప్రత్యేక వ్యక్తులకు ఆధిక్యత వుండగూడదా!

రేణు - అవునౌను వెనుకాముందాలోచన లేకుండా స్వవిష యాన్ని మధ్యపెట్టి అర్థంలేకుండా ఏదో అంటారు. మీరు మీయిష్టంవచ్చినట్లు స్త్రీజాతినంతా ఆడిపోసుకున్నారు. నన్ను వేరుచేసి బుజ్జగిస్తున్నారు. అలాగే ప్రతికవి, తన్నుకన్న

తల్లి స్త్రీ అనే విషయాన్ని మర్చిపోయి తన కవితా, రచనలో స్త్రీ జాతిని ద్వేషిస్తాడు, దూషిస్తాడు తన విషయం కాదనుకోకపోతే అలా వ్రాయగలడా! ఆత్మపరీక్ష అందరకూ అవసరం! సాధారణంగా స్త్రీలాంటి అమాయక ప్రాణి మానవసమాజంలో మరొకటి లేదు

కమల్ - కావచ్చు, నామన స్థిమితం లేక అలా అన్నానేమో.

రేణు - ప్రపంచంలో ప్రాణికోట్లన్నీ, ఏదో ఒక ఆశతో ఏదో ఒక కోరికతో వుండటం అందొకరి ఆసఫలించి సుఖించటం కొందరు, నిరాశతో బాధపడటం ప్రకృతిసహజమే, అందు కని, నిరాశ చెందక, చెదిరిన మనస్సును చిక్కబట్టుకొని, ఆత్మవిశ్వాసంతో, పట్టుదలగా, గమ్యస్థానం చేరటానికి పాటుపడి, సఫలీకృతులు కావాలి...

కమల్ - ఎంత ఘూలించినా, నా ఆశయసిద్ధికి దారి, అంతు చిక్కటంలేదు. నిరాశా, నిస్పృహాలు నన్ను వెంటాడు తూనే ఉన్నాయ్! ప్రకృతి నన్ను పరిహాసంచేస్తుంది. నా వైపు చూసి, నవ్వుతూ కేరింతలుకొడ్తోంది...

రేణు - తప్పక చేస్తుంది. కోటివారనేకమంది, ఎందుడొక్కల్తో ఆకలిమంటలతో కృంగి, కృశించి, కుమిలిపోతూనే జీవితాలను కొనసాగించుకొనటం, మనం అనుక్షణం కండ్లారా చూస్తూ, ఎండకన్నెరక్కుండా, ఆకలినే తెలియకుండా, సుకుమారజీవితాన్ని గడిపే మనమే యిలా అలమటించటం మీకు లజ్జగా లేదు

కమల్ - లేదు యీ మానవ సమాజమంతా, మాయో
పాయాలకు, నిలయం నాకెవ్వరిమీద నమ్మకం లేదు.
ఎవ్వరిజోలీ నాకక్కర్లేదు. నాకు బాధ్యుణ్ణినేనే! అందరి
కంటె తెలివైనవాడను, అందరూ ఆడదిచేసే మోసంలో,
గారడీలో యింద్రజాలంలో పడిపోతారు. నాకళద్వారా
వీరందరకీ జ్ఞానోపదేశం చేస్తాను. స్త్రీ వంచకురాలని లోకా
నికి చాటుతాను. భార్యాబానిసలైన ఓ యువకుల్లారా!
తలికడుగులకు మడుగులొత్తే తొత్తుల్లారా! కళ్లు తెరవండి.
నిద్రలేవండి, తెలివి తెచ్చుకోండి. ఆడది చేసే మాయా
మంత్రాల మోసంలో చిక్కుకుని, మీ మానవత్వాన్ని మీ
పురుషాకారాన్ని నాశనం చేసుకోకండి! మీ గురువునైన
నాకు బ్రహ్మరథం పట్టండి నా హితోపదేశాన్ని ఆచరించ
డానికి నడుములు కట్టి ముందుకు రండి. (వెకిలిగా నవ్వును)

రేణు - ధర్మశూన్యమైన సంఘాలకు బూజుపట్టిన శాస్త్రాలకు;
స్వార్థోన్మాదమైన మీ పురుషజాతికోసమై, స్త్రీ ఆశ స్త్రీ
జీవితం ఎందుకూ పనికిరాకుండా, నిరర్థకం చేసి, మీరు మీ
యిష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తున్నారు. చెప్పేది, చేసేది, పాడేది
మేము మీ పురుషజాతికి బాడుగెద్దుల్లా వుండాలనే పదం
తప్పితే, మరోమాట మీజాతినోట రావటంలేదు. యీ
ఆధునిక యుగంలోకూడా, విద్యాధికులమని విర్రవీగే తమ
లాంటి పెద్దలంతా, అందరితోపాటే అజ్ఞానాంధకారంలో పడి
న్యాయాన్ని, ధర్మాన్ని, సత్యాన్ని అణగదొక్కేస్తున్నారు.

భారతదేశం భారతస్త్రీకి పెట్టేబిక్ష యిదేనా! యిదేనా!
మీ సంస్కరణ..

కమల్ - లేదు, యిదే కాదు. జాతికీ, సంఘానికీ, దేశానికీ, తుచ్ఛపురుగులైన, విషకీటకాలైన, పశువులకంటే అధమాధమాలైన, స్త్రీలను ప్రపంచమునుండి వేరుచేసేది, నా సంస్కరణ తన సంతోషంకోసం తన సౌఖ్యంకోసం కట్టుకున్న భర్తను, కన్నబిడ్డను పాపభీతిలేకుండా హత్యగావించే నరరూపరాక్షసి స్త్రీ. తేనెలూరు మాటలతో మంత్రించి కొంపలుకూల్చే కులట స్త్రీ. వీరుచేసే పాపాలకు అంతులేదు. ప్రాయశ్చిత్తములేదు. ముమ్మాటికీ ఆడువారీ లోకంలో ఉండటానికి వీలులేదని ఏడిసాను. శాసిస్తాను. దిక్కరిస్తాను. ఎందుకైనా సమర్థురాలే స్త్రీ.

రేణు - అవును...యిందుకూ సమర్థురాలే స్త్రీ (చెంపదెబ్బ కొట్టి చేయి ముఖానికి అడ్డుపెట్టుకొని విచారంతో కుర్చీలో కూర్చుండును)

కమల్ - (చెంపనులుముకుంటూ పైవ కచూస్తాడు)

పిచ్చివాడు - (లోపల పాట) కామినితో - సంసారసాగరము.
గడుపగలేవు మునిగిపోయెదవు
నావికుడే, నిను మోసగించురా ।నమ్మ।

(కమల్ నెమ్మదిగా వెళ్ళిపోతాడు)

రేణు - (పాటవింటూ స్టేజీపైనుండి తనలో) ఎవడా! ఫూల్ (కూర్చుండి)

(వేణు సరళా మోహనులు ప్రవేశం.)

వేణు - రేణూ !

రేణు - (చివాలున లేచి) వేణూ! ఎక్కడనుండి కూర్చోండి, (అందరనూ కూర్చోమని సౌజ్ఞతో) మళ్ళీ జాబైనా వ్రాయు లేకపోయావేం. వేణూ, యిదేనా మగవారి మనఃప్రవృత్తి

వేణు - సరేగాని రేణూ. ఏదో తీవ్రాలోచనలో వున్నావు చెప్పవచ్చునా, (సరళపక్కన కూర్చుండును మోహనొక పక్క కూర్చుండును)

రేణు - ఏమీ లేదు ,. అసలీ నాడు. ఆడుదాని జీవితం అయో మయాంధ కారడవిలోని. అండాదండా లేని అనాథ బ్రతుకు అంటూకై మీ కాదు థ్రాఎందుకుగాని ... వీరెవరూ, వుండండి కాఫీ తెస్తాను.., (లోనికి పోవును)

వేణు - ఆగు రేణు , యిప్పుడు కాదు.

రేణు - (ఆగి సరళను చూచి) పాపం సోదరి చాలా విచారంలో వున్నదనుకుంటాను... వేణూ, చెప్పు కాదూ, వివరాన్ని

వేణు - చెప్తాను రేణూ, తొందరెందుకూ, ఆమె నా సోదరి ఆతను నా సోదరుడు, సరేనా. రేణూ, మీ యింటికి నేపంపినవారె వ్వరైనా వచ్చారా. యింతకుముందు...

రేణు - నీవు పంపినట్లెవ్వరూ రాలేదే...

(సరళ వేణు మోహనులు ఒకరినొకరు చూచుకుంటారు)

వేణు - (ఆలోచనగా) రాలేదా పోన్లేగానీ, యీనగరంలో నీ విసికిడిలో ఏవిధంగానైనా కమల్ కుమార్.

రేణు - (ఆశ్చర్యామోదాలతో) ఆఁ, కమల్ కుమారా? ... యెవరాయన వేణూ.

వేణు - కమల్ కుమార్ యీనాసోదరి సరళా, భర్త.

రేణు - ఆఁ, సరళా,

వేణు - రేణూ! నీ ఆప్యాయాన్ని బట్టి ఆదంపతులను నీ వెరుగున్నట్లుగానే యున్నది దయయుంచి కమల్ జాడను చెప్పాలి తొందరగా !

రేణు - కమల్ కుమార్ మాయింటోనే వున్నాడు వేణూ! సరళ విషయాన్నింతకు ముందెవరో ఒక వయోవృద్ధులు వచ్చి కమల్‌తో సంభాషించటంలో, ఆపేరు, విన్నాను వేణూ!

మోహన్ - ఏడీ కమలెక్కడున్నాడు.

వేణు - లోపలున్నాడా! రేణూ!

రేణు - లేడు వేణూ! బైటకువెళ్ళాడు యిప్పుడే.

మోహన్ - (ఆప్యాయంగా) తిరిగివస్తాడా, ఎంతసేపటికి వస్తాడూ.

రేణు - రావచ్చు (ఆలోచనగా) కానీ,

వేణు - అదేం రేణూ, అనుమానంగా చెపుతున్నావ్, అసలు తని పర్మినెంట్ లాడ్జింగిక్కడ కాదా, ..

రేణు - యిక్కడే వేనూ, కాని (పటమును చూపుతు) యీ రోజు వ్రాయుచున్న ఆచిత్ర విమర్శనలో మాయిద్దరకూ, కొంచెం తీవ్రసంభాషణ జరగటంతో, చిరాకుతో లేచి వెళ్లాడు...అందుకని..,

మోహన్ - ఎటు వెళ్ళాడు .. ఎంతసేపైంది,...

రేణు - (ఒక ప్రక్క చూపుచు) యిటే వెళ్లాడు. యిప్పుడే...

మోహన్ - (తొందరగా లోనికి పోసాగి) ఆఁ, యిప్పుడే. (నిష్క్రమించును.)

రేణు - వేనూ! యింతవరకు విషయం అర్థంగాక, పరిశ పిస్తూనే నాకు తెల్సినంతవరకూ విషయాలను ఆధారం చేసుకొని ఎన్నో విధాల, సోదరవాత్సల్యంతో హితోప దేశాలు చేశాను, కాని యీరోజునే ఆ వ్రాసిన చిత్రాన్ని చూసి స్త్రీ విద్వేషపూరిత తీవ్రసంభాషణను వినలేక కమ ల్‌ను తీవ్రంగా హెచ్చరించటం. అతను కోపంతో వెళ్ళి పోవటం, ఆయనకొరకు, యీరోజునే మీరు రావటం, యింతకూ నాకృతంగా, ఆయన్ను మీరు యిప్పుడు కల్సు కొనలేక పోవటానికి. మీరు నన్ను మనస్పూర్తిగా క్షమించాలి.

వేణు - ఎంతమాట రేనూ! యింతకాలంనుంచి మేమందరం ఏవ్యక్తికొరకు తపించి, అల్లాడిపోతున్నామో! ఆవ్యక్తి నా ప్రాణమిత్రులే గౌరవాదరణలతో, మనస్థిమితానికెన్నో హితోపదేశాలు చేస్తూ, యింతవరకూ మీ యింట్లో

వుంచి కాపాడుతున్నందుకు నీకు మేమందరం కృతజ్ఞులం కానీ రేనూ!

రేణు - ఏమిటా సందేహం వేనూ.

వేణు - చేజిక్కినదనుకున్న పెన్నిధి చెయ్యి జారిపోయిందేమో యని...

రేణు — నీకా విచారం వద్దు వేణూ, అతనెక్కడకూ వెళ్ళడు యీతర్కం యిది మాకు మొదటిసారి కాదు... అయినా నేనే స్వయంగా కమల్‌ను వెదకి తీసుకొని వస్తాను మీరు యింట్లో వుండండి (సరళలతో జాలిగా) సోదరీ, విచారపడకమ్మా, మీదాంపత్య శ్రేయస్సుకై నేనుకూడ నాశక్తి సామర్థ్యాలను ధారపోస్తాను... వేనూ, మీరు విశ్రాంతి తీసుకోండి. నేను వెళ్ళి తీసుకొనివస్తాను. (లోనికిచూచి) రామం కారుపెడ్తు తాళంతియ్యి.

వేణు - నేనుకూడా వస్తాను రేనూ,

రేణు - సరళ వంటరిగా వుండవలసి వస్తుంది. నీవింటిదగ్గరే వుండు వేనూ, యిప్పుడే వస్తాను...(వెళ్ళును)

వేణు- సరళా, నీవిచారం యికనైనా మానకపోతే ఎలాగమ్మా

సరళ - (ఎదటిబొమ్మను చూపుచు) ఆ చిత్రాన్ని చూచావా వేణూ, ఆమూదిరి హృదయోద్రేకం గలవారు యింకా దొరుకుతారా, దొరికినా, నన్ను క్షమిస్తారా! (ఏడ్చును)

వేణు - ఏమిటా పిచ్చితనం! యదార్థ పరిస్థితుల్ని ప్రత్యక్ష నిదర్శనాలతో చెప్తే ఎందుకు నమ్మడు వినకపోవటానికి హృదయంలేని మనిషా కమల్...సరళా!

సరళ - (ఏడ్చుచు) ఏమో ఏంకానున్నదో, నాహృదయంలో ఎందుచేతనో కారణంలేని ఆవేదనగాకూడా వున్నది. వేణూ

వేణు - ఎందుకా అధైర్యం చెల్లీ!

సరళ- అధైర్యం కాకేముంది!...ఆచిత్రం భావాన్ని ఆలోచిస్తే నాగుండెలు పగిలిపోతున్నయ్!...

వేణు - నిర్దోషులను ప్రత్యక్షంలో చూచిన మానవునకు హృదయం పరివర్తన కలుగకమానదు.

సరళ - అదినట్టి భ్రమవేణు (యిద్దరూ ఒకసోఫాలో కూర్చొని వుంటారు)

కమల్ - (మెల్లన ప్రవేసించును)

సరళ - (చూచి చివాలునలేసి పరుగున కమల్ కెదురై విచారాప్త్యయాలలో) కమల్ కమల్.

కమల్ - (తీవ్రంగా సరళను త్రోసి) ఛీ! ఛీ! పిశాచీ! యిక్కడకుకూడా తయారైనాగూ! రహస్య ప్రేమికులు, ఆనాటి దసత్యం యీనాటిది సత్యం అని ప్రకటించటానికా మీ ప్రణయ లీల.

వేణు - పొరపాటు కమల్.

కమల్ - మీ తెరచాటు భాగవతం తెల్సుకో లేకపోయాలమా! మహాశయా!

వేణు - కాదు బ్రదర్ యిప్పటికి నీ వాగ్ధోరణి !

కమల్ - యిప్పటి తమ చలామణి కేమంటారు!

వేణు - యిది చలామణి కాదు బ్రదర్? క్షమాపణ.

కమల్ - (వెకిలిగా నవ్వి) ఒహ్హో! అదా విషయం మీచాలు ప్రణయ నటనకు యిప్పటికి మాక్షమాపణ అవుసరమైనదా కానీ మేమేనాడో క్షమించాం అన్నట్లు గృహత్యాగం చేశాంగా! మీ ఆనందాని కాటంకంలేకుండా !

సరళ- (ఏడ్చుచు) నేను నిర్దోషిని కమల్!...(బ్రతిమాలబోగా)

కమల్ - (పడద్రోసి) కాదన్నదెవరే! దోషులం మేంకాబట్టె తొలగిపోయాం. తొంగిచూచి, హాయిగా సుఖించక యీ ఆయాశపడటమెందుకు లోకాన్ని తృప్తి పరచటానికా !

వేణు - బ్రదర్! విషయాన్ని గుర్తించలేక వెర్రి అపోహాలో పడ్డావు, యథార్థం తెలుసుకుంటే ..

కమల్ _ ఆశక్తి వుంటే కట్టుకున్నదాన్ని చాటుప్రియులకు కట్ట పెట్టి. నట్టడవుల పాలౌతామా!

వేణు - కళ్ళచూడని విషయానికింత కలవరపడటం, నీబోంట్లకు తగనిపని బ్రదర్.

కమల్ - పాపాన్ని చేసే నీచాలు, పరులకు తెలిసే చేస్తారా! నీచుడా ! సిగ్గులేక సమర్థించాలని వచ్చావా, మీ పాపకృత్యాన్నెవరూ చూడలేదనా !

వేణు - ఎవరా చూచింది.

కమల్ - (కండ్లుచూపుచు) యీ రెండుకండ్లూ! చాలా,

వేణు - కాని నీ హృదయం...

సరళ- (ఏడ్చుచు) పొరపాటు పడ్తున్నారు నేనేపాపం చేయలేదు కమల్.

కమల్ - పాపం చేయనివారికీ తాపాలెందుకే. పీనుగా! నీ ముఖం చూస్తే మహానరకంకాదా ?

సరళ - మరేమన్నా భరిస్తాను...కాని...వేణూ నాసోదరుడు. మీరు వేరుగా భవించి నిందిస్తే మహాపాపం.

కమల్ - ఛీ! ఛీ! కామాంధులైన నేటికాంతలకు నీతి: యమాలు వాయివరసలు గాలితెరలనటాన్ని నిరూపించావ్.

వేణు- బ్రదర్ కమల్. చదువుకున్నందుకు సార్థక్యత యిదేనా!

కమల్ - ఓరి పశువా!... తమ సార్థక్యత నేమంటారు?

వేణు - నిర్దోషులకు నేనే దోషాన్నంట కట్టలేదు.

కమల్ - కానీ పరునిభార్యతో, ప్రణయపట్టం కట్టుకున్నారు అంతేకదూ!

వేణు - ఆc, కమల్, యిదేనా, నీమానవత్వం. యిదేనా నీ మనస్తత్వం, నీకళారాధనలోని మహత్తిదేనా. నీ విశ్వసౌభ్రాతృత్వ విధానమిదేనా, నీ విషయ విచక్షణా పరిజ్ఞానమింతేనా, అన్న చెల్లెండ్రని గుర్తించలేని అజ్ఞానాంధుడవా, కమల్!...

కమల్ - ఓరి ద్రోహి, నీలాంటినీచులు. పరస్త్రీకాముకులు పరసంసార ఘాతకులు, భార్యావంచకులు, మిత్రద్రోహులు

తెగలపాతకులై, దేశాన్ని, నాశనంచేస్తున్నారు. నిలువు దోపిడి చేస్తున్నారు. నీ ప్రతాపాన్నక్కడ కూడా వెల్లడి చేయాల. జానకి రాణితో జగడానికొచ్చావు. ఛీ. ఛీ. అవతలకు పో. (చెంపమీద కొట్టును)

సరళ – వేనూ (ఏడ్చుచు వేనూని పట్టుకొని యిద్దరికిమధ్యలో నిలువబడి) ఇంత అన్యాయమా కమల్. తప్పుచేసినవారిని దండించటం ధర్మంగానీ...

కమల్ – తిమహృదయ ప్రేమజ్యోతిని తగ్గించడం, తగదనా మీ సలహా. అయితే తప్పుచేసింది.

సరళ – నేను, నేనే కమల్ తప్పుచేసింది....నన్ను దండించండి.

కమల్ – అయితే వేనూ, మనోరంజని మైనాపన్నమాట.

సరళ – సోదరిగా,

కమల్ – సంసారస్త్రీ పనిని ప్రేమించానన్నలుంగొని గుట్టు అదే నటే. మాయలాడీ,.

సరళ – నిజమెరుగక నిందించడం ధర్మంకాదు. సోదరీ సోదరుల నిలా వాదువేయటం న్యాయంకాదు కమల్. సోదరవాత్సల్యంతో, నేను వేణుకుపచారం చేయటానికి వెళ్ళాను. వ్యాధితమకంలో తనకొక్క సోదరైనా లేకపోయెనే యని పిచ్చిధోరణిలో వున్న వేణు మనశ్శాంతికి నేనామాట లన్నది నిజంకానీ యీనాటి పాపిష్ఠిలో కాన్ని గుర్తించలేక

వేణు నా పోషకుడన్న అమిత చనువుతో ప్రవర్తించి నేటి లోకానికి, మీకూ తీరని అపచారం చేశాను. తరగని ద్రోహంచేశాను.

కమల్ - స్త్రీ జిత్తులమారిదని తెలియనివాడననే నీకల్లబొల్లులు నీ వగలేడ్పులు నీనక్క వినయాలు నీకలుషసమ్మోహనా గర్జనలూ,... మోజు మగనితో రాజీబేరానికి వచ్చావా, ఛీ! ఛీ, జాతిద్రోహభూతమా, నీబ్రతుకు నాజీవితానికతుకే, నీలాంటినీతిలేని నీచవర్తనులైన ఆడపురుగుల్ని ఆర్పకపోవడం దేశానికే మాయని కళంకంకూడా, రాక్షసీ చావు (డ్రాయరునుండి రివాల్వార్ తీసి సరళను గురిపెట్టి కాల్చగా బయటనుండి మోహాను పరుగునవచ్చి అడ్డువెళతాడు. మోహాను ఎడమచేతికి దెబ్బతగిలి బాధతో కూర్చుంటాడు) వేనూ! సరళలు గాభరాగా మోహాను వెనక కూర్చొని పట్టుకుంటారు.)

కమల్ - (రివాల్వార్ చివాలున జారవిడచి) మో...హా...న్. నా మోహన్, నా పరాభవాగ్ని జ్వాలకు నీ ప్రాణాన్ని బలివ్వవచ్చావా సంసార విధ్వంసక మహామారికి సహోదరుని హారమిచ్చే ఛండాలుడనయ్యానా మోహాన్. నా స్వబుద్ధితో యింత ఘోరాన్ని నేను చేయలేదు బ్రదర్... నీచురాల్ని నిలబెట్టటానికి నీప్రాణాలియ్య వొచ్చావా మోహాన్...

మోహన్ - (బాధతో) అదే పొరపాటు కమల్ ఆ నీపొర
పాటు కారణంవల్లనే యింతవరకూ జరిగినది. నా గురించి
దిగులొద్దు. కాని ఒక్కమాట తప్పక పాటించాలి వదిన..
పవిత్రశీల అమ్మా...సరళా వేణులు. సహోదర బాంధవ్యాలు
అది నాస్వయంకృత పరిశోధన నిర్లక్ష్యం, (చదివి) చెల్లీఅపో
హానీది.

కమల్ - ఆఁ (ఆశ్చర్యంగా)

రేణు - (ప్రవేశించి భయాశ్చర్యాలతో అందర్నీ చూచుచు
చివాల్న మోహన్ వద్దకు వెళ్ళి) ఏమిటీఘోరం కమల్
ఏమిటీ భయంకర దారుణచర్య వేణూ! ముందితన్ని నా
ఆపరేషన్ రూమ్ లోకి చేర్చండి.

(ముందు రేణూ వెళ్ళగా, వేణూ సరళలు. మోహనును
చెరొకప్రక్కన పట్టుకొని లోనికి తీసుకొని వెళతారు. కమల్
నిశ్చేష్టుడై స్టేజీపై వుంటాడు)

వేణు - (లోనుండి) ఏం రేణూ!

రేణు - (లోనుండి) భయంలేదు వేణూ,

సరళ - (లోనుండి) మా మోహన్.

రేణు - (లోనుండి) ఫరవాలేదు చెల్లీ. ఒక అరగంటలో
స్పృహకి వస్తాడు (స్టేజిపైకి వస్తుంది) టవల్తో చేతులు
తుడుచుకుంటూ) ఏమిటిది కమల్.

కమల్ - నవయుగ మహిళా స్వాతంత్ర్య నటనలోని మహిమ

రేణు - కాదు, స్వార్థోన్మాద పురుషుల హృదయశూన్యతలోని, నిరంకుశత్వం...

కమల్ - మగవాని మంచిచెడ్డలకు మార్గదర్శకులెవరో తెలుసా రేణూ!

రేణు - ఆడువారు, అయ్యా

కమల్ - చుక్కాని బట్టేవాడు గ్రుడ్డివాడైనప్పుడు ఓడనడవక వంకర అనటం మీరు వినలేదనుకుంటా

రేణు - తమ పేరుప్రతిష్ఠలకు దారులు తీసే మహిళను తడిగుడ్డలతో గొంతులు కోయటమేనా మగవారి మన్నన!

కమల్ - హద్దుమీరినప్పుడాచరించవలసిన విధానమంతే

రేణు - స్త్రీలకుండవలసిన హద్దులు, పురుషులకుండవా, ఉండకూడదా!

కమల్ - స్త్రీ పురుషజాతిభేదానికనుగుణ్యమైన ఆ హద్దులు భగవన్నిర్ణయాలు...

రేణు - కాదు మహాశయా! అవి దైవనిర్ణయాలు కావు! తమ బోటి, విద్యాధికులమనుకొని విర్రవీగే, స్వార్థస్వాముల నిర్ణయాలు, పదవీ అధికారవ్యామోహుల ప్రచండశాసనాలు, సామ్రాజ్య పట్టభద్రుల స్వానుభవాలు......వెర్రి వెంగళప్పల సిద్ధాంతాలు హృదయ దౌర్బల్యంతో వాస్తవికాన్ని గుర్తించలేక అనుమాన పెనుభూతాన్నదలించ

లేక కట్టుకున్న భార్యను అనాథనుచేసి నిండు సంసారంలో నిప్పుపోసుకొని, నీదర్శనంకోసం అల్లాడిపోయే తోటి సోదరిని గాయపరచి భార్యను నిందించి నా వేణుని దూషిస్తావా! నా వేణూ! నీలాంటి దుర్బలుడని తలంచా! వివేక విచక్షణలు హత్తుకుపోయిన విజ్ఞానమూర్తి వేణు.

వేణు - (ప్రవేశించి) ఊరుకో రేణూ! కమల్ మానవనైజానికి లోబడక తప్పలేదు..

రేణు- తమ్ము తామే తెలుసుకోలేని తమలాంటి పెద్దలు, సంసార గద్దెలనెక్కి, నిజాన్ని తెలుసుకోలేక ధర్మాన్ని మర్మంచేసి, న్యాయాన్ని గాయపర్చి కుబేరులై, కులుకుచుంటచేతనే, తెలుగులమ్మ మలమల మాడిపోతోంది. కళ్ళు తెరిచి కలిమి చూడొక్కసారి...

కమల్ - నువ్వు! (కన్నీట తెల్లబోయి) మొదటినుంచీ చెప్తూనేవున్నావు. రేణూ, కాని! నాలోని అనుమాన భూతమే నన్ను అధోగతిపాల్జేసిందిల్లా!

రేణు - యిప్పటికైనా, పశ్చాత్తాపులు కాగలిగితే మేమందరమూ ధన్యులమే.

కమల్ - మిస్టర్ వేణూ, నాతప్పును మనస్పూర్తిగా క్షమించ చాలని కోరుతున్నాను. కాని యిట్టిదీనాటియుగంలో సాధారణంగా ప్రతి సంసారంలోనూ, ప్రతి దాంపత్యములోను, రివాజుగా జరుగుతూంటుందనే నా వుద్దేశం...

రేణు - కావున, తామే, మాసోదరిని. ఆమె దయాభిక్షను యాచిస్తే. లోకంకూడా మన్నిస్తుంది.

కమల్ - నేటి స్త్రీ జాతికది మామూలే రేనూ, కట్నాల వెలతో కట్టుకున్న మగని, కావలి బొమ్మగా, గద్దించడమే ఆడువారి వేడుక.

రేను - ఆలినాటబొమ్మగా అణచిపెట్టి అధికారాన్ని చలాయించటం. మగవారి వాడుక కాదూ!...

వేణు - రేణూ! పిచ్చితర్కాలకి దేనా సమయం...

రేణు - (క్రీకంటచూస్తూ చలోక్తిగా) గుణంవేరైనా, కులం పక తేగదూ!

సరళ ప్రవేశం

చెల్లీ యిడిగో నీకమల్ ఆయనను ఆవరించిన అనుమానభూతం, పవిత్రహృదయుడు మోహన్ రక్తాంజలితో విడిపోయింది...

కమల్ - సరళా నా పొరపాటు క్షమించాలి.

సరళ - తప్పు అలా అనకండి, యిదంతా ఖర్మఫలితం, మనమంతా కలసి తక్షణం తాతగారివద్దకు వెళ్ళాలి (రేనూతో) సోదరీ నీవుకూడా! (లోనికిచూచి) అదుగో మోహన్ స్పృహకొస్తున్నాడు.

(అందరూ లోనికి వెళతారు)

తెర జారును.

## పదవ రంగం

స్థలం రాజారాం ఇల్లు

(రాజారాం, సరళ, కమల్, వేణు మోహన్, రేనూ లుకూర్చొని వుంటారు తెరలేస్తుంది మోహన్ చేతికి కట్టువుంచి)

రాజారాం - అయితే యిదంతా చిట్టోడువల్ల వచ్చినదన్న మాట (రేనుతో) అమ్మా! తెలియక, నిన్నుకూడా! తూలనాడాను, తల్లీ! నీకారణంవల్ల మాకమల్ మాకు క్షేమంగా లభించాడు ఆరోజన్నమాటలకు అన్యథాతలంచ వద్దని కోరుచున్నాను.

రేను - అదేమిటి, తాతయ్యా యిందులో మీ పొరపాటు మాత్రం ఏమున్నది... అది మానవసహజం...

రాజా - నీగుణం మేము తీర్చుకోలేం కాని నాదొకకోరిక... వేనూ నాబిడ్డలాంటివాడు. కావున మీవుభయుల పెండ్లి యిక్కడే జరగాలి. మీ నాన్నగారినికూడా పిలిపిస్తాను. ఏమంటావ్.

సరళ - అదీనిజమే తాతయ్యా! లేకపోతే రేపెటుపోయి ఎటు వచ్చినా! నేను కావాలని మాయింటికొచ్చి చేసుకున్నా రంటుంది, వదిన, కాబట్టి మన యింట్లోనే చెయ్యాలి

కమల్ - అయితే ఆపప్పులేమీ ఉడకవోయ్ అవుసరమైన వాళ్ళొచ్చిమాయింట్లోనే చేసుకోవాలి.(రేనుతో) ఏం చెల్లీ.

సరళ - (లోనికిచూచి) తాతయ్యా చిట్టనవ్వొస్తున్నాడు.

రాజా - ఆం అయితే మీరంతా లోపలికెళ్ళండి వాడిసంగతేమిటో చూస్తా

(అందరూ లోపలకు వెళతారు)

చిట్టి - (హడావిడిగా ప్రవేశం) అబ్బబ్బా ఏం కలకత్తా ఏం కలకత్తా తస్సాదియ్యా గుమగుమలాడిపోతే తాతయ్యా నువ్వొళ్ళావా, అసలు

రాజా - లేదురా వెళ్ళలేక తిరిగొచ్చా

చిట్టి - అనుకున్నాలే లేకపోతే నువ్వెక్కడెళ్ళగలవు ఏం చేరువులు ఏం బావులు, అబ్బబ్బా సూడకళ్ళునయ్యా తాతయ్యా కలకస్తానీళ్ళు వాతమనుకుంటానే ఎందుకంటే రోజూ కల్లు తిరిగేటులె యీ రంగడు యింకా చావలేదే, దోవలో కన పడితే కాఫీపెట్టుకురమ్మన్నా, తలకాయనొప్పి కూడావస్తాంది. (తలపట్టుకుంటాడు)

రంగడు - (ప్రవేశించి పొట్లం గ్లాసు అందిస్తాడు.) కాఫీలేదు టీ తెచ్చాను

చిట్టి - అప్పుడే చచ్చావే! యింకోగంటాగి చావలేకపోయా! మొద్దుగాడిద కొడకా, (టీ తాగి) యిదేం ష్టీ రా యిదవ ష్టి వాసనేలేందే. తాతయ్యా కలకస్తాలో తాగాను అదీ ష్టీఅంటే ష్టీ.

రంగడు - బాబూ యింతకూ కమలబాబుగారు కనుపించారా!

చిట్టి - యహా, వూరికో మధ్యలో అడ్డం రాబాక, మేమేదో గుంపెడెవ్వారంలో పడి చస్తావుంటే నువ్వొంటెహ మధ్యలో పో, అవతలకి (రంగడు అవతలగా నిలబడతాడు) ఒరేయ్. యిటుచావు...యిట్లాచావరా! యీడక్కొస్తా ఎంతటిదిరా?

రంగడు - బేడదిబాబూ!

చిట్టి - బేడవంటావ్) యిది, కొట్టేశాడు. తాతయ్యా కొట్టే శాడు, నాదగ్గిరంటరా నీకిటలు, నీబతుకు బయటపడిందిలే మా యినాం కనిపెట్టి ఏం తింటున్నావురా ఏం తింటు న్నావురా, మాసామ్మ ఇది బేడదంటరా ఒరేయ్. అర్ధనా

యిస్తే కలకస్తాలో అరసేతుడు పెట్టేవాళ్ళుగందా, బేడదా యిది......

రంగడు - హోటలలో నేనా బాబూ,

చిట్టి - ఓట్రు కెల్లాలంట్రూ, పిచ్చేదవా, అడుగడుక్కీ అరవై డబ్బా కాఫీలు డబ్బై ఉశ్మాజంగిళ్ళువుంటే ఓట్రుకెళ్ళారిగా, ఒరేయ్, కలకస్తా అంటే ఏమిటో తెలవనోళ్ళకి చెప్పరా, నాదగ్గిరంటరా మీ ఆటలు.

రాజారాం - సరేలే, యింతకూ వెనూ చెప్పిన చోటుకు వెళ్లావా, వాళ్ళేమన్నారు.

చిట్టి - ఓ, అట్టనుగు...బలేమర్యాద చేసారు. ఎంత పెద్దమంద వాలోగిలనుకున్నా, తస్సాదియ్యా జమ్మీందయితే అయ్యింది కానీ. బలేగా నేశారులే. కోళ్ళగూడెం పసందుగా కట్టారనుకున్నాలే తాతయ్యా! కోళ్ళో ఆటితస్సాదియ్యా మోరిసిపోతే, యేంపుంజులు యేం పుంజులు, దేవతా పుంజులనుకో తాతయ్యా సరిగ్గా నడిబజారులోవుంది వాళ్ళిల్లు.

రాజారాం - అయితే నీవెళ్ళినమాట నిజమేరా,

చిట్టి - ఊం ఎల్లనే లేదంటా (రంగడ్ని చూస్తూ) ముండంట ముండని.

సరళ - (ప్రవేసించి) ఏం. అన్నయ్యా. వారెక్కడైనా కనుపించారా.

చిట్టి- అగపడ్డాడులే, అగపడకే చెప్పడానికి నోరురాటంలేదు. అబ్బబ్బా ఏం మడిసనుకున్నా! బంగారపు ఛాయొచ్చాడనుకో. చేయెత్తితే అందాడ కలకస్తా సీళ్ళు బలేపడినై అను

కుంటూ మరేం...ఒక దొరసానితో కలిసి కారులో యిస్సు రుగా పోతుండాడు. ఆగమేగాల పోతుండాడనుకో, బావయ్యా; బావయ్యా అన్నా ఒక్కసారిచూచి మళ్ళీ పోతుండాడు. మళ్ళీ కేకేశా అప్పుడు ఆగి కళ్ళెర్రచేసి, ఇంగ్లీసులో నోరుముయ్ అన్నాడు. యిక అక్కడ మూసిన నోరు యిక్కడ తెరిసాననుకోబుల్లా! యిక అసుమంటోడితో మనకెందుకుగాని, దుష్టునికి దూరంగా వుండాలి. కాన నీవు గూడా మరచిపో అమ్మాయూ?

సరళ — నిజంగానా. (పురాణస్థాయిలో) హా! నాథా!

కమల్ — (ప్రవేశించి) ఏం! ప్రేయసీ విలపించుచున్నావు

చిట్టి — (తెల్లబోయి చూచును)

సరళ — నా సోదరుండిట్లనుచున్నాడేలకో!

కమల్ — వానిని తక్షణం పిచ్చిహాస్పటలుకు పంపుము దేవీ

రాజారాం — నరేయ్ రంగా ఆకర్ర యిట్టాతేరా.

(రంగడు కర్ర అందిస్తాడు) (అందరూ స్టేజీపైకి వస్తారు)

రాజారాం — (కేకతో) ఏం అమ్మా మీది జమ్మయిల్లు అంటగా

సరళ — కోళ్ళు చాలా పెద్దయ్యాన్నయ్యంటగా పదినా,

చిట్టి — (తెల్లబోయి అందరివంకా చూస్తుంటాడు)

రాజారాం — (కర్రఆడిస్తూ) ఏరా, ఎక్కడికి వెళ్ళావో చెప్పు లేదా చంపేస్తా.

చిట్టి — కొట్టకుండా వుంటే చెపుతా.

రాజారాం – కొట్టనులే చెప్పు.

చిట్టి – ఊరేఁ. కలకత్తా ఎల్లామనే బయలుదేరాను. అసలెల్లాతే

రాజా – ఛా! గాడిదా నిజం చెప్పు (ఒక దెబ్బ కొట్టును)

చిట్టి – చెప్తా బాబో చెప్తా ఊరేఁ యిజయనగరం ఎల్లాక కొత్త బైస్కోపు వచ్చిందంటే బావయ్య అక్కడుంటాడేమో నని దిగాను

రాజారాం – బైస్కోపంటే దిగావా; కోడిపందాలంటే దిగావురా

చిట్టి – అదేలేనే?

రాజా – ఏమిటదే; చెప్పు (కర్ర చూపుతాడు)

చిట్టి – అదేనే కోడిపందాలంటే దిగా.

రాజా – ఊఁ. అట్లారా దారికి. తరువాత

చిట్టి – అంతా కాకిడేగమీద కాస్తున్నారు నేను నెమలిమీద కాసాను... నెమిలాడిందే తాతయ్యా ఏం యెగురు ఎగిరిందే తన్నాదియ్యా విమానం మోనొచ్చిందనుకో...వరె...వరె దుమ్ము లేచిపోయిందనుకో (అటు ఇటు చూచి) కొట్టి.. కొట్టి (నీళ్ళు మింగుతాడు)

రాజా – ఆఁ, తరువాత.

సరళ – ఇంకా తరువాతేమిటి తాతయ్యా ఆ నాలుగు వందలూ అల్లా తగలేసుకొని వచ్చాడన్నమాట.

రాజా – ఏరా, అంతేనా.

చిట్టి – నేనోడిపోతుందనుకున్నానా! సొమ్ముపోతే పోయిందిగానీ మన పార్టీకి బలేపేరొచ్చిందే.

రాజా - చచ్చావు...మరిన్నోజు లేమిచేస్తున్నావురా,

చిట్టి - తొందరగావస్తే నీవు నమ్మవేమోనని అక్కడక్కడ తిరిగొచ్చా

రాజా - (రంగడితో) రంగా వీడిముఖంసూస్తే తిండైనా తిన్నట్టులేదు తీసుకువెళ్ళి ముందు భోజనంవడ్డించు (చిట్టితో) ఏరా! తిండైనా తింటున్నావా,

చిట్టి - మరేం. ఆరణాలు మిగిలినయ్యో ఏమైనా పోయిన సొమ్ము పూడ్చుకొందామని లల్లాయిగుండు ఆట ఆడేనే మళ్ళీ కంటికి కానీ కనపడందంటే.

రాజా - చచ్చా లేపో. రంగా వీడిని తీసుకుపో.

చిట్టి - ఆపొద్దు. ఆడు నాకు సరిగ్గా పెట్టడు నేనేపెట్టుకు తింటా

సరళ - నేను వడ్డిస్తా లేరా

రాజా - ఒరే, చిట్టి చూసు నీకారణంగా ఎంతజరగాలో అంతా జరిగినది... ఇకమీద నువ్విల్లా పిచ్చిపిచ్చి వేషాలు వేసావా అంటే బండకొయ్యని వేయిస్తా

చిట్టి- అయినానా కెందుకూ కూడుతిని మళ్ళామిలటరీలోకిపోతా

కమల్ - అవునోయ్ నేనూవస్తాను.

(అందరూ నవ్వుతారు)

తెర జారును,,

సమాప్తం